RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: అలకమర్రి రంగారెడ్డి

LGTV



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,202 | పేజీలు -12 | ఆదివారం - 17 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-


## ఫామ్‌హౌస్‌లో కాదు.. అసెంబ్లీలోకి రా..

# కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్

### కేసీఆర్‌కు రేవంత్ అసెంబ్లీ సవాల్

- ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు వద్దన్న సీఎం
- రైతుల అంశంపై చర్చకు పిలుపు
- బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల ప్రారంభం



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన మిగతా 2 లో

# నాయకులు రూ.2 వేలు ఇస్తే.. రూ.2 లక్షలు సంపాదించుకుంటారు

### మాకు నీతి ఉంది.. డబ్బులు తీసుకోబోమని చెప్పండి

- ★ ఎన్నికల్లో డబ్బులు తీసుకోవడం మానేయలేమా?
- ★ రోడ్డెక్కితే రెచ్చగొడతారు
- ★ సంకల్పబలంతో ఏదైనా సాధ్యమే
- ★ ప్రతి కుటుంబానికి మూణ్నాలుగు పథకాలు
- ★ 99.5% రుణం చెల్లించేది మీరే
- ★ 'ఎన్ని పనులు చేసినా, పథకాలు అమలు చేసినా.. తాత్కాలిక ప్రయోజనం వస్తే అటు వెళ్లిపోతుంటారు



అమరావతి: 'ఎన్నికల్లో డబ్బులు తీసుకోవడం మనం ఎందుకు మానేయలేం? ఏ రాజకీయ నాయకుడూ ఇంటిలో నుంచి డబ్బులు తీసుకురారు. వాళ్లు ఇచ్చేదంతా లంచాల సొమ్మే. ఎన్నికల్లో రూ.2 వేలు ఇస్తే, దానికి రూ.2 లక్షలు సంపాదించుకుంటారు. అంటే వాళ్లు సంపాదించుకునే దానిలో మీకు చిల్లర విదిలిస్తారు. ఓటు కోసం మీకు రూ.2 వేలు ఇచ్చాక, వీళ్లకోసం ఎందుకు పనిచేయాలి, మిగతా 2 లో

### జాతిపితకు ఐసీసీ నివాళి: గాంధీ జయంతినే 2027 వరల్డ్ కప్ ఆరంభం!



2లో

- జాతిపితకు గౌరవంగా ఐసీసీ, ఆతిథ్య దేశాల కీలక ప్రతిపాదన
- దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్త ఆతిథ్యం
- మళ్లీ 'సూపర్ సిక్స్' ఫార్మాట్‌తో 14 జట్ల మధ్య టోర్నీ
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం



2లో

### హైదరాబాద్-అమరావతి: పక్కపక్కనే హైస్పీడ్ రైల్.. 12 వరుసల ఎక్స్‌ప్రెస్ వే!

- హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు, ఫ్యూచర్ సిటీ-బందరు ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం
- రెండు ప్రాజెక్టులు ఒకదానికొకటి సమాంతరంగా నిర్మాణం
- రెండు మార్గాలకు కలిపి ఒకేసారి భూసేకరణ చేపట్టేందుకు ప్రణాళిక
- ఫ్యూచర్ సిటీ, అమరావతి, బందరు పోర్టు మధ్య కనెక్టివిటీ బలోపేతం
- ఎడమవైపు రోడ్డు, కుడివైపు రైలు మార్గం ఉండేలా అలైన్‌మెంట్ ఖరారు



### హస్త కళాకారులకు అందుబాటులో వుడ్ బ్యాంకులు

- ధవళేశ్వరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- వర్చువల్‌గా మరో ఆరు కేంద్రాలూ ప్రారంభం
- 5వేల మంది హస్త కళాకారుల కుటుంబాలకు ముడిసరకు సమస్య తీరనుంది
- సెంట్రల్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలప ఉందని, వచ్చే ఐదేళ్ల అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచుతాం

2లో




### వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర!

- వచ్చే వారం నుంచి వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు
- పారదర్శకతే లక్ష్యంగా టీజీపీఎస్సీ నియామక ప్రక్రియ
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షల నిర్వహణకు సర్కార్ ప్లాన్
- ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ పూర్తి చేశామన్న సీఎం రేవంత్
- వదంతులు నమ్మొద్దని, ప్రిపరేషన్‌పై దృష్టి పెట్టాలని యువతకు సూచన

2లో



2లో

### ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను కల్వకుంట్ల కవిత

- షోకాజు నోటీసు లేకుండానే పార్టీ నుంచి పంపించారని ఆవేదన
- రాబోయే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా
- బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడతామని ప్రకటన
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని జోస్యం

### వరుస సెలవులు.. తిరుమలలో భారీ రద్దీ.. దర్శనానికి సుదీర్ఘ నిరీక్షణ



2లో

- తిరుమలకు పోటెత్తిన భక్తులు
- శ్రీవారి సర్వదర్శనానికి 22 గంటల సమయం
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లు
- శనివారం 90 వేల మందికి పైగా స్వామివారి దర్శనం

### ట్రంప్‌ను 'ఫుడ్ ట్రక్'తో పోల్చిన ఇరాన్.. హర్మూజ్ జలసంధిపై మాటల యుద్ధం



2లో

- హర్మూజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ గట్టి కౌంటర్
- ముందు సొంత భద్రత చూసుకోవాలంటూ ట్రంప్‌కు ఘాటు సూచన

# సన్న బియ్యానికి కేంద్రం పూర్తి నిధులిస్తేనే ఫొటో ముద్రిస్తాం

### మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి: ఉత్తమ్

- స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటోకు మంత్రి ఉత్తమ్ షరతు
- పేదల రేషన్ కార్డుల విషయంలో రాజకీయాలు వద్దని హితవు
- రాష్ట్రం సన్నబియ్యం ఇస్తుంటే, కేంద్రం దొడ్డు బియ్యమే ఇస్తోందని విమర్శ
- ప్రొటోకాల్ ప్రకారం రేషన్ షాపుల్లో ఇప్పటికే ప్రధాని ఫొటో ఉందని వెల్లడి



హైదరాబాద్: స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించాలన్న డిమాండ్‌పై తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. సన్న బియ్యం పథకానికి మిగతా 2 లో



2లో

### నెహ్రూ, ఇందిరలను దాటేసిన మోదీ... ఎర్రకోట ప్రసంగాల్లో రికార్డ్

- ఎర్రకోట ప్రసంగాల నిడివిలో ప్రధాని మోదీ కొత్త రికార్డు
- దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నలుగురు ప్రధానుల్లో అగ్రస్థానం
- 13 ప్రసంగాల్లోనే 1177 నిమిషాలు మాట్లాడిన నరేంద్ర మోదీ
- నెహ్రూ, ఇందిరాల కన్నా తక్కువ ప్రసంగాలు, కానీ రెట్టింపునకు పైగా సమయం

# 2025 నాటి ఓటర్ల జాబితాతోనే స్థానిక ఎన్నికలు

### ఏర్పాట్లు ముమ్మరం చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

- అక్టోబరు 3న 'సర్' తుది ఓటర్ల జాబితాలు ప్రచురన
- పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఫొటో గుర్తింపు ఓటర్ల జాబితాల ప్రచురణకు ఏర్పాట్లు
- స్థానిక సంస్థలకు అక్టోబరులో ఎన్నికలు నిర్వహించాలన్న యోచనతో ప్రభుత్వం ఉంది



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తుది ఓటర్ల జాబితాలతో కాకుండా, 2025 నాటి ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) ఓటర్ల జాబితాల ఆధారంగా మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బలకముర్రి రెంరెడ్డి



## వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర!

హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తూ వచ్చే వారం నుంచి వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. మరోవైపు ప్రభుత్వ శాఖల్లో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ రెండు కీలక ప్రకటనలతో ఉద్యోగార్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీజీపీఎస్సీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఛైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడారు. నియామక ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. చిన్న పొరపాటు జరిగినా వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని, అందుకే ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రశ్నాపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనం వరకు అన్ని ప్రక్రియల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పొరపాట్లకు తావులేని వ్యవస్థను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఇదే సమయంలో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తుచేశారు. ఇటీవల మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఏర్పడే ఖాళీలను గుర్తించి, ప్రతీ ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించేలా పటిష్టమైన విధానాన్ని తీసుకొస్తామని ప్రకటించారు. ఉద్యోగాల భర్తీ బాధ్యత ప్రభుత్వానిదేనని, నిరుద్యోగ యువత ఎలాంటి వదంతులను నమ్మకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. టీజీపీఎస్సీ, ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ స్పష్టమైన హామీలతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో ఉత్సాహం నెలకొంది.

### వరుస సెలవులు.. తిరుమలలో

## భారీ రద్దీ.. దర్శనానికి సుదీర్ఘ నిరీక్షణ

తిరుపతి: వరుస సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో తిరుమల గిరులు భక్తజనసందోహంతో కిటకిటలాడుతున్నాయి. ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులు దాదాపు 22 గంటల పాటు వేచి ఉండాల్సి వస్తోంది. తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు వెలుపలికి కిలోమీటర్ల మేర విస్తరించాయి. రద్దీ పరిస్థితులను టీటీడీ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పాలు, అన్నప్రసాదాలను నిరంతరాయంగా అందజేస్తున్నారు. శనివారం (ఆగస్టు 15న) ఒక్కరోజే స్వామివారిని 90,293 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 53,090 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.81 కోట్లు వచ్చినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున, వృద్ధులు, చిన్నపిల్లలతో వచ్చే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

### ట్రంప్‌ను 'ఫుడ్ ట్రక్'తో పోల్చిన ఇరాన్..

## హార్ముజ్ జలసంధిపై మాటల యుద్ధం

ఢిల్లీ: ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని మూసివేస్తామన్న తమ హెచ్చరికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇరాన్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది. ట్రంప్‌ను ఒక 'ఫుడ్ ట్రక్'తో పోలుస్తూ ఎద్దేవా చేయడమే కాకుండా, ముందు ఆయన తన సొంత భద్రత గురించి ఆలోచించుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. ట్రంప్ విదేశాంగ విధానాలు, హెచ్చరికలు స్థిరంగా ఉండవని, రోడ్డు పక్కన ఉండే ఫుడ్ ట్రక్కులు తమ మెనూను, ప్రదేశాన్ని మార్చినట్లుగానే ఆయన తీరు కూడా ఉంటుందని ఇరాన్ దౌత్య వర్గాలు విమర్శించాయి. స్థిరమైన దౌత్యనీతి లేని నాయకుడిగా అభివర్ణించేందుకే ఈ 'ఫుడ్ ట్రక్' పదాన్ని ప్రయోగించినట్లు అంతర్జాతీయ మీడియా విశ్లేషిస్తోంది. అంతేకాకుండా, అమెరికాలో ట్రంప్ ఎదుర్కొంటున్న రాజకీయ, న్యాయపరమైన సవాళ్లను ప్రస్తావిస్తూ, ఇరాన్‌కు సలహాలిచ్చే ముందు తన భద్రత గురించి చూసుకోవాలని టెహ్రాన్ హితవు పలికింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలిపే హార్ముజ్ జలసంధి ప్రపంచ వాణిజ్యానికి అత్యంత వ్యూహాత్మకమైనది. ప్రపంచ సముద్ర చమురు రవాణాలో 20 శాతానికి పైగా, అంటే రోజుకు సుమారు 21 మిలియన్ బ్యారెళ్ల చమురు ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. తమపై పాశ్చాత్య దేశాలు విధించే ఆంక్షలకు ప్రతిగా ఈ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ తరచూ హెచ్చరిస్తుంటుంది, అక్కడ నౌకల స్వేచ్ఛా రవాణాకు ఆటంకం కలిగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని అమెరికా స్పష్టం చేస్తూ వస్తోంది.

## సన్న బియ్యానికి కేంద్రం పూర్తి నిధులిస్తేనే ఫొటో ముద్రిస్తాం

హైదరాబాద్: స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించాలన్న డిమాండ్‌పై తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. సన్న బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు సమకూరిస్తేనే, కార్డులపై ప్రధాని ఫొటోను ముద్రించే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చే ఈ పథకం విషయంలో అనవసర వివాదాలు సృష్టించవద్దని ఆయన హితవు పలికారు. సూర్యాపేటలో నిన్న మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ బియ్యం పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేసేందుకు రూ. 14.9 కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే కేంద్రం నుంచి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా అవుతున్నాయని ఆయన తెలిపారు. కొందరు తగినంత ఆర్థిక సహకారం అందించకుండానే రేషన్ బియ్యం పంపిణీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పట్ల ఉన్న గౌరవంతో, ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ప్రధాని ఫొటోను ప్రదర్శిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన చిత్రాలను కార్డులపై ముద్రించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### జాతిపితకు ఐసీసీ నివాళి

## గాంధీ జయంతినే 2027 వరల్డ్ కప్ ఆరంభం!

ఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నిర్వహించనున్న 2027 పురుషుల వన్డే ప్రపంచకప్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. జాతిపిత మహాత్మా గాంధీకి నివాళిగా, ఈ మెగా టోర్నీని ఆయన జయంతి రోజైన అక్టోబర్ 2న ప్రారంభించాలని ఐసీసీ ప్రాథమికంగా నిర్ణయించింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీని గాంధీ జయంతి రోజున ప్రారంభించడం ద్వారా ఆయనకు ప్రత్యేక గౌరవం ఇవ్వాలని భావిస్తున్నారు. దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ చేసిన పోరాటం చారిత్రాత్మకం. తన జీవితంలో 21 సంవత్సరాలు (1893–1914) అక్కడే గడిపిన గాంధీజీ, సత్యాగ్రహ ఉద్యమానికి బీజం వేసింది కూడా అక్కడే. ఈ నేపథ్యంలో, దక్షిణాఫ్రికాలో గాంధీజీ సాగించిన వర్ణవివక్ష వ్యతిరేక పోరాటాన్ని, ఆయన అహింసా సిద్ధాంతాలను ప్రేరణగా తీసుకుని ఆ దేశ జాతిపిత నెల్సన్ మండేలా తదనంతర కాలంలో పోరాటం సాగించిన చారిత్రాత్మక బంధాన్ని స్మరించుకుంటూ.. ప్రపంచకప్‌ను ఆయన జయంతి రోజున ప్రారంభించడం సముచితంగా ఉంటుందని ఆతిథ్య దేశాల క్రికెట్ బోర్డులు భావిస్తున్నాయి. 2027 ప్రపంచకప్ ఫార్మాట్‌లో కీలక మార్పులు చేశారు. గత టోర్నీలో 10 జట్లు పాల్గొనగా, ఈసారి 14 జట్లతో నిర్వహించనున్నారు. ఈ జట్లను ఏడు చొప్పున రెండు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్-3లో నిలిచిన జట్లు 'సూపర్ సిక్స్' దశకు అర్హత సాధిస్తాయి. 2003 ప్రపంచకప్ తరహాలో ఈ ఫార్మాట్‌ను మళ్లీ ప్రవేశపెడుతున్నారు. ఈ మెగా టోర్నీకి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఆతిథ్య దేశాలలో దక్షిణాఫ్రికా, జింబాబ్వేలకు టోర్నీలో నేరుగా ప్రవేశం లభించింది. అయితే, నమీబియా మాత్రం క్వాలిఫయర్స్ ద్వారా అర్హత సాధించాల్సి ఉంటుంది. మొత్తం 54 మ్యాచ్‌లను జోహన్నెస్‌బర్గ్, కేప్‌టౌన్, డర్బన్‌తో పాటు హరారే, విండ్‌హోక్ వంటి ప్రముఖ వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన చర్చల దశలోనే ఉంది. ప్రసార హక్కులు, మ్యాచ్ షెడ్యూలింగ్ ఖరారైన తర్వాత ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అక్టోబర్ 2న ప్రారంభమైతే సుమారు ఏడు వారాల పాటు ఈ టోర్నీ కొనసాగనుంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే, క్రికెట్ వేదికగా మహాత్ముడికి ప్రపంచం అందించే గొప్ప గౌరవంగా ఇది నిలిచిపోతుంది.

## ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను

### కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీతో భవిష్యత్తులో కలిసి పనిచేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒక మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, "ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబ సభ్యులతో వ్యక్తిగత సంబంధాలు వేరని, రాజకీయాలు వేరని ఆమె తేల్చి చెప్పారు. అయితే, బీఆర్ఎస్ ను అధికారంలోకి రాకుండా చేయడం తమ సిద్ధాంతం కాదని కూడా అన్నారు. పార్టీ నుంచి తనను బహిష్కరించిన తీరుపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి షోకాజు నోటీసు ఇవ్వకుండానే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, ఏడాది ముందు నుంచే తనను బయట పెట్టారని ఆరోపించారు. అయినప్పటికీ, నైతిక విలువలకు కట్టుబడి తానే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. తన రాజీనామాను ఆమోదించవద్దని కేసీఆర్ ఎన్నిసార్లు చెప్పినా తాను ఎప్పుడూ ఎదిరించలేదని ఆమె పేర్కొన్నారు. తన సొంత పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు. "మాది ఆర్ట్ మూవీ కాదు, కమర్షియల్ మూవీ. నేను గెలవకపోతే ఇంకెవరు గెలుస్తారో తెలియదు" అని వ్యాఖ్యానించారు. తన తండ్రి కేసీఆర్ తరహాలోనే తాను కూడా సంకల్ప దీక్ష తీసుకుంటానని ధీమాగా చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికవాదమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని ఆమె వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీ వేదికగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికే 100 రోజుల్లో 42 నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వివరించారు.

### నెహ్రూ, ఇందిరలను దాటేసిన మోదీ...

## ఎర్రకోట ప్రసంగాల్లో రికార్డ్

ఢిల్లీ: భారత స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నలుగురు ప్రధానమంత్రుల్లో, ఎర్రకోట నుంచి అత్యధిక సమయం ప్రసంగించిన నేతగా ఆయన నిలిచారు. ప్రసంగాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, మొత్తం ప్రసంగ సమయం పరంగా మాజీ ప్రధానులందరి కంటే ఆయన ముందంజలో ఉండటం విశేషం. ప్రధాని మోదీ ఇప్పటివరకు 13 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ద్వారా మొత్తం 1,177 నిమిషాలు పాటు ప్రసంగించారు. ఇదే క్రమంలో, 16 ప్రసంగాల్లో ఇందిరా గాంధీ 504 నిమిషాలు, 10 ప్రసంగాల్లో మన్మోహన్ సింగ్ 417 నిమిషాలు, 17 ప్రసంగాల్లో జవహర్‌లాల్ నెహ్రూ 400 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ, ఇందిరా గాంధీల కంటే మోదీ తక్కువ సార్లు ప్రసంగించినప్పటికీ, వారిద్దరి మొత్తం ప్రసంగ సమయం కంటే రెట్టింపునకు పైగా మాట్లాడారు. మౌలిక సదుపాయాలు, డిజిటల్ కార్యక్రమాలు, మహిళా సాధికారత, యువతకు అవకాశాలు, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యం సాధన వంటి అంశాలపై ప్రభుత్వ విజయాలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు వివరంగా తెలియజేయడానికే ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘ ప్రసంగాలకు ప్రాధాన్యతనిచ్చారు.

### ఫామ్‌హౌస్‌లో కాదు.. అసెంబ్లీలోకి రా..

## కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అన్యాయాలపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని అన్నారు. ఫామ్‌హౌస్‌లో ఉండి విమర్శలు చేయడం కాదని, ప్రజల ముందుకు వచ్చి మాట్లాడాలని అన్నారు. సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి పండించారని రేవంత్ విమర్శించారు. ఇప్పుడు రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతుంటే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమంపై నిజమైన చర్చకు సిద్ధమైతే అసెంబ్లీ వేదికగా మాట్లాడుకుందామని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని రేవంత్ అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసులాంటివని వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు వస్తాయని గతంలో బీఆర్ఎస్ ప్రచారం చేసిందని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని రేవంత్ చెప్పారు. రైతు భరోసా పథకం కింద 32 నెలల్లో రూ.36 వేల కోట్లు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం దేశంలో తక్కువ అప్పులు ఉన్న రైతులు తెలంగాణలోనే ఉన్నారని అన్నారు. బీజేపీ నేతలు ఆ నివేదికలు చదివితే నిజాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు. స్మార్ట్ రేషన్ కార్డులు కేవలం ప్లాస్టిక్ కార్డులు కావని, పేదల ఆత్మగౌరవానికి గుర్తని రేవంత్ చెప్పారు. ఆకలి తీర్చే భరోసానే ఈ కార్డుల ఉద్దేశమని అన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.

### నాయకులు రూ.2 వేలు ఇస్తే..

## రూ.2 లక్షలు సంపాదించుకుంటారు

అమరావతి: 'ఎన్నికల్లో డబ్బులు తీసుకోవడం మనం ఎందుకు మానేయలేం? ఏ రాజకీయ నాయకుడూ ఇంటిలో నుంచి డబ్బులు తీసుకురారు. వాళ్లు ఇచ్చేదంతా లంచాల సొమ్మే. ఎన్నికల్లో రూ.2 వేలు ఇస్తే, దానికి రూ.2 లక్షలు సంపాదించుకుంటారు. అంటే వాళ్లు సంపాదించుకునే దానిలో మీకు చిల్లర విదిలిస్తారు. ఓటు కోసం మీకు రూ.2 వేలు ఇచ్చాక, వీళ్లకోసం ఎందుకు పనిచేయాలి, అసలు వీళ్ల దగ్గరకు ఎందుకెళ్లాలనే చులకనభావం నేతల్లో వస్తుంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ఎన్ని పనులు చేసినా, పథకాలు అమలు చేసినా.. తాత్కాలిక ప్రయోజనం వస్తే అటు వెళ్లిపోతుంటారు. ఎన్నికల్లో పది రూపాయలు ఎక్కువ ఇస్తామంటే వాళ్లకు ఓటేస్తున్నారు. దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. నేతలు డబ్బులు ఇస్తుంటే.. మాకు నీతి ఉందని చెప్పండి. డబ్బులు తీసుకోకుండా ఓటేయండి. మిగిలిన వారిలోనూ దీనిపై అవగాహన కల్పించండి. దీనివల్ల మీకు నాలుగు రెట్లు ఫలితం వస్తుంది' అని తెలిపారు.

'ప్రతిపక్ష పార్టీ వాళ్లు రోడ్డుమీదకు వచ్చారంటే.. గొడవలు చేసి, రెచ్చగొడతారు. రప్పా రప్పా అని, మాకు అధికారం వస్తే నరికేస్తామని పోస్టర్లు ప్రదర్శిస్తారు. ఆడవారిపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా పోస్టులు పెడతారు. ఇలాంటి వాళ్లెవరినీ వదిలిపెట్టం. శాంతిభద్రతలు నియంత్రణలో ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. అందుకే శాంతిభద్రతలపై మహిళల్లో చైతన్యం రావాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. కుటుంబసభ్యులు వ్యసనాల బారినపడకుండా చూసుకోవాలి' అని చంద్రబాబు సూచించారు. 'అంబేద్కర్, అబ్దుల్ కలాం, ఎన్టీఆర్.. పేద కుటుంబాల నుంచి వచ్చి ఉన్నతస్థాయికి ఎదిగారు. మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము దేశ అధ్యక్షురాలు అయ్యారు. టీ విక్రయించే వాడినని చెప్పే నరేంద్ర మోదీ.. శక్తిమంతుడైన ప్రధాని అయ్యారు. సంకల్పం బలంగా ఉంటే తప్పకుండా ఏదైనా సాధించవచ్చనడానికి వీరే నిదర్శనాలు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, స్త్రీశక్తి పథకంతో బయటి ప్రపంచాన్ని చూసేందుకు అవకాశం ఏర్పడింది. పదిమందినీ చూశాక మనం అలా ఎందుకు ఎదగలేం అనే ప్రశ్న ఉదయిస్తుంది. అది అభివృద్ధికి దారి తీస్తుంది. కొందరు రోజుకు మూణ్నాలుగు గంటలు రీల్స్ చూసుకుంటూ కూర్చుంటారు. అందులో 2 గంటలు అదే సెల్‌ఫోన్‌లో ఏదైనా విజ్ఞానం పెంచుకుంటే మరింత అభివృద్ధి చెందవచ్చు. ప్రతి ఒక్కరూ 'అను నేను' సంకల్పంతో తమ కుటుంబం, గ్రామం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తాననే బాధ్యత తీసుకోవాలి' అని సీఎం దిశానిర్దేశం చేశారు.

### ప్రతి కుటుంబానికి మూణ్నాలుగు పథకాలు

'రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కనీసం మూణ్నాలుగు పథకాలు అందిస్తున్నాం. 2047 నాటికి ఆర్థిక అసమానతలు తొలగించి, అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నాం. చేపలుపట్టి ఇస్తుంటే.. వాటిని ఇవ్వని రోజు పస్తు ఉండాలి. దానికి బదులు చేపలు పట్టడం నేర్పిస్తే, వారికి మరింత ఆదాయం వస్తుంది. నేను అదే చేస్తున్నా. ప్రభుత్వ బడుల్లో విద్య మెరుగవుతోంది' అని తెలిపారు.

### 99.5% రుణం చెల్లించేది మీరే

'డ్వాక్రా సంఘాలు పెట్టినప్పుడు ఎక్కువ మంది ఎగతాళి చేశారు. కానీ ఆ ఉద్యమంతో లక్షల కుటుంబాలు బాగుపడ్డాయి. మహిళలకు గుర్తింపు వచ్చింది. కొందరైతే భర్త కంటే ఎక్కువ సంపాదించి, కుటుంబాన్ని పోషిస్తున్నారు. రూ.25 వేల కోట్ల పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉంది. కొన్ని పెద్ద పరిశ్రమలు కూడా రుణాలు కట్టకుండా ఎగ్గొడతాయి. కానీ 99.5 శాతం రుణాలను చెల్లించే ఏకైక వ్యవస్థ డ్వాక్రా సంఘాలు. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త, ఒక జిల్లా- ఒక ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాం. మీ ఉత్పత్తులను దేశ, విదేశాలకు విక్రయించే స్థాయికి ఎదగాలి' అని చంద్రబాబు ఆకాంక్షించారు.

## 2025 నాటి ఓటర్ల జాబితాతోనే స్థానిక ఎన్నికలు

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తుది ఓటర్ల జాబితాలతో కాకుండా, 2025 నాటి ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) ఓటర్ల జాబితాల ఆధారంగా నిర్వహించనున్నారు. అక్టోబరు 3న 'సర్' తుది ఓటర్ల జాబితాలు ప్రచురించనున్నారు. వాటిని ప్రామాణికంగా తీసుకుని స్థానిక సంస్థల్లో ఓటర్ల జాబితాలు ప్రచురిస్తే ఎన్నికల నిర్వహణలో జాప్యమవుతుందని భావిస్తున్నారు. ఈ కారణంతో 2025 నాటి జాబితాలకే రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించింది. ఈ మేరకు పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఫొటో గుర్తింపు ఓటర్ల జాబితాల ప్రచురణకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థలకు అక్టోబరులో ఎన్నికలు నిర్వహించాలన్న యోచనతో ప్రభుత్వం ఉందన్న సమాచారంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ శుక్రవారమే నివేదిక ఇచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. కీలకమైన రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిందంటే ఎన్నికలు సమీపించినట్లుగానే భావించాలని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఓటర్ల జాబితాల ప్రచురణ.. మున్సిపాల్టీల్లో వచ్చే నెల 3లోగా, ఇప్పటివరకు జాబితా సిద్ధంచేయని సుమారు యాభై పంచాయతీల్లో ఈ నెల 17లోగా పూర్తి చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలను ఎన్నికల సంఘం ఆదేశించింది. పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల ఎంపిక, వాటికి సంబంధించిన పబ్లికేషన్ ప్రక్రియ కూడా ఈ నెల 21 నుంచి 31లోగా పూర్తి చేయాలని సూచించింది. అదనపు బ్యాలెట్ బాక్సుల కోసం ఇతర రాష్ట్రాలకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇప్పటికే లేఖలు రాశారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ, ఇతరత్రా ఏర్పాట్లు 30-45 రోజుల్లో పూర్తి చేయాలన్న యోచనతో ఎన్నికల సంఘం ఉంది.

## హస్త కళాకారులకు అందుబాటులో వుడ్ బ్యాంకులు

రాజమహేంద్రవరం: హస్తకళల పరిరక్షణ, ఆయా రంగాలపై ఆధారపడ్డ కళాకారులకు ముడి సరకు కొరత లేకుండా చేయడమే లక్ష్యంగా.. రాజమహేంద్రవరంలోని ధవళేశ్వరం వద్ద అటవీశాఖ ఏర్పాటుచేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. సతీమణి అన్నా కొణిదెలతో కలిసి ఆయన ఇక్కడకు వచ్చారు. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, మాధవమాల, శెట్టిగుంట కళాకృతులు, బొబ్బిలి వీణల కళాకారులకు కలప అందుబాటులో ఉంచేలా రాష్ట్రంలోని మరో ఆరు క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన వుడ్ బ్యాంకులను సైతం వర్చువల్‌గా ప్రారంభించారు. వీటి ద్వారా సుమారు 5వేల మంది హస్త కళాకారుల కుటుంబాలకు ముడిసరకు సమస్య తీరనుంది. సెంట్రల్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలప ఉందని, వచ్చే ఐదేళ్ల అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచుతామని అటవీశాఖ అధికారులు తెలిపారు. అంతకుముందు వుడ్ బ్యాంక్ ప్రాంగణంలో రెండు రుద్రాక్ష మొక్కలను పవన్ కల్యాణ్ నాటారు. కలప దుంగలపై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఎక్కడినుంచి సేకరించారు? ఆ వృక్షం వయసు, శాస్త్రీయ నామం తదితర వివరాలు తెలుసుకున్నారు. సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకు ప్రాంగణంలో వివిధ ప్రాంతాల కళాకారులు ఏర్పాటుచేసిన హస్త కళాకృతులను పవన్ కల్యాణ్ దంపతులు ఆసక్తిగా తిలకించారు. కళాకారులతో మాట్లాడి వాటి ప్రత్యేకతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెళ్లి జంట బొమ్మ, వారాహి మాత బొమ్మలను కావాలని అన్నా కొణిదెల అడగడంతో.. పవన్‌కల్యాణ్ వాటిని కొనుగోలు చేసి ఆమెకు ఇచ్చారు. కొండపల్లి కళాకారుడు అగ్గిపెట్టెలో తయారుచేసిన ఆకృతిని చూసి పవన్ దంపతులు ముచ్చటపడ్డారు.

### హైదరాబాద్-అమరావతి: పక్కపక్కనే హైస్పీడ్ రైల్..

## 12 వరుసల ఎక్స్‌ప్రెస్ వే!

హైదరాబాద్-అమరావతి: హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, బందరు పోర్టులను అనుసంధానించేలా రెండు భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు సమాంతరంగా పరుగులు పెట్టనున్నాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్వే లైన్, ఫ్యూచర్ సిటీ-బందరు పోర్టు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలను పక్కపక్కనే నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమికంగా అంగీకరించాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, హైదరాబాద్-విజయవాడ ప్రస్తుత జాతీయ రహదారికి ఎడమవైపు ఎక్స్‌ప్రెస్‌వే, కుడివైపు హైస్పీడ్ రైలు మార్గం ఉండేలా అలైన్‌మెంట్ ఖరారు చేశారు.

760 కిలోమీటర్ల హైస్పీడ్ రైలు మార్గం

హైదరాబాద్-అమరావతి-చెన్నై మధ్య ప్రతిపాదించిన ఈ హైస్పీడ్ రైల్వే కారిడార్ మొత్తం పొడవు 760 కిలోమీటర్లు. ఇందులో తెలంగాణ పరిధిలో 180 కిలోమీటర్ల మేర నిర్మాణం జరగనుంది. ఈ మార్గంలో శంషాబాద్, భారత్ ఫ్యూచర్ సిటీ, డ్రై పోర్టు, నాగార్జునసాగర్ (హాలియా), వాడపల్లి వద్ద స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2.24 లక్షల కోట్లు కాగా, దాదాపు 790 హెక్టార్ల భూమి అవసరమని ప్రాథమికంగా నిర్ధారించారు. ఇప్పటికే ఈ మార్గంలో మార్కింగ్ పనులు పూర్తయ్యాయి.

298 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే

హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) మధ్యలో ఉన్న ముచ్చర్ల ఫ్యూచర్ సిటీ సమీపంలోని తిప్పారెడ్డిపల్లి వద్ద ఈ 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం కానుంది. ఇది అమరావతి మీదుగా మచిలీపట్నం-బందరు పోర్టుకు అనుసంధానమవుతుంది. మొత్తం 297.82 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో తెలంగాణ పరిధిలో 118 కిలోమీటర్లు (40 గ్రామాల మీదుగా), ఏపీలో మిగిలిన భాగం (60 గ్రామాల మీదుగా) విస్తరించి ఉంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ రెండు భారీ ప్రాజెక్టులకు వేర్వేరుగా కాకుండా ఒకేసారి భూసేకరణ చేపట్టాలని అధికారులు యోచిస్తున్నారు. ఒకే కారిడార్‌లో రోడ్డు, రైలు మార్గాల నిర్మాణం వల్ల భూసేకరణ భారం తగ్గడమే కాకుండా, హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి, బందరు పోర్టుకు ప్రయాణ, సరుకు రవాణా సమయం గణనీయంగా ఆదా కానుంది.

## మాజీ ప్రధాని వాజ్‌పేయికి మంత్రి నారా లోకేశ్ ఘన నివాళి

అమరావతి: భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రత్యేక పోస్ట్ చేశారు. వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లోకేశ్ తన పోస్టులో వాజ్‌పేయి సేవలను కొనియాడారు. "భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘననివాళులు అర్పిస్తున్నాను. దేశం ఆర్థికంగా, సాంకేతికంగా, రక్షణపరంగా అభివృద్ధి చెందడంలో వాజ్ పేయి కీలకపాత్ర పోషించారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. భారతరత్న వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం" అని లోకేశ్ పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో సౌమ్యుడిగా, గొప్ప వక్తగా పేరుగాంచిన వాజ్‌పేయి, దేశ ప్రగతికి వేసిన బాటలను ఈ తరం గుర్తుంచుకోవాలని ఆయన తన సందేశం ద్వారా పిలుపునిచ్చారు.

### ఒకవైపు సైనిక విన్యాసాలు.. మరోవైపు కిమ్‌తో

## స్నేహమంటున్న ట్రంప్.. కొరియా ద్వీపకల్పంలో అసలేం జరుగుతోంది!

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ మధ్య సంబంధాలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. తాజాగా ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో కిమ్‌తో ఉన్న ఒక పాత ఫొటోను పంచుకుని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఈ ఫొటోలో మేమిద్దరం సీరియస్‌గా కనబడుతున్నప్పటికీ, మేం నవ్వుతూ దిగిన ఫొటోలు చాలా ఉన్నాయి. కిమ్ జాంగ్ ఉన్, నేను చాలా గొప్పగా కలిసిపోతాం!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసిన సమయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు ఆయన కిమ్‌తో స్నేహాన్ని గుర్తుచేసుకుంటుండగా, మరోవైపు కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అమెరికా, దక్షిణ కొరియాలు కలిసి నిర్వహించనున్న సైనిక విన్యాసాలపై ఉత్తర కొరియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 'ఉల్చీ ఫ్రీడమ్ షీల్డ్' పేరుతో ఆగస్టు 17 నుంచి 27 వరకు ఈ సైనిక విన్యాసాలు జరగనున్నాయి. డ్రోన్లు, జీపీఎస్ జామింగ్, సైబర్‌టాక్స్‌ను ఎదుర్కోవడం వంటి ఆధునిక యుద్ధ తంత్రాలపై ఇందులో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ విన్యాసాలపై ఉత్తర కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా-జపాన్-దక్షిణ కొరియా సైనిక సహకారం ఒక 'అణు కూటమి'గా మారుతోందని ఆరోపించింది. అల్ జజీరా కథనం ప్రకారం.. "కొత్త స్థాయి ముప్పును తాము కొత్త స్థాయి నిరోధక శక్తితో ఎదుర్కొంటామని" ఉత్తర కొరియా అధికారిక వార్తా సంస్థ కేసీఎన్ఏ ద్వారా హెచ్చరించింది. గత ఐదేళ్లలో జరిగిన విన్యాసాల కంటే ఇవి భిన్నమైనవని, ఆధునిక యుద్ధ నైపుణ్యాలను మెరుగుపరిచేందుకే వీటిని నిర్వహిస్తున్నారని ప్యాంగ్యాంగ్ ఆరోపించింది. తమ భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రతిస్పందించడం తమ ప్రాథమిక సూత్రమని స్పష్టం చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలోనే ఆగస్టు 12న ఉత్తర కొరియా ఒక బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించడం గమనార్హం. ఒకవైపు ట్రంప్ పాత స్నేహాన్ని గుర్తుచేసుకుంటుంటే, కొరియా ద్వీపకల్పంలో మాత్రం యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయని అంతర్జాతీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

### బెంగాల్ రాజకీయాల్లో కలకలం.. పార్టీ ఆఫీస్‌లో

## ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించిన మాజీ డిప్యూటీ స్పీకర్

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర విషాదం, కలకలం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) సీనియర్ నాయకుడు, రాష్ట్ర అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ ఆశిష్ బెనర్జీ (80) అనుమానాస్పద స్థితిలో మరణించారు. బీర్భూమ్ జిల్లా రాంపూర్‌హాట్‌లోని తన నివాసానికి సమీపంలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆయన మృతదేహం ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటనతో అధికార టీఎంసీ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం రాంపూర్‌హాట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. ఇది ఆత్మహత్యా? లేక దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆశిష్ బెనర్జీకి బెంగాల్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. రాంపూర్‌హాట్ నియోజకవర్గం నుంచి ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మమతా బెనర్జీ ప్రభుత్వంలో విద్య, వ్యవసాయ శాఖల మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా కూడా సేవలు అందించారు. అయితే, ఈ ఏడాది మొదట్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ అభ్యర్థి ధ్రువ సాహా చేతిలో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత, జూన్‌లో బీర్భూమ్ జిల్లా టీఎంసీ కోర్ కమిటీ ఛైర్మన్ పదవికి కూడా ఆశిష్ బెనర్జీ రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఆయన రాజకీయంగా కొంత ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో టీఎంసీకి కంచుకోటగా ఉన్న బీర్భూమ్ జిల్లాలో ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ అనూహ్యంగా 6 స్థానాలు గెలుచుకోవడం టీఎంసీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఈ రాజకీయ పరిణామాలు కూడా జిల్లా నేతలపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ఆశిష్ బెనర్జీ మరణవార్త తెలియగానే ఆయన నివాసం వద్దకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల కచ్చితమైన కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు.

### క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల

## దరఖాస్తుల గడువు ముగింపు



హైదరాబాద్: హైదరాబాద్ క్యూర్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసింది. ఈ నియోజకవర్గాల నుంచి మొత్తం 60,014 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈ నెల 20వ తేదీ తర్వాత లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ పి.వి. గౌతం తెలిపారు. మరోవైపు, నగరంలోని మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం రేపటి నుంచి కొత్తగా దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎల్బీనగర్, గోషామహల్, ముషీరాబాద్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల ప్రజలు సెప్టెంబర్ 3వ తేదీ వరకు 'మీ సేవ' కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ నియోజకవర్గాల లబ్ధిదారుల కోసం నిర్మించనున్న ఇళ్ల ప్రాంతాలను కూడా అధికారులు ఖరారు చేశారు. ఎల్బీనగర్ వాసులకు ఆమన్ గల్‌లో, గోషామహల్, ముషీరాబాద్ వాసులకు జమిస్తాన్‌పూర్‌లో, చాంద్రాయణగుట్ట నియోజకవర్గ పరిధిలోని వారికి బండ్లగూడలో ఇళ్లను కేటాయించనున్నారు.

## కెవిసిఎస్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

- ఆజాదీ కీ అమర్ గాథా" ప్రదర్శనతో ఆకట్టుకున్న విద్యార్థులు.
- ప్రతి ఒక్క విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.తాండూర్.




కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, ఉత్సాహంతో శనివారం ఘనంగా నిర్వహించారు. హెడ్‌మాస్టర్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్, డైరెక్టర్లు మల్లేశం, వెంకటేశం, సతీష్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ క్రమంలో విద్యార్థుల మార్చ్‌పాస్ట్, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన "ఆజాదీ కీ అమర్ గాథా -- 1857 నుంచి 1947 వరకు" చారిత్రక నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని విద్యార్థులు తమ నటన ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారు.తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోనూ ఈ ప్రదర్శనను నిర్వహించగా, ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్,పలువురు హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ మేరకు,జూనియర్ కేజీ చిన్నారి రాష్ట్రాలు-- రాజధానులను చెప్పడంతో పాటు శ్లోకాలు వినిపించి ఆకట్టుకోగా, 5వ తరగతి విద్యార్థుల దేశభక్తి గీతం, 3వ తరగతి విద్యార్థుల ప్రసంగాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగఫలమే నేడు మనం స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నామన్నారు. విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తితో దేశాభివృద్ధికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరుపల్లికి అభివృద్ధి బాటలు.. ఎంపీ నిధులతో సీసీ రోడ్డు

మల్లెల నాగేశ్వర్‌రావు ప్రత్యేక చొరవతో రూ.4.50 లక్షల నిధుల మంజూరు

ఎంపీ రాంసహాయం రఘురామ్‌రెడ్డికి, కాంగ్రెస్ నాయకత్వానికి గ్రామస్థుల కృతజ్ఞతలు





ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పేరుపల్లి గ్రామంలో ప్రజల చిరకాల అవసరంగా ఉన్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం రఘురామ్‌రెడ్డి ఎంపీ నిధుల నుంచి రూ. 4.50 లక్షలు మంజూరు చేయడంతో ఆదివారం రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల నాగేశ్వర్‌రావు ప్రత్యేక చొరవతో ఈ సీసీ రోడ్డు మంజూరైందని గ్రామస్థులు తెలిపారు. తెల్లగొర్ల పిచ్చయ్య ఇంటి నుంచి చింతిరాల సుశీలమ్మ ఇంటి వరకు నిర్మించనున్న సీసీ రోడ్డుకు గ్రామ సర్పంచ్ బాణోత్ పద్మావతి చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడమే కాంగ్రెస్ నాయకత్వం లక్ష్యమన్నారు. ప్రజల అవసరాన్ని గుర్తించి సీసీ రోడ్డు కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మల్లెల నాగేశ్వర్‌రావు, ఎంపీ నిధుల నుంచి రూ. 4.50 లక్షలు మంజూరు చేసిన ఖమ్మం ఎంపీ రాంసహాయం రఘురామ్‌రెడ్డిలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో బురద, రాకపోకల ఇబ్బందులు తొలగి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి మౌలిక వసతులను మెరుగుపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ మధ్యానపు శ్రీనివాసరావు, వార్డు మెంబర్ బాణోత్ వీరభద్రు, పులకాని సత్తిరెడ్డి, మేడ వెంకన్న, మాజీ గుడి చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, బుడిగ సత్యనారాయణ, తెల్లగొర్ల పిచ్చయ్య, బండారు రామకోటి, బండారు శ్రీనివాసరావు, కాలపాక వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బండారు మురళి, తెల్లగొర్ల భద్రి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడి శ్రమకు గౌరవం.. కనీస వేతనం రూ.39,373 అమలు చేయాలి

20న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య పిలుపు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : కార్మికుల శ్రమకు తగిన గౌరవం, న్యాయమైన వేతనం దక్కాలంటే కనీస వేతన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య డిమాండ్ చేశారు. కార్మికులకు నెలకు రూ. 39,373 కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలో టీయూసీఐ సమావేశం ఎస్.కె. ఖైరుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జి. రామయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలకు సంబంధించిన జీవోలను అమలు చేయకుండా కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ యజమానులకు అనుకూలంగా విధానాలు రూపొందించడం సరికాదన్నారు. కనీస వేతనం దానం కాదు.. కార్మికుడి చట్టబద్ధమైన హక్కు అని స్పష్టం చేశారు. కార్మికుడు తన జీవిత భాగస్వామి, ఇద్దరు పిల్లలతో కూడిన కుటుంబాన్ని గౌరవప్రదంగా పోషించుకునే విధంగా అవసరాల ఆధారంగా కనీస వేతనాన్ని నిర్ణయించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచకుండా కార్మికుల జీవితాలను దుర్భరం చేస్తున్నారని ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, ఉత్పత్తికి మూలాధారం కార్మికుడి శ్రమేనని, అలాంటి కార్మికుడికి తన శ్రమకు తగిన ప్రతిఫలం అందకపోవడం అన్యాయమన్నారు. ఆరోగ్యంగా, గౌరవంగా జీవించేందుకు అవసరమైన వేతనం కార్మికులకు అందేలా ప్రభుత్వాలు శాస్త్రీయ ప్రాతిపదికన కనీస వేతనాలను నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని, ఈ నెల 20న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ధర్నా విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా కార్మికుల మధ్య బృంద సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీ చేపట్టి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కారేపల్లి టీయూసీఐ ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు, టీయూసీఐ నాయకులు బాదావత్ వీరు, గద్దల రవి, బర్మావత్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## -పి.ఎస్.ఆర్ గార్డెన్ లో ఘనంగా జరిగిన ఫ్రీడమ్ పాస్టర్స్ కాన్ఫరెన్స్. - ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క

పాస్టర్స్ కీ అన్నివిధాలుగా సహరిస్తానని హామీ..




వాజేడు ,లొకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా గోవిందరావు పేట పి ఎస్ ఆర్ గార్డెన్ లో శనివారం రోజున ఆగష్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జే. ఏ.సి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రోని ఓనేసిముస్ అధ్యక్షతన ఫ్రీడమ్ పాస్టర్స్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ లో అపొస్తల్ జాన్ మూన్ ప్రపంచ ప్రాఖ్యాతి గాంచిన సమాజ సేవకులను వీరు ప్రజలను ఉద్దేశించి భారత దేశ గొప్పతనమును సంస్కృతి సాంప్రదాయాలను కొనియాడారు.ఈ సందర్భంగా జేజే ఏ సి చైర్మన్ కొన్నివిషయాలు మంత్రి సీతక్కకు సమాజ శ్రేయస్సు కొరకు వివరనతో కూడిన మెమోరాండం వారికి అందించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వచ్చిన కాబినెట్ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి పథకం ను నేరుగా అందె విదంగా భాద్యత వహిస్తానని తెలియపరిచారు. 1.పాస్టర్స్ కీ గౌరవ వేతనం గురించే నా వంతు కృషి చేస్తానని అన్నారు , 2.జిల్లా లో కమ్యూనిటీ హాల్ విషయం లో, 3, క్రైస్తవులకు ప్రతి మండలం లో సమాధుల స్థలం కేటాయించే విదంగా, 4,ప్రతి మండలం లో కో ఆప్షన్ సభ్యులను ఏర్పాటు చేసే విషయం లో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని అన్నారు, 5.మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక క్రిస్మస్ వేడుక ఏర్పాటు కు సహకారం చేస్తానని హామీ ఇచ్చారు.ఇటీవల కాలం లో సీతక్క పర్సనల్ ఫండ్ నుండి 14 చర్చస్ కీ కాన్స్ట్రక్షన్ కీ సపోర్ట్ చేయడం జరిగింది దానికి సంబందించిన పని జరుగుతున్న వీడియోన్ ప్లే చేయడం జరిగింది వారందరు మంత్రి సీతక్కకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపీ బలరాం నాయక్ కేంద్రం నుండి వచ్చే నిధులను అందించుటలో ప్రత్యక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ బలరాం నాయక్, మినిస్టర్ సీతక్క ఆధ్వర్యంలో ములుగు మున్సిపాలిటీ పాస్టర్స్ అసోసియేషన్ నియమించడం జరిగింది. చైర్మన్ డాక్టర్ ఓనసీమాస్, ప్రెసిడెంట్ సుదర్శన్,సెక్రెటరీ ఈ ప్రేమ్ కమార్, ట్రెసరర్ బాబురావు, ఈ సి మెంబెర్స్ సిమోనుఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 12 మండలాల ప్రతినిధులు,తదితరులు మంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించి విధి నిర్వహణలో కన్నుమూసిన

108 'జుమీ' జహంగీర్ పాషా






జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు16గద్వాల జిల్లా 108 సేవల ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (జుమీ) ఎండి. జహంగీర్ పాషా ఈరోజు తెల్లవారుజామున 2:15 గంటల ప్రాంతంలో ఆకస్మిక స్ట్రోక్‌తో మృతి చెందారు.?సమయస్ఫూర్తితో ఎంతోమంది ప్రాణాలను కాపాడి, అంకితభావంతో పనిచేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆగష్టు 15 న శనివారం ఉత్తమ అవార్డు అందుకున్నాడు. ఇంతలోనే ఆయన ఆకస్మిక మరణం 108 సిబ్బందికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు. ఆయన మృతి పట్ల సహచర సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జహంగీర్ పాషా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు అంతక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గాంధీనగరం గురుకులంలో ర్యాగింగ్ కలకలం..! టెన్త్ విద్యార్థులపై ఇంటర్ విద్యార్థుల దాడి

బట్టలు విప్పాలని వేధింపులు.. అడ్డొచ్చిన ఉపాధ్యాయుడిపైనా దాడి

20 మంది విద్యార్థులకు గాయాలు.. తల్లిదండ్రుల ఆందోళన



**ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : కారేపల్లి మండలంలోని గాంధీనగరం గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం రాత్రి ర్యాగింగ్ ఘటన కలకలం రేపింది. టెన్త్ తరగతి విద్యార్థులపై ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులు దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. టెన్త్ విద్యార్థుల గదుల్లోకి వెళ్లిన ఇంటర్ విద్యార్థులు వారిని బట్టలు విప్పాలని, చీరలు కట్టుకోవాలని ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. వేధింపులు తట్టుకోలేక కొందరు టెన్త్ విద్యార్థులు గదుల నుంచి బయటకు రావడంతో వారిని వెంటాడుతూ సుమారు 40 మంది ఇంటర్ విద్యార్థులు విచక్షణారహితంగా కొట్టినట్లు తెలుస్తోంది. దీంతో భయాందోళనకు గురైన టెన్త్ విద్యార్థులు ప్రాణభయంతో క్యాంపస్‌లో పరుగులు తీశారు. విద్యార్థులను రక్షించేందుకు అడ్డుగా వచ్చిన హిందీ ఉపాధ్యాయుడిపైనా దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో సుమారు 20 మంది టెన్త్ విద్యార్థులు గాయపడినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం గురుకుల కళాశాలకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న కారేపల్లి ఎస్ఐ గోపీ గురుకుల కళాశాలకు చేరుకుని ఘటనపై విచారణ చేపట్టారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? గురుకులంలో విద్యార్థుల భద్రతకు ఎలాంటి చర్యలు చేపడతారన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.**

## తప్పులు కప్పిపుచ్చుకోవడానికే అక్రమ అరెస్టులు

లాటరీ ద్వారా ఎంపికైన వారిని తొలగించడానికి కారణాలు తెలపాలి-

పంపిణీ చేసిన పేర్ల లిస్టు బహిరంగ పర్చాలి.సీపీఎం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నల్గొండ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ సందర్భంగా అకారణంగా సిపిఎం ఆఫీసుపై దాడి చేసి నాయకుల ను అరెస్టు చేయడం కాంగ్రెస్ నాయకులు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి అని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ఆరోపించారు.ఆదివారం సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం అనేక సంవత్సరాలుగా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించివ్వాలని పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. నంద్యాల నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో పట్టణంలో సుమారు 5వేల ఇండ్లకు పైగా స్థలం ఇచ్చి నిర్మింప చేశారని అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పనిచేస్తున్న మన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేదలకు గజం స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. వారి అనునాయులు రియల్ ఎస్టేట్ ముసుగు లో ప్రభుత్వ భూములు కబ్జా చేసి అక్రమ వెంచర్లు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చిన పరిస్థితి లేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ పట్టణంలో 2017 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించిన తర్వాత పట్టణంలో ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అనేక పోరాటాలు చేసిన తర్వాత 2023లో 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రానికి చుట్టూ ఉన్న తాసిల్దారులు వీఆర్వోలు విచారణలు చేసి మూడు వేల మందిని అర్హులుగా గుర్తించి లిస్టులు ప్రకటించారని అన్నారు. అందులో నుండి 431 మంది వివిధ వార్డుల లో ఫంక్షన్ హాల్ లో వీడియో రికార్డులు చేస్తూ లాటరీ ద్వారా ఎంపిక చేశారని అన్నారు 121 మంది లబ్ధిదారులను అప్పటి జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రి ,అప్పటి ఎమ్మెల్యే, వివిధ అధికారుల రికమండేషన్ ద్వారా ఎంపిక చేశారని అన్నారు. ఈ లిస్టులను కూడా ఎమ్మార్వోలు రెండుసార్లు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులుగా ప్రకటించారని అన్నారు. ప్రకటించిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం పైన, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుండి కలెక్టర్ ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, పెద్ద గడియారం దగ్గర ధర్నాలు,నిరాహారదీక్షలు రెండున్నర సంవత్సరాలుగా వివిధ రూపాలలో ఆందోళన చేసిన ఫలితంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చిందని అన్నారు. అధికారులు ఆనాడు అర్హులుగా నిర్ణయించిన లాటరీ ద్వారా ఎంపికైన 40 మంది వివిధ అధికారుల రికమండేషన్ ద్వారా ఎంపికైన 60 మంది మొత్తం సుమారు 100 మందిని తొలగించి కార్పొరేటర్లు డబ్బులు తీసుకొని కొత్త వారి పేరు రాపించారని అని ఆరోపించారు.తొలగించిన వందకుటుంబాలను ఎందుకు తొలగించారో కారణాలు బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందని అన్నారు. కార్పొరేటర్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను 50 వేల నుండి 2లక్షల రూపాయల వరకు వసూలు చేసుకుని పంపిణీ సందర్భంలో అక్రమాలు బయటపడతాయని భయంతో ముందస్తుగా సిపిఎం ఆఫీస్ పై దాడి చేసి నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీ మానవత్వం ఉంటే వెంటనే తొలగించిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటి కుటుంబాలకు భరోసా.. ఆపన్నులకు అండగా రాములు నాయక్

నవీన్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే

అంజి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శ





ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచి, బాధితుల కన్నీటిని తుడవడమే మానవత్వానికి నిజమైన నిర్వచనమని చాటి చెబుతూ మాజీ వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ఆదివారం కారేపల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా వెంకటీయా తండాకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ఇటీవల విద్యుత్ వైర్ల ప్రమాదంలో మృతి చెందిన ఫారెస్ట్ అధికారి బానోత్ నవీన్ కుటుంబాన్ని పరామర్శించారు. నవీన్ తండ్రి, మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్‌ను ఓదార్చి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం నవీన్ సతీమణి, పిల్లలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం చిన్న కట్టుగూడెం గ్రామానికి వెళ్లిన రాములు నాయక్.. మాజీ దిశా కమిటీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్, జర్నలిస్ట్ రాము నాయనమ్మ అంజి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో నిర్వహించిన దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు. అంజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ.. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు తమ సానుభూతి, అండ ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, సర్పంచ్ ధారావత్ మంగీలాల్, ఆడప పుల్లారావు, మాజీ సర్పంచ్ బానోత్ శంకర్, భగవాన్ దాస్, వాంకుడోత్ కృష్ణ, అజ్మీర వీరన్న, డాక్టర్ బాబులాల్, గోపాల్, గుగులోత్ నవీన్, యుగంధర్, రవి, బానోత్ చక్రం, మాజీ ఎంపీటీసీ లాలు, బుచ్చిరాం, గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గ్ లో న్యూ మాక్స్ కుంఫూ స్పైరింగ్ క్యాంప్ విద్యార్థుల ప్రతిబ పోటీలు..

చించోడ్ టీం నక్షత్ర బెస్ట్ ఫర్ఫామెన్స్ గా నేటి పోటీలో నిలిచింది.

వనపర్తి జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ రాము మాస్టర్ పర్యవేక్షణలో ...





లోకల్ గైడ్ న్యూస్ 16 కొందుర్గ్..రంగారెడ్డి జిల్లా లోని కొందుర్గ్ మండలంలోని స్థానిక జి యం పటేల్ మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన న్యూ మాక్స్ కుంఫూ స్పైరింగ్ క్యాంపు పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో ఆద్యంతంగా ఉత్కంఠ భరితంగా సాగిన పోటీలలో చించోడ్ వర్సెస్ కొందుర్గ్ టీమ్ మధ్య సాగింగింది చివరకు చించోడ్ టీం చెందిన నక్షత్ర అనే అమ్మాయి మ్యాచ్ ఆఫ్ ది బెస్ట్ ప్రతిబగా నిలించింది..ఆమెను కోచ్ రమేష్ మాస్టర్ అక్కడకు వచ్చిన చీఫ్ మాస్టర్లు ప్రత్యేకంగా అభినందించారు... ఈ న్యూ మాక్స్ కుంఫూ కాంప్ కు ముక్య అతిథిగా వనపర్తి జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ రాము మాస్టర్ పర్యవేక్షణలో నిర్వహించటం ఈ కార్యక్రమంలో రమేష్ మాస్టర్, రాము మాస్టర్, బాల్ రాజ్ మాస్టర్, ప్రభు మాస్టర్, కర్ణ, నహిద్, సురేష్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు....

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలి.

నకిరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన ఉచిత పోటీ పరీక్షల శిక్షణా శిబిరాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే, ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ వేముల వీరేశం ప్రారంభించారు .అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు 3 నెలల పాటు ఉచితంగా శిక్షణ అందించనున్నారు.ఈ సమావేశంలో ఉద్దీపణ చైర్మన్ నకిరేకల్ ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే మాట్లాడుతు ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌ను 2015లో ప్రారంభించామని తెలిపారు. అప్పటి నుంచి పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, నకిరేకల్ పట్టణంలో ఉద్దీపణ పాఠశాల ఏర్పాటు చేసి ఉచిత విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. కరోనా సమయంలో కషాయ కేంద్రాలు, అవసరమైన కిట్ల పంపిణీ చేశామని, మృతుల అంత్యక్రియల్లో కూడా దగ్గరుండి మానవతా సేవలు అందించామని గుర్తు చేశారు.నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, నకిరేకల్ పట్టణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఉచిత శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు.నిరుద్యోగ యువతకు అండగా నిలిచి, లక్ష్య సాధనకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత , సీనియర్ నాయకులు పూజర్ల శంభయ్య, చామల శ్రీనివాస్ , నాగులవంచ వెంకటేశ్వర్లు , ప్రిన్సిపల్ బెల్లి యాదయ్య , ఆర్‌సీ రెడ్డి కోచింగ్ అధ్యాపకులు వేముల సైదులుగారు, మండల పార్టీ అధ్యక్షులు గాదగోని కొండయ్య, టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్న, ఉద్దీపన కోఆర్డినేటర్ చెరుకు సతీశ్ , మాజీ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ స్వాతంత్ర్య వేడుకల్లో వివేక విద్యాభారతి విద్యార్థుల అదరగొట్టే నృత్య ప్రదర్శన

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపాల్‌కు ప్రశంసా పత్రం




లోకల్ గైడ్, ఆమనగల్లు, ఆగస్టు 16:రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమనగల్లు పట్టణంలోని వివేక విద్యాభారతి పాఠశాల విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శన వేడుకలకు హాజరైన అధికారులు, ప్రజలు, విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థులు సమన్వయంతో చేసిన నృత్య ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. చిన్నారుల ప్రతిభను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల అద్భుత ప్రదర్శనను గుర్తించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా వివేక విద్యాభారతి పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ప్రశంసా పత్రం, అవార్డును అందుకున్నారు. అనంతరం విద్యార్థులతో మంత్రి, అధికారులు, పాఠశాల ప్రతినిధులు కలిసి గ్రూప్ ఫోటో దిగారు.విద్యార్థుల ప్రతిభకు అభినందనలుఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమ్మద్, ఉపాధ్యాయులు, పీఈటీలు మాట్లాడుతూ జిల్లా స్థాయి స్వాతంత్ర్య వేడుకల్లో తమ పాఠశాల విద్యార్థులకు ప్రదర్శన చేసే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో, ఉత్సాహంతో నృత్య ప్రదర్శనను విజయవంతం చేయడం గర్వంగా ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం పాఠశాలకు, విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందన్నారు.విద్యతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి, క్రమశిక్షణ వంటి విలువలకు పాఠశాలలో ప్రాధాన్యం ఇస్తున్నామని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నిరంతరం ప్రోత్సహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.అనంతరం కలెక్టరేట్ వేడుకల్లో పాల్గొని అద్భుతమైన నృత్య ప్రదర్శనతో పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను వివేక విద్యాభారతి పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు."విద్యతో పాటు ప్రతిభకు ప్రోత్సాహం.. దేశభక్తితో కూడిన విలువలే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

## షాద్ నగర్ బుడోఖాన్ కరాటే విద్యార్థుల ప్రతిభ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

200 మంది విద్యార్థులకు బెల్ట్స్ ప్రధానం చేసిన మాస్టర్స్





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలోని రామకృష్ణ థియేటర్లో జరిగిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విద్యార్థులు తమ ప్రతిభని చాటి వివిధ కేటగిరిలో బెల్టులను సాధించడం జరిగింది. యాదవ్ భూలోకం కరాటే ఆధ్వర్యంలో నిర్వహించారు. కటాస్ కుమితే నాంచాక్ ఫిట్నెస్ వంటి పళ్ళు రకాలుగా విద్యార్థులను పరీక్షించడం జరిగింది. అనంతరం గ్రేడింగ్ టెస్ట్ లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేయడం జరిగింది. మామిడిపల్లి శంషాబాద్ మక్త మాదారం పరిగి షాద్నగర్ కు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు గ్రేడింగ్ టెస్ట్ లో పాల్గొనడం జరిగింది. యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ సీనియర్ కరాటే మాస్టర్ నరేందర్ నాయక్ మాస్టర్ గోపి మాస్టర్ ఉత్తేజ్ మాస్టర్ పీరు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేపై కాదు.... రాజ్యాంగంపై దాడి - హల్ద్వానీ ఘటనపై కాంగ్రెస్ అభిమానుల తీవ్ర ఆగ్రహం.

- కుల వివక్ష, మత రాజకీయాలకు ఇది నిలువెత్తు నిదర్శనం.
- వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కె. గోపాల్.



లోకల్ గైడ్/ తాండూర్: ఇది ఖర్గేకు జరిగిన అవమానం (దాడి) కాదు, రాజ్యాంగ స్ఫూర్తి పైన జరిగిన దాడి(అవమానం) అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది కే .గోపాల్ ఆరోపించారు.గత శనివారం ఉత్తరాఖండ్లోని హల్ద్వానీలో ఉన్న రాష్ట్రీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ 'విజయ్ శంఖనాద్' ర్యాలీని నిర్వహించింది. ఈ సభకు ఖర్గే హాజరై ప్రసంగించారు. ఈ సభ జరిగిన రెండు రోజుల తర్వాత (ఆగస్టు 10న) 'శ్రీరామ్ సేన' అనే సంస్థ ఆ మైదానంలో శుద్ధీకరణ' పేరుతో హవనం (హోమం) నిర్వహించిన విషయం విధితమే. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటన ఒక వ్యక్తిని అవమానించడమే కాకుండా, భారత రాజ్యాంగం నిర్దేశించిన సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి విలువలను అవమానించే చర్యగా కాంగ్రెస్ పార్టీ అభివర్ణించింది. ఈ అంశంపై ఆదివారం న్యాయవాది గోపాల్ మాట్లాడుతూ....రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన గౌరవం, హక్కులు కల్పిస్తుందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఒక నాయకుడు పాల్గొన్న సభా వేదికను 'శుద్ధి' చేయడం వంటి చర్యలు సమాజంలో కుల వివక్షకు సంబంధించిన భావజాలాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన విమర్శించారు. ముఖ్యంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాలకు పూలమాలలు వేయడం మాత్రమే కాకుండా, ఆయన రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో గౌరవించాలని గోపాల్ అన్నారు. అంబేద్కర్‌ను మాటల్లో ప్రశంసిస్తూ, రాజ్యాంగం కల్పించిన సమానత్వ విలువలకు విరుద్ధంగా వ్యవహరించడం బిజెపి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం మతం, కులం పేరుతో రాజకీయ విభజనలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల నిరుద్యోగం, రైతుల సమస్యలు, ధరల పెరుగుదల వంటి ప్రజల అసలు సమస్యలు పక్కకు వెళ్లిపోతున్నాయని విమర్శించారు. ప్రజల మధ్య విభజనలకు బదులు సామాజిక సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.దేశం అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే నడుస్తుంది.భారతదేశం మనుస్మృతి ఆధారంగా కాకుండా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఆధారంగా నడుస్తుందని గోపాల్ పేర్కొన్నారు. రాజ్యాంగ గౌరవాన్ని కాపాడటం ప్రతి ప్రజాస్వామ్యవాది బాధ్యత అని, కుల వివక్షకు తావిచ్చే ఎలాంటి చర్యనైనా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.చివరగా "జై భీమ్ -- జై కాంగ్రెస్ -- జై హింద్" అంటూ ఆయన పిలుపునిచ్చారు.

## చపాతి అడిగినందుకు విద్యార్థికి వాతలు?

- సీనియర్ల వేధింపులపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన.
- ప్రిన్సిపల్, వార్డెన్ తీరుపై మండిపడ్డ పేరెంట్స్.
- తాండూరు టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ హాస్టల్‌లో ఘటన.




లోకల్ గైడ్/తాండూరు:వికారాబాద్ జిల్లా,తాండూరు పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ హాస్టల్‌లో ఓ విద్యార్థి అదనంగా చపాతి అడిగినందుకు తోటి విద్యార్థులు వాతలు పెట్టిన ఘటన ఆదివారం తీవ్ర కలకలం రేపింది.ఇందుకు సంబంధించి విద్యార్థి తల్లిదండ్రులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి...అదనంగా చపాతీ అడిగినందుకు 8వ తరగతి విద్యార్థి సాయి బాలాజీని సీనియర్ విద్యార్థులు లోకేష్, మణికంఠ వేధించారని, చపాతీ పెంచుతో కొట్టినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.తమ పిల్లలకు హాస్టల్‌లో సీనియర్ విద్యార్థుల నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు జూనియర్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. చిన్నపాటి విషయాలకే సీనియర్లు జూనియర్లపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండావిద్యార్థుల చేత వంటావార్పుహాస్టల్‌లో భోజనానికి సంబంధించిన సమస్యలు కూడా విద్యార్థుల్లో అసంతృప్తికి కారణమవుతున్నాయని తెలుస్తోంది. దీంతో హాస్టల్‌లో భోజన నిర్వహణ, విద్యార్థుల భద్రత, పర్యవేక్షణపై పలు రకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది ఇలా ఉంటేప్రిన్సిపల్, వార్డెన్ పనితీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్టల్‌లో విద్యార్థుల మధ్య జరుగుతున్న వ్యవహారాలను పర్యవేక్షించాల్సిన అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సీనియర్ల వేధింపులను అరికట్టడంతో పాటు జూనియర్ విద్యార్థులకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా హాస్టల్‌లో విద్యార్థుల భద్రతకు సంబంధించి ప్రిన్సిపల్, వార్డెన్ వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, ఘటనకు బాధ్యులైన వారిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శివసాగర్ పాఠశాలలో స్వాతంత్ర్య సంబరాలు. - ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు, ఉపన్యాసాలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కరస్పాండెంట్ అగ్గనూర్ కిరణ్



లోకల్ గైడ్ తాండూర్: తాండూరు పట్టణంలోని శివసాగర్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అగ్గనూర్ కిరణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలపై నృత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరిస్తూ చేసిన ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ అగ్గనూర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, నైతిక విలువలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్, అధ్యక్షులు పటేల్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి భావనను పెంపొందించేందుకు పాఠశాల స్థాయి నుంచే స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను, వారి త్యాగాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెవిసిఎస్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

- ఆజాదీ కీ అమర్ గాథా" ప్రదర్శనతో ఆకట్టుకున్న విద్యార్థులు.
- ప్రతి ఒక్క విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



తాండూర్. కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, ఉత్సాహంతో శనివారం ఘనంగా నిర్వహించారు. హెడ్‌మాస్టర్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్, డైరెక్టర్లు మల్లేశం, వెంకటేశం, సతీష్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ క్రమంలో విద్యార్థుల మార్చ్‌పాస్ట్, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన "ఆజాదీ కీ అమర్ గాథా -- 1857 నుంచి 1947 వరకు" చారిత్రక నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని విద్యార్థులు తమ నటన ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారు.తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోనూ ఈ ప్రదర్శనను నిర్వహించగా, ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్,పలువురు హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ మేరకు,జూనియర్ కేజీ చిన్నారి రాష్ట్రాలు--రాజధానులను చెప్పడంతో పాటు శ్లోకాలు వినిపించి ఆకట్టుకోగా, 5వ తరగతి విద్యార్థుల దేశభక్తి గీతం, 3వ తరగతి విద్యార్థుల ప్రసంగాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగఫలమే నేడు మనం స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నామన్నారు. విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ఐక్యత, క్రమశిక్షణ, దేశభక్తితో దేశాభివృద్ధికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో ఎమ్మెల్యే ... --- పామ్ అయిల్ తోట సాగు కోసం భూమి పరిశీలన.

--- గో సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ద





వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 16 : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం తన కుమారుడు నవనీత్ రెడ్డి తో కలసి స్వంత వ్యవసాయ పోలంలో తోటల, పంటల సాగును పరిశీలించారు. తన వ్యవసాయ క్షేత్రం మొత్తం తిరిగి సాగు చేసిన పంటలను చూశారు. ప్రధానంగా పామ్ ఆయిల్ తోట సాగు చేయుటకు చర్చించారు. ఆయన ఓవైపు సమర్థవంతమైన ప్రజా పాలన చేస్తూనే,మరో వైపు వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి సారించారు.సాగుకు అనుకూలమైన పరిస్థితులు, తోట ఏర్పాటుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిబ్బందితో చర్చించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ రైతులకు ఆదాయం పెంచే పామ్ ఆయిల్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం మామిడి చెట్ల ఎదుగుదల, ప్రస్తుతం తోట పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే చెట్లకు అవసరమైన ఎరువుల వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.మామిడి దిగుబడి ఆశించిన స్థాయిలో రావాలంటే సరైన సమయంలో అవసరమైన పోషకాలను అందించడంతో పాటు, తెగుళ్ళు, పురుగుల నివారణకు ముందస్తు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. తోటలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, చెట్ల ఆరోగ్య పరిస్థితిని గమనించాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఎంతో ప్రేమగా చూసుకునే ఆవుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వాటి ఆరోగ్యం, సంరక్షణకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని, ఆవులకు ఆయన స్వయంగా అరటి పండ్లు తినిపించారు. ఆయన తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ఒక్క కిలోకు 3 బొమ్మలు పెడితే 5 కిలోలకు ఎన్ని బొమ్మలు పెట్టాలి

కాంగ్రెస్ నీచ రాజకీయాలు

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ



నారాయణపేట ఆగస్టు 16:ప్రజలకు ఇచ్చే రేషన్ కార్డులపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నీచ రాజకీయా లు చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టక పోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం సొమ్మొకడిది సోకొక్కడిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రజలకు రేషన్ ద్వారా ఒక్క కిలో బియ్యం మాత్రమే ఇస్తున్నదని అన్నారు.కానీ ఒక్క కిలో బియ్యం ఇస్తూ రేషన్ కార్డులపై సి ఎం, డిప్యూటీ సీఎం,మంత్రి ముగ్గురి పోటోలు ముద్రించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం కుటుం బంలో ప్రతి ఒక్కరికి 5 కిలోల బియ్యం ఇస్తుందని అన్నారు.అయినా రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టకుండా అంతా తామే చేస్తున్నా మని నిచరానకీయాలు చేస్తున్నదని అన్నారు.కానీ ప్రజలు చైతన్యవంతులు అయ్యారని ఎవరు ఏమి చేస్తున్నారో గుర్తిస్తున్నారని సరైన సమయం లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చ రించారు.

## అప్రమత్తతో సైబర్ నేరాలను అడ్డుకోగలం

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఆగస్టు 16:అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోవాలని జిల్లా ఎస్పీ వినీత్ కుమార్ అన్నారు.ప్రస్తుత సమా జంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో ఆయన ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తత తోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియా లలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోస గాళ్ల చేత మోసపోయి నట్లయితే వెంటనే గోల్డెన్ హవర్ లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబ ర్ క్రైమ్ నేరస్తులు వినియో గిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సై ట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యం గా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వె స్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కొండా చరణ్ ప్రాణాలను బలి పెడుతుంది



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండలంలోని శ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ భూముల పరిరక్షణ కోసం మహా రుద్రసేన వ్యవస్థాపకులు కొండా చరణ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఐదో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు, భద్రాచలం సీనియర్ అడ్వకేట్లు సాధనపల్లి సతీష్, సిహెచ్ శివ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, కొండా చరణ్ ఆరోగ్య పరిస్థితిపై బాధ్యతగా వ్యవహరించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. కనీసం బ్లడ్ శాంపిల్ కూడా తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మతాలు ఏవైనా చట్టపరంగా ఆలయ భూములు, ప్రభుత్వ భూములను ఆక్రమించడం నేరమని వారు పేర్కొన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే ఆక్రమణల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవడానికి ఇంతకాలం ఎందుకు పట్టిందని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. చట్టాన్ని పరిరక్షించడం కోసం కొండా చరణ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఏ ఒక్క అధికారి కూడా ఆరా తీయకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యాన్ని స్పష్టం చేస్తోందన్నారు. చర్ల మండల అధికారుల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ఆలయ భూమిని ఆక్రమణదారుల నుంచి విడిపించడం స్థానిక అధికారులకు సాధ్యం కాని పరిస్థితి ఏర్పడిందని, వెంటనే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆలయ భూముల ఆక్రమణల విషయంలో నిర్లక్ష్యం వహించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులందరినీ కోర్టులో నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లోక్ రక్షక్ పార్టీ నాయకులు ఎస్.కె. జహూరుద్దీన్ భాష, మహిళా రక్షక్ సంఘ్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్. సుజాత, ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## విధుల నిర్లక్ష్యంపై
## అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్ : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

అంగన్వాడీ సేవల అమలులో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు

సూపర్వైజర్ నివేదిక ఆధారంగా చర్యలు



పెద్దపల్లి, ఆగస్టు 16:(లోకల్ గైడ్ )ఓదెల-అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్గా పనిచేస్తున్న జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో నిర్లక్ష్యం తదితర ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు. అంగన్వాడీ టీచర్గా పనిచేస్తున్న జె. ప్రమీల విధుల నిర్వహణకు సంబంధించి పలు ఆరోపణలు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందించాల్సిన సేవల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు, ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు.ఆరోపణల తీవ్రత, లబ్ధిదారుల ప్రయోజనాలు, అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, విషయం పూర్తిగా పరిశీలించబడే వరకు జె. ప్రమీలను అంగన్వాడీ సేవల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సస్పెన్షన్ కాలంలో ఓదెల-××అంగన్వాడీ కేంద్రం సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత సూపర్వైజర్ అందుబాటులో ఉన్న అంగన్వాడీ టీచర్కు కేంద్రం పూర్తి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. సీడీపీవో, సంబంధిత సూపర్వైజర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, గుడ్లు, ఇతర సంక్షేమ సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడీ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు.

## అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్..
## రైతులకు డ్రోన్ టెక్నాలజీని చేరువ చేస్తాం

-ఎకరాకు రూ.400కే పంట మందుల పిచికారీ: యూనియన్ తీర్మానం

పెద్దపల్లి , ఆగస్టు 16: (లోకల్ గైడ్ )డ్రోన్ జిల్లా యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్ బాధ్యతలు స్వీకరించారు. రైతులు, డ్రోన్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారంతో పాటు ఆధునిక డ్రోన్ టెక్నాలజీని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ ప్రకటించింది. స్థానికంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్, ఉపాధ్యక్షుడిగా సబ్బని సందీప్, క్యాషియర్గా చుంచు ప్రేమ్ కుమార్ ఎన్నికయ్యారు.కో-ఆర్డినేటర్లుగా చుంచు పెద్దిరాజ్, శ్రవణ్ కుమార్, అగోలాపు వేణు, పొన్నం హరీష్, గట్టు ప్రశాంత్, దికొండ కమురయ్య, మల్లెతుల సంతోష్, మారేటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధ్యక్షుడు అగ్గి శ్రవణ్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్రోన్ల ద్వారా పంటలకు మందులు పిచికారీ చేయడంతో పాటు పంటల పరిస్థితిని సులభంగా పర్యవేక్షించవచ్చని తెలిపారు. దీనివల్ల సమయం, కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంటల సంరక్షణ మెరుగుపడి దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు డ్రోన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఎకరాకు రూ.400 చొప్పున పంట మందుల పిచికారీ చేయాలని యూనియన్ సమావేశంలో తీర్మానించినట్లు అగ్గి శ్రవణ్ తెలిపారు. ఇకపై యూనియన్ సభ్యులు ఈ నిర్ణయించిన ధరలకే డ్రోన్ పిచికారీ సేవలు అందించాలని సూచించారు. వ్యవసాయ రంగంతో పాటు రోడ్లు, ఇతర మౌలిక వసతుల పర్యవేక్షణలోనూ డ్రోన్ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక అవకాశాలపై మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు.డ్రోన్ ఆపరేటర్లు సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని అగ్గి శ్రవణ్ హామీ ఇచ్చారు. సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ యూనియన్ను మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతామని నూతన కమిటీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో డ్రోన్ జిల్లా యూనియన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేనిది

పేద విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరం :

వనవాసీ ప్రాంత మహిళా సహప్రముఖ్ ఆశాలత



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :ఆదివాసీ విద్యార్థుల చదువులను ప్రోత్సహించేందుకు ముందుకు వస్తున్న దాతల సహకారం మరువలేనిదని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. మండల కేంద్రానికి చెందిన బుక్స్టాల్ యజమాని స్వర్గీయ చిల్లంచర్ల విశ్వేశ్వరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి అనంతలక్ష్మి, కుమారులు కోటేశ్వరరావు, వెంకటసాయి, కుమార్తె కటకం విజయలక్ష్మి చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయానికి రెండు క్వింటాళ్ల బియ్యం, విద్యార్థులకు భోజనం, పండ్లను వితరణగా అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆశాలత మాట్లాడారు. ఆదివాసీ విద్యార్థుల ఉన్నతికి దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని పేర్కొన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ ఆదివాసీలకు విద్య, వైద్యం అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో, కనీస మౌలిక సదుపాయాలు లేని గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు చదువులతో పాటు ఆటపాటల్లోనూ ముందుండటం హర్షణీయమన్నారు. శుభ, అశుభ కార్యక్రమాలు, జన్మదిన వేడుకల సందర్భంగా ఆడంబరాలకు వెళ్లి డబ్బును వృథా చేయకుండా ఆదివాసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి అందించడం శుభపరిణామమని అన్నారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాలత ఆకాంక్షించారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, సాగర్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, తోలెం రామకృష్ణ, పూజారి కాంకేర్ మాజీ సర్పంచ్ మజ్జ శోభారాణి, శబరి బాలికా నిలయ కార్యదర్శి బందా స్వరూపరాణి, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలంలో ఘనంగా
## అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలు



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :చర్ల మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలను 63వ బూత్ నంబర్ ఉప్పరగూడెం, మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు నూప రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాల్లో అటల్ బిహారీ వాజపేయి అజాతశత్రువుగా, మహోన్నత నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రధానమంత్రిగా దేశాభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. పోఖ్రాన్ అణుపరీక్షల ద్వారా భారత సార్వభౌమాధికారాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేతగా వాజపేయి చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. వాజపేయి ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని నూప రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బి. సందీప్, కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాస్ చారి, విశ్వనాథ్, యువ మోర్చా నాయకులు పి. వినయ్, బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన పి. సౌజన్య, మచ్చ వేణు, కల్లూరి సిద్ధార్థ, సంపత్ తదితరులు, వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గౌరారం అంబేద్కర్ యువజన సంఘానికి నూతన కమిటీ

అధ్యక్షుడిగా వెంకటాపురం శివ, ఉపాధ్యక్షుడిగా గోరటి రమేష్ ఎన్నిక



లోకల్ గైడ్, ఆమనగల్లు ఆగస్టు 16. రంగారెడ్డి జిల్లాఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గౌరారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. మాజీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా వెంకటాపురం శివ, ఉపాధ్యక్షుడిగా గోరటి రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా శెట్టిపల్లి వీరేష్, గోరటి మహేష్, కార్యదర్శులుగా గోరటి హరికృష్ణ, శెట్టిపల్లి శ్రీశైలం, గోరటి మహేష్ బాధ్యతలు చేపట్టారు.అలాగే కోశాధికారులుగా కలకొండ శ్రీను, పల్లెటి శ్రవణ్, కలకొండ శివ ఎన్నిక కాగా, సలహాదారులుగా కలకొండ వెంకటయ్య, కృష్ణయ్య, గోరటి యాదయ్య, కలకొండ రాజు, కుమార్లను ఎంపిక చేశారు. సంఘం ఇన్చార్జిగా గోరటి శివను నియమించారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషినూతనంగా ఎన్నికైన సందర్భంగా సంఘం అధ్యక్షుడు వెంకటాపురం శివ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, అభ్యున్నతి మార్గంలో యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను సాధించే దిశగా ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.గ్రామంలోని యువతను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, యువత సంక్షేమం కోసం అందరి సహకారంతో పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.గౌరారం గ్రామ అంబేద్కర్ యువజన సంఘానికి నూతన కార్యవర్గం ఏర్పాటుకావడంతో గ్రామస్తులు, యువత హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## కొందుర్గ్ మండలములోని
## అయోధ్యపుర్ తండాలో ఇందిరమ్మఇళ్ల ప్రారంభోత్సవం..

పేదవారి సొంతింటి స్వప్నం సాకారమైన వేళ....

కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ 16 కొందుర్గ్...కొందుర్గ్ మండలంలోని అయోధ్యపుర్ తండా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన వారి గృహ ప్రవేశ కార్యక్రమం



చాలా ఆర్భాటంగా జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులైన జేర్పుల స్వప్న శ్రీను దంపతులు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ మహోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగిందిఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొందుర్గ్ మండల అధ్యక్షులు కొగురి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మరి అలాగే గ్రామాలలో నిరుపేదలైన ఇల్లు లేని ప్రతిఒక్కరికి రాజకీయ పార్టీలకు అతీతంగా ఇళ్లు మంజూరి చేస్తుంది మన ప్రజా ప్రభుత్వం అని ఆయన అన్నారు అనంతరం నూతన గృహంలో పూజా కార్యక్రమశీ నిర్వహించి, లబ్ధిదారులైన జెర్పుల స్వప్న శ్రీను దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి,సర్పంచ్ గోపాల్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,శ్రీరంగపూర్ సర్పంచు రమేష్,చిన్న ఎల్కిచర్ల సర్పంచ్ రాజుకుమార్ ,పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు ,గణేష్,లింబ్య,నర్సింలు నాయక్,సత్య నాయక్ కళ్యాణ్ రెడ్డి దర్శన్ శ్రీను,ఆకాష్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ యువతకు
## ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా ఉచిత పోలీస్ శిక్షణ

కల్వకుర్తిలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్ ప్రారంభం

సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 16:గ్రామీణ ప్రాంత యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలిచి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్ను ప్రారంభించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎంఆర్ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత కృష్ణవేణి జూనియర్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జీవితంలో ప్రభుత్వ ఉద్యోగం ఎంతో కీలకమైనదని అన్నారు. ఉద్యోగం కేవలం నెలవారీ జీతానికి పరిమితం కాదని, యువత జీవితానికి స్థిరత్వం, కుటుంబానికి ఆర్థిక భరోసా, తల్లిదండ్రులకు గౌరవం కల్పించే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ తదితర పోస్టుల భర్తీకి ప్రభుత్వం అవకాశం కల్పించడం పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న గ్రామీణ యువతకు మంచి అవకాశమని తెలిపారు."అవకాశం వచ్చిన తర్వాత సిద్ధం కావడం కాదు.. అవకాశం రాకముందే సిద్ధంగా ఉండాలి" అనే లక్ష్యంతోనే ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాఘవేందర్రెడ్డి అన్నారు. యువత సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుతూ, రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఆరు మండలాల్లో తొలి బ్యాచ్ విజయవంతంకల్వకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇప్పటికే ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ మొదటి బ్యాచ్ను విజయవంతంగా పూర్తి చేశామని రాఘవేందర్రెడ్డి తెలిపారు. తొలి బ్యాచ్ ద్వారా గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ, పరీక్షల ద్వారా నిరంతర ప్రాక్టీస్, నిపుణుల మార్గదర్శకత్వం అందించామని చెప్పారు. విద్యార్థుల నుంచి వచ్చిన స్పందన, తొలి బ్యాచ్ అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరింత మెరుగైన ప్రణాళికతో కల్వకుర్తిలో రెండో బ్యాచ్ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న ప్రతి యువకుడికి సమాన అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని అన్నారు. ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారి ఏ ఒక్క విద్యార్థి కూడా తన ఉద్యోగ కలను వదులుకోకూడదనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు.పోలీస్ ఉద్యోగాల శిక్షణతో పాటు యువతకు



నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు, శిక్షణ, మార్గదర్శకత్వం అందించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ లక్ష్యమని చెప్పారు."మీ కలను మీరు నమ్మండి.. మీ సామర్థ్యాన్ని మీరు నిరూపించుకోండి.. మీ విజయానికి అవసరమైన సహకారం అందించేందుకు ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఉచిత శిక్షణపై విద్యార్థుల హర్షంఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రైవేట్ కోచింగ్ కేంద్రాల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి లేకుండా పూర్తిగా ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందిస్తున్నందుకు సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కోసం ఇలాంటి మంచి అవకాశం కల్పించడం ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందని చెప్పారు. తమపై నమ్మకం ఉంచి ఉద్యోగ కలలను సాకారం చేసుకునే దిశగా అండగా నిలుస్తున్న రాఘవేందర్రెడ్డికి ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోజిరెడ్డి, అధ్యాపకులు మోహన్లాల్, ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్బాబా, గణేష్, శేఖర్, శ్రీపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భైర్ఖాన్ పల్లి లక్ష్మీనరసింహస్వామి
## దేవాలయానికి భారీ విరాళం

గోరింటా నరసింహా శర్మ లక్ష రూపాయల విరాళం

గుడి అభివృద్ధికి అందరూ సహకరించాలి నరసింహా శర్మ



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం భైర్ఖన్ పల్లి గ్రామ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు గోరింటా నరసింహ శర్మ లక్ష రూపాయల విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు తన వంతు సహకారం ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గోరింటా నరసింహ శర్మను అభినందించి ఆలయ అభివృద్ధికి భక్తులు దాతలు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో భైర్ఖన్ పల్లి గ్రామ నాయకులు సర్పంచ్ లు మాజీ సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్. తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల కార్యాలయంలో పి ఓ బి జాబితాల పరిశీలన.

రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి

లోపరహిత జాబితా సిద్ధం చేయాలి -- అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రెవిన్యూ రికార్డులను పరిశీలించి లోరహిత జాబితాను సిద్ధం చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి సమీక్షా సమావేశం నేపథ్యంలో చేవెళ్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.చంద్రా రెడ్డి ఆదివారం నిషేధిత ఆస్తుల (పి ఓ బి ) జాబితాపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధి లోని పాత పి ఓ బి జాబితా సవరించిన పి ఓ బి జాబితాను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల వారీగా జాబితాల్లో ఉన్న వివరాలను సంబంధిత రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి, ప్రతి ఆస్తికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.పి ఓ బి జాబితాలో ఎలాంటి పొరపాట్లు, అనవసరమైన చేర్పులు లేదా అర్హత లేని ఆస్తుల వివరాలు ఉండకుండా రికార్డుల ఆధారంగా పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని సూచించారు. కేవలం కార్యాలయ రికార్డుల పరిశీలనకే పరిమితం కాకుండా, అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన అనంతరం తుది జాబితాను రూపొందించాలని స్పష్టం చేశారు.పాత జాబితా, సవరించిన జాబితా మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, సంబంధిత దస్తావేజులు, రిజిస్టర్లు, రెవెన్యూ రికార్డులు మరియు ఇతర ఆధారాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఎంట్రీకి సంబంధించి సరైన ఆధారాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ భూములు, నిషేధిత ఆస్తులు మరియు ఇతర సంబంధిత భూముల వివరాల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, తుది పి ఓ బి జాబితా వాస్తవాలు, పకడ్బందీ రికార్డు పరిశీలన, క్షేత్రస్థాయి ధృవీకరణ ఆధారంగా లోపరహితంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.అనంతరం సంబంధిత రెవెన్యూ అధికారులతో జాబితా తయారీ పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేసి తుది లోపరహిత పి ఓ బి జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో చేవెళ్ళ ఆర్డీఓ పార్థసింహ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని
## కలిసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 16 లోకల్ గైడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం కామారెడ్డి జిల్లా బిచ్కుందకు విచ్చేశారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు బిచ్కుందకు చేరుకున్న ముఖ్యమంత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా చర్చించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ విలువలకు నిలువుటద్దం...
## దేశ అభివృద్ధికి పునాదులు వేసిన వాజ్ పేయి

బిజెపి రాష్ట్ర నేత రతంగ్ పాండురెడ్డి



నారాయణపేట ఆగస్టు 16: రాజకీయ విలువలకు నిలువుటద్దంగా నిలిచి భారత దేశ అభివృద్ధికి బాటలు వేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి సేవలు చిరస్మరణీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు.వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని కావలసిన వాజ్ పేయి ఒక్క ఓటుతో రాజకీయాలకు విలువ ఇస్తూ ప్రధాని పదవిని తృణప్రాయంగా వదులుకున్న వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచి పోయారని అన్నారు.తరువాత పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చి ప్రధానిగా ఎన్నికై దేశ అభివృద్ధికి పునాదులు వేశారని అన్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రజల అవసరాల కోసం ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉండాలని గ్రామీణ సడక్ యోజన తీసుకువచ్చి నేడు ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించారని,అలాగే పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా ఉండాలనే ఉద్దేశంతో అంత్యోదయ అన్న యోజన పథకం తీసుకువచ్చి దారిద్ర రేఖకు దిగువ ఉన్న ప్రజల ఆకలి తీర్చారన్నారు.ముఖ్యంగా రహదారుల సౌకర్యం ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అందుకోసం స్వర్ణ చతుర్భుజి జాతీయ రహదారులకు శ్రీకారం చుట్టారని అన్నారు.ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వాజ్ పేయి చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.ఆపతకాలను ప్రస్తుత ప్రధాని కొనసాగిస్తూ దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,మైనార్టీ మోచ్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,కౌన్సిలర్ ప్రభాకర్, మిర్చివెంకటయ్య,జి.ఆర్ .రెడ్డి,వడ్డేదత్తు,సూర్యకాంత్,సాదిక్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రాంరెడ్డి



# గురుకులంలో 'రక్షణ' ఎక్కడ? విద్యార్థులపై దాడి

మద్యం మత్తులో సీనియర్ల వీరంగం.. అధికారుల నిర్లక్ష్యంపై పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, జీవీఎస్ ఆగ్రహం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. సుమారు 15 మంది పదో తరగతి విద్యార్థులపై మద్యం మత్తులో సీనియర్లు దాడికి పాల్పడిన ఘటనను పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, జీవీఎస్ విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. విద్యార్థులపై సీనియర్ల వేధింపులు, దాడులు తాళలేక భయంతో పదో తరగతి విద్యార్థులు రాత్రంతా సమీపంలోని అడవిలో తలదాచుకోవాల్సి రావడం పాఠశాలలో భద్రతా పరిస్థితులను ప్రశ్నార్థకం చేస్తోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు రక్షణ కల్పించాల్సిన గురుకుల యాజమాన్యం తగిన పర్యవేక్షణ చేపట్టకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు జి. మస్తాన్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్, జీవీఎస్ విద్యార్థి సంఘం నాయకుడు బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. గురుకులంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వార్డెన్, ప్రిన్సిపాల్‌పై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఘటనను నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, జీవీఎస్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. దాడికి బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దాడికి గురై తీవ్ర భయాందోళనకు గురైన పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక వైద్యం అందించడంతో పాటు మానసిక ధైర్యం కల్పించేందుకు కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. గురుకులంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి పూర్తి స్థాయి భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రతపై స్పష్టమైన హామీ ఇచ్చి, దాడికి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు



కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత మరింత పెరుగుతుందని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ సౌకర్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, సాంకేతికతను వినియోగిస్తూ వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్, కొత్తగూడెం మేయర్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మాతృ శిశు ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ త్రివేణికి ఉత్తమ వైద్యురాలి పురస్కారం



గజ్వేల్ ఆగస్ట్ 16(లోకల్ గైడ్):గజ్వేల్ మాతృ శిశు ప్రభుత్వ ఆస్పత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ త్రివేణికి ఉత్తమ వైద్యురాలి పురస్కారం లభించింది. ఆగస్టు 15న నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరమాళ్ ఐపీఎస్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు.గజ్వేల్ మాతృ శిశు ఆస్పత్రిలో ప్రతి నెల సుమారు 350 నుంచి 400 వరకు ప్రసవాలు నిర్వహిస్తూ వైద్యులు విశిష్ట సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం డాక్టర్ త్రివేణి గైనకాలజీ విభాగం హెచ్ఓడీగా బాధ్యతలు నిర్వహిస్తూ మాతృ, శిశు ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు.వైద్య రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం డాక్టర్ త్రివేణిని ఉత్తమ వైద్యురాలిగా ఎంపిక చేసి పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది, సహచర వైద్యులు డాక్టర్ త్రివేణికి అభినందనలు తెలిపారు.

# స్నేహితుడి మరణంతో 30 ఏళ్ల తర్వాత కలిసిన బాల్యమిత్రులు

మిత్రుడిని కోల్పోయిన బాధలోనూ.. మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న ఆనందం



మణుగూరు, కరకగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు, కరకగూడెం ఆశ్రమ పాఠశాలలో చదివిన చందా హనుమంతరావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన 1996 బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు సుమారు 30 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకున్నారు. ఉద్యోగరీత్యా భద్రాచలం మొబైల్ కోర్టులో న్యాయవాదిగా సేవలందించిన హనుమంతరావు మృతి విషయం తెలుసుకున్న ఆయన బాల్యమిత్రులు దశదినకర్మల కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మిత్రుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చాలా ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో మిత్రుల మధ్య ఆనందం వెల్లివిరిసింది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. అయితే తమ ప్రియమైన మిత్రుడు ఇక లేరనే విషయం వారిని తీవ్రంగా కలచివేసింది. మిత్రుడిని కోల్పోయిన విషాదంలోనూ మూడు దశాబ్దాల తర్వాత అందరూ ఒకచోట కలుసుకోవడం వారికి కొంత ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా బాల్యమిత్రులు చందా హనుమంతరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హనుమంతరావు భార్యకు భరోసా ఇచ్చారు. బాల్యస్నేహం కాలంతో పాటు దూరమైనా.. మనసుల మధ్య అనుబంధం మాత్రం ఎప్పటికీ చెక్కుచెదరదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు తోలెం శ్రీనివాసరావు, సత్యనారాయణ, లక్ష్మణ్, గాంధీ, వసంతరావు, ఉస్మాన్ రావు, కృష్ణ, రాంబాబు, వెంకటరమణ, సాంబశివరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# 300 మందికి అన్నప్రసాద వితరణ.. సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న చేయూత వెల్ఫేర్ అసోసియేషన్

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద నిరంతర అన్నదానం

ప్రతి వారం పెరుగుతున్న అన్నప్రసాదం కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య

సేవ చేసే అవకాశం కల్పించినందుకు పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నానన్న చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు కే. సుధారాణి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 16 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదనే భావనతో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతోంది. బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఆదివారం కూడా సుమారు 300 మందికి పైగా అన్నప్రసాదాన్ని అందించారు. క్యాన్సర్ చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, నిరుపేద కుటుంబాలకు ఈ అన్నదానం ఎంతో చేయూతగా నిలుస్తోంది.చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు కే. సుధారాణిఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రతి వారం అన్నప్రసాదం కోసం వచ్చే వారి సంఖ్య సుమారు వందమందికిపైగాపెరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఎంతమందికి సరిపడా భోజనం సిద్ధం చేసినా, ఇంకా మరికొంతమంది అన్నప్రసాదం కోసంఎదురుచూస్తుండటం సేవా కార్యక్రమం అవసరాన్ని తెలియజేస్తోందని సుధారాణి పేర్కొన్నారు.పెరుగుతున్న సేవా బాధ్యతఅన్నదాన కార్యక్రమం అనంతరం సుధారాణి మాట్లాడుతూ.. క్యాన్సర్ ఆసుపత్రి వద్దకు వచ్చే అనేక కుటుంబాలు ఆర్థికంగా,మానసికంగాఇబ్బందులుఎదుర్కొంటున్నాయని తెలిపారు. చికిత్స కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగుల వెంట కుటుంబ సభ్యులు ఉండటంతో వారికి భోజనం కూడాఒకసమస్యగామారుతోందన్నారు. అలాంటి వారికి కనీసం ఒక పూట కడుపునిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు.ప్రతి వారం అన్నప్రసాదం స్వీకరించే వారి సంఖ్య పెరుగుతుండటం ఒకవైపు బాధ్యతను పెంచుతున్నప్పటికీ, మరోవైపు మరింత సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగిస్తోందన్నారు. కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు, స్వచ్ఛంద కార్యకర్తలందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.నా చేతులతో భోజనం పెట్టే అవకాశం దక్కడం అదృష్టం'300 మందికిపైగా తన చేతుల మీదుగా అన్నప్రసాదం అందించే అవకాశం లభించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని సుధారాణితెలిపారు.సేవచేసేఅవకాశంకల్పించినందుకు భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపారు.సాయి తండ్రి ఆశీస్సులతో అందరూ బాగుండాలి. ఆ సేవలో నేనూ ఉండాలి. ఇంకా కనీసం మరో 50 మందికి నా చేతులతో వండి భోజనం పెట్టే ఆరోగ్యాన్ని నాకు ప్రసాదించాలని ప్రకృతిని,పరమాత్మనుమనస్ఫూర్తిగావేడుకుంటున్నాను. సేవ చేసే శక్తి ఉన్నంతకాలం మరింత మందికి అన్నం పెట్టాలన్నదే నా కోరిక" అని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు.సేవా కార్యక్రమాలకు మరింత విస్తరణఅన్నదానం కేవలం ఆకలి తీర్చడమే కాకుండా, కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు మానవత్వాన్ని చాటే గొప్ప సందేశమని సుధారాణి అన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో అవసరమైన వారికి నిరంతరంఅన్నప్రసాదం అందించేలా కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సేవా కార్యకర్తలు, దాతలు పాల్గొని అన్నప్రసాద వితరణలో తమ వంతు సహకారం అందించారు. క్యాన్సర్ బాధితులు, వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను ఆశీర్వదించారు. తమ కష్ట సమయంలో ఉచితంగా భోజనం అందించడం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందని పలువురు తెలిపారు

# భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా మేడారంలో అభివృద్ధి పనులు

సమ్మక్క--సారలమ్మ గద్దెలను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



మేడారం : లోకల్ గైడ్ న్యూస్ :ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని వనదేవతలు సమ్మక్క--సారలమ్మ తల్లుల గద్దెలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి దర్శించుకున్నారు. తొలుత తులాభారంలో వనదేవతలకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సీఎం ఆకాంక్షించారు. అనంతరం మేడారంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను సీఎం పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న మౌలిక వసతుల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మేడారంలో నూతన ఆర్ వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ ప్లాంట్ ద్వారా మేడారానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భక్తులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సీఎం సమీక్షించారు. మేడారం మహాజాతర ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రహదారులు, తాగునీరు, పారిశుధ్యం తదితర సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వనదేవతలు సమ్మక్క--సారలమ్మ తల్లుల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక సీరియల్ మర్డర్ల గుట్టురట్టు.. తల్లి, బాలుడు అరెస్ట్

బంగారం కోసం వరుస హత్యలు.. మరో నాలుగు మందిని టార్గెట్ చేసిన తల్లి-కొడుకు

వారం రోజుల్లోనే సీసీటీవీ ఫుటేజీతో హత్య కేసును ఛేదించిన సిద్దిపేట పోలీసులు



సిద్దిపేట, ఆగస్టు 16(లోకల్ గైడ్): దుబ్బాక మండలం రామక్కపేట గ్రామ శివారులో ఈ నెల 8న కలకలం రేపిన పాక్షికంగా కాలిపోయిన గుర్తుతెలియని మహిళ మృతదేహం కేసును సిద్దిపేట పోలీసులు ఛేదించారు. బంగారం కోసం అదే గ్రామానికి చెందిన తల్లి, బాలుడు కలిసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. మృతురాలిని భూంపల్లి గ్రామానికి చెందిన అతికం విజయ (45)గా గుర్తించారు.సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ఆదివారం కేసు వివరాలను వెల్లడించారు. నిందితురాలు చాకలి రజిత (38)ను అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, బాలుడిని జువైనల్ హోమ్‌కు పంపినట్లు తెలిపారు.పోలీసుల దర్యాప్తులో రజిత, బాలుడు కలిసి విజయను కిరాణా దుకాణంలోకి పిలిచి గొంతు పిసికి హత్య చేసినట్లు తేలింది. అనంతరం అదే రోజు రాత్రి మృతదేహాన్ని ంటూ శూపై రామక్కపేట శివారుకు తీసుకెళ్లి పెట్రోల్ పోసి కాల్చివేసినట్లు వెల్లడైంది. చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించినట్లు తెలిపారు.గతంలోనూ హత్య, దోపిడీ:దర్యాప్తులో ఈ తల్లి-కొడుకు గతంలో మరో హత్య, దోపిడీకి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. మే 28న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించే కుంట రేఖను హత్య చేసి అచ్చుమాయిపల్లి అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే 2025 జూన్‌లో భూంపల్లికి చెందిన అన్నపూర్ణ వాకింగ్‌కు వెళ్లిన సమయంలో ఆమె మెడలోని సుమారు 5 తులాల పుస్తెలతాడును దొంగిలించినట్లు విచారణలో తేలింది.మరో నలుగురు టార్గెట్:టీ పాయింట్లు, ఇతర ప్రాంతాల్లో ప్రజల కదలికలు, ఆస్తులు, వ్యక్తిగత గొడవలను గమనిస్తూ ఒంటరిగా ఉండే మహిళలను టార్గెట్ చేసుకునేవారని పోలీసులు తెలిపారు. ఇప్పటికే రెండు హత్యలకు పాల్పడినట్లు నిర్ధారణ కాగా, భూంపల్లి గ్రామానికి చెందిన మరో నలుగురిని హత్య చేసేందుకు టార్గెట్‌గా ఎంపిక చేసుకున్నట్లు విచారణలో వెల్లడైందని సీపీ తెలిపారు.రూ.10 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం:నిందితుల నుంచి 5.61 తులాల బంగారు ఆభరణాలు, 53 తులాల వెండి ఆభరణాలు, రూ.1.03 లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, బ్లూ కలర్ ంటూ శూ (ఙూ15ాజ1165) ను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.కేసును వారం రోజుల్లోనే ఛేదించిన పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ రష్మీ పెరుమాళ్ అభినందించారు. దుబ్బాక ఏసీపీ రవీందర్ రెడ్డి, సీఐ రాజేష్, ఎస్ఐ కీర్తిరాజు, భూంపల్లి ఎస్ఐ రాజశేఖర్, మీరుదొడ్డి ఎస్ఐ సతీష్, ఎస్ఐ సైఫ్ అలీతో పాటు సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దర్యాప్తులో పాల్గొన్నారు.ప్రజలు నిర్జన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు వెల్లడించవద్దని సీపీ సూచించారు. ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద బ్యాకప్‌తో కూడిన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సీసీటీవీ నిఘా పెరగడం ఈ కేసు ఛేదనకు ఉపయోగపడిందని పేర్కొన్నారు.

# గండిపేట తహసీల్దార్ కార్యాలయంలో అదనపు

కలెక్టర్ చంద్రా రెడ్డి ఆకస్మిక తనిఖీ

22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాపై సమీక్ష




గండిపేట , ఆగస్టు 16 (లోకల్ గైడ్ ): 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాపై రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆదివారం గండిపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన సమీక్ష పత్రాలు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా నిషేధిత ఆస్తుల జాబితా రూపొందించాలని అన్నారు. జిల్లాలోని 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితా పరిశీలనలో 22-ఏ జాబితాను సమగ్రంగా పరిశీలించారు. మండలంలోని గ్రామాల వారీగా ఉన్న 22-ఏ నిషేధిత ఆస్తుల వివరాలను పరిశీలించి, సంబంధిత రికార్డులు, దస్తావేజులు, ఇతర ఆధారాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జాబితాలోని ప్రతి ఆస్తికి సంబంధించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు.22-ఏ జాబితాలో చేర్చాల్సిన లేదా కొనసాగించాల్సిన ఆస్తుల విషయంలో కేవలం రికార్డుల ఆధారంగానే కాకుండా అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత భూముల వాస్తవ పరిస్థితి, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.గ్రామాల వారీగా నిషేధిత ఆస్తుల జాబితాను సిద్ధం చేసి, ప్రతి ఆస్తికి సంబంధించిన పత్రాలను సక్రమంగా పరిశీలించి, పూర్తి వివరాలతో నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు 22-ఏ పరిధిలోకి వచ్చే ఇతర ఆస్తుల విషయంలో నిబంధనల ప్రకారం ప్రత్యేక శ్రద్ధతో పరిశీలన జరపాలని తెలిపారు.22-ఏ నిషేధిత ఆస్తుల జాబితా విషయంలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన ఆస్తులు అనవసరంగా జాబితాలో చేరకుండా, నిబంధనల ప్రకారం నిషేధిత పరిధిలోకి వచ్చే ఆస్తులు జాబితాలో ఉండేలా పకడ్బందీగా పరిశీలన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గండిపేట తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో కారు చీకటికి కాలం చెల్లింది

గ్రామాలలో శాశ్వత వెలుగు రేకల సువర్ణ అధ్యయం మొదలయింది..

తిరుమల దేవునిపల్లిలో విద్యుత్ కష్టాలను దూరం చేసిన గ్రామ సర్పంచ్

పేదల పెన్నిధి గ్రామాల నవ నిర్మాణ కర్త ఎమ్మెల్యే శంకరన్న కు గ్రామస్థుల అభినందనలు..



లోకల్ గైడ్ న్యూస్ 16 కొందుర్గ్ కొందుర్గ్ మండలంలోని తంగెళ్ళపల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన తిరుమల దేవునిపల్లిలో చాలా రోజులుగా చినుకు పడితే చీకటిగా మారేది గ్రామంలో నాణ్యమైన గ్రామ ప్రజల అవసరాలకు సరిపడా విద్యుత్ అందేది కాదు ఆ గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకరన్న దృష్టికి లోఓల్టేజ్ విద్యుత్ సమస్యను తెలిపారు వర్షాకాలం పాముల బెడద అధికనగా ఉంటుందని మానవీయ కోణంలో ఆలోచించి వెంటనే స్పందించారు అక్కడి కక్కడే సంబంధిత విద్యుత్ అధికారులతో చర వానిలో మాట్లాడి ఆ గ్రామ ప్రజలకు వెంటనే అందగా నిలిచి సమస్యను దూరం చేయాలని అధికారులను ఆదేశించారు ఆయన మాటలను ఆలకించిన విద్యుత్ అధికారుకు నేడు గ్రామానికి చేరుకొని విద్యుత్ సమస్యను తెలుసుకొని అదనంగా మరీ మినీ ఓల్టేజ్ బుడీని బిగ్గించారుఅంతటితో సమస్యను సరిచేశారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందన గోవర్ధన్ గౌడ్ పీఏసీ డైరెక్టర్ వడ్ల నారాయణ చారి వార్డు మెంబెర్స్ పిట్టల నర్సింహులు రాజేందర్ రాపోలు వెంకటేష్ బ్యాగరి అనూష కుమార్ అడ్వకేట్ నర్సింగ్,హనుమంతు నర్సింహులు పల్లె కాంతు తదితరులు పాల్గొన్నారు.

# సినీ నిర్మాత బండ్ల గణేష్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ కూతురి వివాహానికి షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మండల అధ్యక్షుడు కుమార్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, కేకే కృష్ణ, లింగారెడ్డి గూడా ఉపసర్పంచ్ అశోక్, సీతారాం, నాని,వీర్లపల్లి సాజిత్, గుట్ట రాజు, కిట్టు, తీగాపూర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ఘనంగా 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' అధినేత వి. హరినాథ్ బాబు జన్మదిన వేడుకలు




ఖమ్మం ఆగస్టు 16: లోకల్ గైడ్:ఖమ్మం నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' అధినేత ప్రముఖ విద్యావేత్త వి. హరినాథ్ బాబు జన్మదిన వేడుకలు శనివారం మై డ్రీమ్ ప్రాజెక్ట్స్ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంస్థ డైరెక్టర్లు, మార్కెటింగ్ సిబ్బంది, ఏజెంట్లు భారీ సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.సిబ్బందికి కొండంత అండ -- హరినాథ్ బాబు మంచితనంతన వద్ద పనిచేసే ఉద్యోగులు, మార్కెటింగ్ టీమ్‌ను కేవలం సిబ్బందిగా కాకుండా సొంత కుటుంబ సభ్యులుగా భావించే హరినాథ్ బాబు గారు ఈ సందర్భంగా తన మార్కెట్ టీమ్‌కు పలు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఎటువంటి ఒడిదుడుకులు ఎదురైనా, మార్కెటింగ్ ఏజెంట్లు, డైరెక్టర్లకు 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' ఎల్లవేళలా అండదండలుగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రియల్ ఎస్టేట్ మందగమనంలో ఉన్నప్పటికీ, తమను ఎంతో ఆప్యాయంగా ఆదుకుంటూ ముందుకు నడిపిస్తున్న ఆయన ఉదారతపై ఏజెంట్లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.నమ్మకానికి మారుపేరుగా మై డ్రీమ్ ప్రాజెక్ట్స్పోటీ వాతావరణంలోనూ ఎన్నో ఏళ్లుగా అనేక సవాళ్లను ఎదుర్కొంటూ సంస్థను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న హరినాథ్ బాబు నాయకత్వాన్ని ప్రతిఒక్కరూ కొనియాడారు. ఖమ్మం జిల్లాలోనే 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' అంటే నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరుగా నిలిచిందని మార్కెటింగ్ టీమ్ సభ్యులు తమ సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమం అనంతరం వేడుకలకు విచ్చేసిన మార్కెటింగ్ సిబ్బంది, డైరెక్టర్లు అందరికీ సంస్థ తరపున పసందైన విందు భోజనాలను ఏర్పాటు చేశారు.

లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక



# సరస్వతి కాలనీలో విద్యుత్ తీగల ఏర్పాటు



నారాయణపేట ఆగస్టు 16: నారాయణపేట మున్సిపాలిటీలో 3వవార్డు సరస్వతీ కాలనీలో వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణ మ్మ చొరవతో ఆదివారం విద్యుత్ సౌకర్యం కోసం స్తంభాలకు విద్యుత్ తీగలు బిగించారు.దాంతో కాలనీ లో విద్యుత్ సమస్య పరిష్కారం అవుతుందని కాలని వాదులు ఆనందం వ్యక్తం చేశారు.లైన్ మెన్ భీమ్ పర్యవేక్షణ లో సరస్వ తి కాలనీ లో కరెంట్ పోల్స్ కు వైర్ లు బిగిస్తున్న విద్యు త్ శాఖ వారీ పనులను కాలనీ సంఘం అధ్యక్షులు లక్ష్మికాంత్, గౌరవ అధ్యక్షు లు, జి. వెంకట్రాంరెడ్డి పర్యవేక్షించారు.

# ఇసుక టిప్పర్ లతో ప్రయాణానికి ఇబ్బందులు



నారాయణపేట ఆగస్టు 16: మాగనూరు మండలంలో యదేచ్ఛగా ఇసుక టిప్పర్ లు నడుస్తుండడంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.మాగనూరు మండలం లో ని వడ్వాట్,అమ్మపల్లి, అడివి సత్యావర్, కొల్పూర్, మందిపల్లి గ్రామాల నుండి నిత్యం వందాలది మంది బస్సు లలో, ఆటో లో, కార్ లో టూ విల్లర్ బైక్ ల పైన ఈ రహదారి పై ప్రయాణం చేస్తూంటారు, ఈ అడివి సత్యవార పెద్ద వాగు లో రెండు ఇసుక రిచ్ ల ద్వారా ప్రతి రోజు వందలా ది ఇసుక టిప్పర్ లు వెళ్తుంటాయి, దింతో ప్రయాణికులు, పొలాలకు వెళ్లే రైతులు, మహిళా కూలీలు చాలా ఇబ్బందులు ఎదురు కుంటున్నారు.విచ్చల విడి గా టిప్పర్ లు తిరుగుతుం డడంతో రోడ్డు సైతం అధ్వాన్నంగా మారింది. దీనితో వాహన దారులు అవస్థలు పడుతున్నారు. రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయని ఆర్టీసీ బస్సు లు రేపటి నుండి బందు చేస్తామని చెబుతున్నా రన్నారు.బస్సులు బంద్ అయితేప్రజలకు,విద్యార్థులకు మరిన్ని ఇబ్బందులు తప్పవని వాపోతున్నా రు.కావున సంబంధిత అధికారులు స్పందించి తాగు చర్యలు తీసుకోవా లని ప్రయాణికులు కోరుతున్నారు,

# రాజేంద్రనగర్ మండలంలోని 22-ఏ నిషేధిత జాబితాపై అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి పరిశీలన.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): మండలంలో 22-ఏ నిషేధిత జాబితా కు సంబంధించిన రికార్డులు, పత్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఆదివారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల వారీగా 22-ఏ జాబితాలో ఉన్న భూములు, సంబంధిత రికార్డులు, ఆధార పత్రాలను పరిశీలిస్తూ వివరాలను సరి చూశారు. ప్రతి గ్రామానికి సంబంధించిన జాబితాను ఆయా రికార్డులు, డాక్యుమెంట్ల తో సరి పోల్చి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. 22-ఏ కింద చేర్చిన భూములకు సంబంధించి అందుబాటులో ఉన్న రిజిస్టర్లు, రెవెన్యూ రికార్డులు, సంబంధిత ఉత్తర్వులు ఇతర ఆధార పత్రాలను క్రమబద్ధంగా పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.గ్రామాల వారీగా 22-ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన సమాచారాన్ని స్పష్టంగా ఆధారాలతో కూడిన విధంగా సిద్ధం చేసి రేపటి సమీక్షా సమావేశానికి అందుబాటులో ఉంచాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ రాములు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అండ

స్వర్గీయ ఆంగోత్ భద్రు కుటుంబానికి 100 కిలోల బియ్యం అందజేత




ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి కష్టాల్లో పాలుపంచుకోవడమే లక్ష్యంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్వర్గీయ ఆంగోత్ భద్రు కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు రాబోయే పెద్దకర్మ కార్యక్రమానికి అవసరమైన 100 కిలోల బియ్యాన్ని తేజావత్ రాహుల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తేజావత్ రాహుల్ మాట్లాడుతూ.. స్వర్గీయ ఆంగోత్ భద్రు కుటుంబ సభ్యులను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. కుటుంబంపై అదనపు ఆర్థిక భారం పడకుండా సోమవారం నిర్వహించనున్న పెద్దకర్మ కార్యక్రమానికి తన వంతు సహాయంగా 100 కిలోల బియ్యాన్ని అందజేసినట్లు చెప్పారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలవాలన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనల మేరకు ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. పేదలు, నిరుపేద కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తోడుగా నిలవడం, అవసరమైన సమయంలో ఆర్థికంగా, సామాజికంగా సహకారం అందించడం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేకతగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, పెద్దబోయిన ప్రేమ్, బోడ రమేష్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొని ఆంగోత్ భద్రు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# నాడు కెసిఆర్ పాలన లోనే నల్లగొండలో పేద ప్రజలకు 546 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టాం.

తాను ఎమ్మెల్యేగా అఖిలపక్షం ప్రభుత్వ అధికారులు పేద ప్రజల సమక్షంలోనే డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక చేశాం.నాడు మంత్రి అనుచరులు 3 లక్షల చొప్పున పేద ప్రజలకు అమ్ముకుంటున్నారు.

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే 546 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నల్లగొండలో నిర్మాణం చేపట్టామని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల కతీతంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో పేద ప్రజలు సమక్షంలో డ్రా పద్ధతిలో చేశామని. నాడు మంత్రి కోమటిరెడ్డి అనుచరులు , డ్రా లో వచ్చిన వారిని కాదని,మూడు లక్షల చొప్పున అమ్ముకుంటున్నారని ఆరోపించారు. సిపిఎం పార్టీ లోకి దౌర్జన్యంగా చొరబడి నాయకులను అరెస్టు చేసిన ఎస్ఐని ఎమ్మటే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఆయన త్వరలో డి జి పికి ఫిర్యాదు చేయనున్నామన్నారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో మంత్రి అనుచరులు విచ్చలవిడి దౌర్జన్యాలకు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ భూములను వెంచర్లు చేసి ప్లాట్లుగా అమ్ముకుంటున్నారని, రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వాటన్నింటి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దాదాపు 30 సంవత్సరాల కాలంలో వెంకట్ రెడ్డి చేయని అభివృద్ధి, తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాల కాలంలోనే చేశానని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన పనులు మంత్రిగా ప్రారంభోత్సవాలు చేస్తున్నాడు తప్ప ఆయన ఒక రూపాయి నిధులు మంజూరు చేయించలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర గీతా కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ అభిమాన శ్రీనివాస్, రావుల శ్రీనివాసరెడ్డి, మారగోని గణేష్, దీప వెంకటరెడ్డి, అయితగొని యాదయ్య, కార్పొరేటర్లు పెరిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కొందూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి ,దొడ్డి రమేష్ , మిర్యాల స్వామి, ఊటుకూరు సందీప్ రెడ్డి, బలుపుల శంకర్, అర్వార్ పాషా, దండంపెల్లి సత్తయ్య గంజి రాజేందర్, పెండెం ధనుంజయ ,నర్ర నిర్మల రాయల రమేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.

పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. నల్లగొండ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో 1920 అక్టోబర్ 31 ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి స్వాతంత్రానికి పూర్వమే కార్మిక చట్టం, ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక విధానాల చట్టం ,కనీస వేతన చట్టం, సాధించుకోవడం జరిగింది . బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యవాదం నుండి విముక్తి చేయుటకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితము చేసి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర సాధనే ధ్యేయంగా విరోచిత పోరాటాలు చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ ,నాడు సామ్రాజ్యం వాద పెట్టుబడిదారుల చేతుల్లో నలిగిపోయిన కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిన అనేక ఉద్యమాల ద్వారా కార్మిక చట్టాలను హక్కులను సాధించిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అన్నారు. ఈనెల 6,7,8 తేదీల్లో జరిగే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు జిల్లా నుంచి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఎస్ రెడ్డి,నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, ఎండి జానీ బరిగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా,కల్యాణ లక్ష్మిపై బీఆర్ఎస్ నిరసన

## బెజ్జంకి మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



బెజ్జంకి ఆగస్ట్ 16(లోకల్ గైడ్): రైతు బీమా, కల్యాణ లక్ష్మి పథకాలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బెజ్జంకి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతు బీమా ప్రీమియం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే రైతు బీమా ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పేద కుటుంబాలకు అండగా నిలిచే కల్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాలని కోరారు.రైతులు, పేదల సంక్షేమానికి ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేయడం సరికాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు బీమా, కల్యాణ లక్ష్మి పథకాలను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న, నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, ముక్కిస తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ దుమల మహేష్, ఎల శేఖర్ బాబు, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాల్నర్స్, ఎలుక దేవయ్య, వంగల నరేష్ పటేల్, అయిలేని నరసింహారెడ్డి, బండి రమేష్, పరశురాములు, శివ, మహేష్, వెంకటేష్, బాబుమియా, శంకర్, మాషం బాబు, రామ్ రెడ్డి, లింగాల బాబు, గణపురం మల్లయ్య, బొమ్మిడి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం వరి సాగుకు స్వస్తి పలకాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో వరి సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా తగ్గించి పప్పు దినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాలు వంటి మెట్ట పంటల వైపు రైతులు మళ్లాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దస్ జానయ్య. సూచించారు.ఆదివారం నాడు నల్లగొండలో వ్యవసాయ రంగంపై ఎల్ ని నో ప్రభావం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలపై రైతు సంఘం సెమినార్ నిర్వహించడం జరిగింది. సెమినార్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అల్దాస్ జానయ్య మాట్లాడుతూ నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టుల్లో నీటి లభ్యతపై ఆశలు పెట్టుకుని కొత్తగా వరి నాట్లు వేయడం సరికాదని స్పష్టం చేశారు. ఇప్పటికే నార్లు పోసిన రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు.నల్లగొండ పట్టణంలోని డైనింగ్ హాల్‌లో ఆదివారం వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై నిర్వహించిన సెమినార్‌లో వీసీ మాట్లాడారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే ప్రస్తుతం సుమారు 10--12 శాతం వర్షపాతం లోటు నమోదైందని, ఎనిమిది జిల్లాల్లో లోటు మైనస్ 30 శాతం వరకు చేరిందని తెలిపారు.ఎల్‌నినో కొత్తేమీ కాదుగత 30 ఏళ్లలో సుమారు ఆరు ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొన్నామని, ఇది కొత్త పరిణామం కాదని వీసీ తెలిపారు. అయితే ఈసారి ఎల్‌నినో ప్రభావంతో సంభవించే నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టడం శుభపరిణామమన్నారు.వర్షాలు తగ్గాయని రైతులు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ఒక అవకాశంగా మలుచుకుని పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.వరి విస్తీర్ణం తగ్గించాల్సిందేరాష్ట్రంలో అవసరానికి మించి వరి ఉత్పత్తి జరుగుతోందని, వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని వీసీ పేర్కొన్నారు. అదే సమయంలో బోర్ల సంఖ్య పెరగడంతో భూగర్భ జలాల వినియోగం కూడా అధికమైందన్నారు. ఈ ఏడాది వర్షాలు తగ్గడంతో రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గిపోయాయని, భవిష్యత్తులో భూగర్భ జలాలు కూడా మరింత తగ్గే అవకాశం ఉందన్నారు.వరి సాగుకు అధికంగా నీరు, రసాయన ఎరువులు అవసరమవుతాయని, వరి విస్తీర్ణాన్ని తగ్గించడం ద్వారా నీటి వనరులను కాపాడుకోవచ్చన్నారు. నాలుగు ఎకరాల్లో వరి సాగు చేసే రైతు కనీసం రెండు ఎకరాల్లో పప్పు దినుసులు, నూనెగింజలు లేదా ఇతర మెట్ట పంటలు సాగు చేయాలని సూచించారు.సాగర్ నీళ్లపై ఆశలు వద్దునాగార్జునసాగర్‌లో ఈసారి నీరు నిండే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని గత రెండు నెలలుగా ప్రభుత్వం, వ్యవసాయ విశ్వవిద్యాలయం, నీటిపారుదల శాఖ రైతులను అప్రమత్తం చేస్తున్నాయని వీసీ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతు వేదికల్లో అందుబాటులో ఉంచడంతో పాటు విత్తన మేళాలు కూడా నిర్వహించినట్లు చెప్పారు.అయినప్పటికీ సాగర్ నీళ్లు వస్తాయన్న ఆశతో కొంతమంది రైతులు వరి నార్లు పోసుకున్నారని తెలిపారు. బావులు, బోర్లు ఉన్న ప్రాంతాల్లో కొంతమేర పంటను కాపాడుకునే అవకాశం ఉన్నప్పటికీ కేవలం సాగర్ నీటిపైనే ఆధారపడిన వరి సాగుకు ప్రస్తుతం అనుకూల పరిస్థితులు లేవన్నారు.కొత్తగా నాట్లు వేయొద్దుఇప్పటి నుంచి కొత్తగా వరి నాట్లు వేయొద్దని వీసీ స్పష్టం చేశారు. ఇప్పటికే నారు పోసుకున్న రైతులు పరిస్థితిని గమనించాలని, కేవలం సాగర్ నీటిపై ఆధారపడి నాట్లు వేసుకోవడం వల్ల తర్వాత నీటి కొరతతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.వాతావరణ పరిస్థితుల ప్రకారం సెప్టెంబర్ వరకు ఇదే తరహా పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. హిందూ మహాసముద్రంలో ఐఓడీ ) సానుకూలంగా మారితే ఎల్‌నినో ప్రభావం కొంత తగ్గి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే అలాంటి వర్షాలు వచ్చినా ప్రస్తుత వానాకాలం వరి పంటకు కాకుండా రెండో పంట లేదా ముందస్తు యాసంగికి మాత్రమే ఉపయోగపడే అవకాశం ఉందన్నారు.ప్రకృతిని ఎదుర్కోలేం.. ప్రత్యామ్నాయమే మార్గంసాగర్ నుంచి నీరు రాకపోవడం ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్నది కాదని, ప్రస్తుత పరిస్థితులు ప్రకృతి ఆధారితమైనవని వీసీ పేర్కొన్నారు. ప్రకృతి అనుకూలించని సమయంలో పరిస్థితులను అర్థం చేసుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు.పప్పు దినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాలు వంటి పంటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులు కొంత ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎల్‌నినోను కేవలం సంక్షోభంగా కాకుండా పంటల వైవిధ్యాన్ని పెంచుకునే అవకాశంగా చూడాలని రైతులకు పిలుపునిచ్చారు.వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, రైతు సంఘాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం సమన్వయంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.ఎల్నినో ప్రభావంతో పంటల మార్పిడి తప్పనిసరి

రైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని, ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడిపై దృష్టి సారించాలని చూపించారు. ఈ సెమినార్ లో జూలకంటి రంగారెడ్డివిశ్రాంత ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరపల్లి వెంకటేశ్వర్లు, కందాల ప్రమీల, బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సాలార్‌జంగ్ మ్యూజియంలో మార్మోగిన స్వాతంత్ర్య గీతాలు

బహుభాషా గీతాలు, శాస్త్రీయ నృత్యాలతో అలరించిన 'స్వతంత్ర స్వరం--2026'

దేశభక్తి భావాలను చాటిన 200 మందికి పైగా కళాకారులు, విద్యార్థులు

శ్రీ శ్రీదండపాణి సంగీత విద్యా సంస్థ, రాధికా మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, సంగీత సిస్టర్స్ ఆధ్వర్యంలో సాలార్‌జంగ్ మ్యూజియం సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు




కుత్బుల్లాపూర్ ఆగస్టు 16 (లోకల్ గైడ్ ప్రతినిధి)భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సాలార్‌జంగ్ మ్యూజియంలో 'స్వతంత్ర స్వరం--2026' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేశభక్తి గీతాలు, శాస్త్రీయ సంగీతం, నృత్య ప్రదర్శనలతో మ్యూజియం ప్రాంగణం మార్మోగింది. సంగీతం, నృత్యం ద్వారా దేశభక్తి, భారతీయ సంస్కృతి, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన ఈ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.శ్రీ శ్రీదండపాణి సంగీత విద్యా సంస్థ, రాధికా మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, సంగీత సిస్టర్స్ ఆధ్వర్యంలో సాలార్‌జంగ్ మ్యూజియం సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు కర్నూలు, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి 200 మందికి పైగా విద్యార్థులు, యువ కళాకారులు, సంగీత--నృత్య గురువులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఆరు భాషల్లో స్వాతంత్ర్య గీతాలుకార్యక్రమంలో తెలుగు, మలయాళం, ఉర్దూ, బెంగాలీ, హిందీ, తమిళ భాషల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించే గీతాలను సంగీత సిస్టర్స్ ఆలపించారు. 'స్వతంత్ర భారత జనని', 'జయ జయ జయ ప్రియ భారత', 'తేనెల తేటల', 'జయ జయ జయహే భారతి', 'నిర్మల సుర గంగ' తదితర గీతాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.సైదాబాద్‌కు చెందిన శ్రీ సరస్వతి శిశు మందిర్, కర్నూలుకు చెందిన శ్రీ లక్ష్మీ సరస్వతి మ్యూజిక్ అకాడమీ, గణేష్ మ్యూజిక్ స్కూల్‌తో పాటు పలు సంస్థలకు చెందిన విద్యార్థులు సంగీత ప్రదర్శనల్లో పాల్గొన్నారు.అలరించిన నృత్య ప్రదర్శనలుసంగీత కార్యక్రమంతో పాటు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగోల్‌కు చెందిన హిమగిరి కూచిపూడి నృత్య అకాడమీ, తుమ్మకుంటకు చెందిన వీఎల్‌కే డాన్స్ అకాడమీతో పాటు శ్రీమతి ఎం. సాయిశ్రీ శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి.గురువుల కృషికి అభినందనలుకార్యక్రమ విజయానికి కృషి చేసిన సంగీత, నృత్య గురువులనునిర్వాహకులుప్రత్యేకంగాఅభినందించారు. సూర్యప్రకాశ్, రాజ్యలక్ష్మి, సంధ్య, సాయిశ్రీ, విజయలక్ష్మి, గణేష్, పద్మజ, నిహారిక, రమణ, బాలాజీ, భరతేష్, రాజేష్ తదితర గురువులు విద్యార్థులకు శిక్షణఅందించి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ప్రముఖుల హాజరుకార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి శ్రీ సముద్రాల వేణుగోపాలాచారి, సంగీత దర్శకుడు కె.ఎం. రాధాకృష్ణ, గాంధీ దర్శన్ చైర్మన్ శ్రీ ఆదిత్య మార్గం, డాక్టర్ జి. రాజేందర్ రెడ్డి, శ్రీ యదునందన్, జి. కృష్ణవేణి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు, యువ కళాకారుల సంగీత, నృత్య ప్రదర్శనలను అభినందించారు.యువతలో దేశభక్తి, భారతీయకళలు,సంస్కృతిపైఆసక్తినిపెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రముఖులు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాలు, భాషలు, కళారూపాలకు చెందిన కళాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా 'స్వతంత్ర స్వరం--2026' భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.సమన్వయంతో విజయవంతంకార్యక్రమ నిర్వహణలో నిహిత, మాధురి, కళాబిందు, ప్రణవి, హర్షవర్మన్, శ్రీనివాస్, సంతోష్, విజయలక్ష్మి, రేణుక, చిత్ర తదితరులు కీలకంగా వ్యవహరించారు. సంగీతం, నృత్యం, దేశభక్తి సందేశాన్ని సమ్మిళితం చేస్తూ నిర్వహించిన 'స్వతంత్ర స్వరం--2026' సాలార్‌జంగ్ మ్యూజియంలో స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పోక్సో కేసుల విచారణలో వేగం పెంచాలి: సీపీ సాయిచైతన్య




నిజామాబాద్? జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 16: నిజామాబాద్ పోలీస్? కమిషనరేట్? పరిధిలో నమోదైన పోక్సో కేసులపై సీపీ సాయిచైతన్య ప్రత్యేకంగా సమీక్షించారు. సీపీ కార్యాలయంలో ఆదివారం పోలీసు ఉన్నతాధికారులతో



సమావేశమయ్యారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన చిన్నారులపై లైంగిక దాడులు, లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులను ఒక్కొక్కటిగా సీపీ పరిశీలించారు. ఆయా కేసుల్లో ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు, నిందితుల గుర్తింపు, అరెస్టులు, సేకరించిన ఆధారాలు, సాక్షుల వివరాలు, బాధిత చిన్నారుల వాంగ్మూలాలు, కేసుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేసులో దర్యాప్తు ఏ దశలో ఉందనే విషయాన్ని క్షుణ్ణంగా సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తించారు. నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి అరెస్టు చేయాలని.. బాధిత చిన్నారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా దర్యాప్తును వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని సీపీ అధికారులతో పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో చిన్నారుల భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బాధితుల పట్ల సున్నితమైన వైఖరితో వ్యవహరించాలన్నారు. కేసుల దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన ఎఫ్ఎస్ఎల్ పరీక్షలను త్వరితగతిన పూర్తి చేయించి నివేదికలు పొందాలని ఆదేశించారు. అదేవిధంగా బాధితులు, నిందితులకు సంబంధించిన మెడికల్ ఎగ్జామినేషన్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కేసుల్లో లభించిన సీసీటీవీ ఫుటేజీ, మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలు, ఇతర సాంకేతిక ఆధారాలను నిబంధనల ప్రకారం సేకరించి, వాటిని దర్యాప్తులో సమర్థవంతంగా వినియోగించాలని సి పి సాయి చైతన్య అధికారులకు సూచించారు. సాక్షుల వాంగ్మూలాలు, ఇతర కీలక ఆధారాలను పకడ్బందీగా నమోదు చేసి కేసులు కోర్టులో బలంగా నిలిచేలా దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. డీసీపీ (అడ్మిన్) శుభప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్?స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, మల్లేషం, సీసీఆర్?బీ ఇన్?స్పెక్టర్? ఆర్.అంజయ్య పాల్గొన్నారు.

# సీతారామ జలాలతో కాకర్ల చెరువుకు జలకళ

## సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం.. వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషి



ఖమ్మం జిల్లా, జూలూరుపాడు : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ క్రమంలో జూలూరుపాడు మండల కేంద్రం నుంచి సీతారామ ప్రాజెక్టు ద్వారా కాకర్ల చెరువుకు నీటిని విడుదల చేశారు. కాకర్ల చెరువుకు సీతారామ ప్రాజెక్టు జలాలు చేరడంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం నెలకొంది. సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా రైతులకు సాగు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఇది నిదర్శనమని నాయకులు తెలిపారు. చెరువులకు ప్రాజెక్టు నీటిని అందించడం వల్ల భూగర్భ జలాలు కూడా పెరిగి సమీప ప్రాంతాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సాగునీటి సమస్యలను పరిష్కరించి రైతులకు పంటల సాగులో ఇబ్బందులు లేకుండా అవసరమైన నీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని సాగునీటి వనరులను అభివృద్ధి చేయడంతో పాటు చెరువులు, కాలువలకు ప్రాజెక్టు జలాలను అనుసంధానం చేసి రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వైరా నియోజకవర్గంలో సాగు, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని నియోజకవర్గంలోని మరిన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులకు సాగునీటి కష్టాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. కాకర్ల చెరువుకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్‌లను కాకర్ల గ్రామ రైతులు ఘనంగా సన్మానించారు. రైతుల తరపున నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువుకు నీరు రావడంతో సాగుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దుద్దుకూరి మధుసూదన్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కాకర్ల గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీకృత వంటశాలను పరిశీలించిన ఎమ్మెల్యే.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో పాత వ్యవసాయ మార్కెట్ యాడ్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిఫిన్,మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్ సంస్థ)ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ (కేంద్రీకృత వంటశాల) నిర్మాణ పనులను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గద్దెరాగడి శ్రీనివాస గార్డెన్ లో ఏర్పాటు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల-మంచిర్యాల1975,76 10వ తరగతిపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన 50వసంతాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,మంచిర్యాల జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసిన విద్యాసాగర్ రెడ్డి సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 16: క్రీడారంగానికి తన సుదీర్ఘ ఉద్యోగ జీవితాన్ని అంకితం చేసి, వేలాది మంది విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేసిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు, ఫిజికల్ డైరెక్టర్ తుమ్మల విద్యాసాగర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. తుమ్మల విద్యాసాగర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా నిజామాబాద్ శ్రావ్య గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఘన సన్మాన సభకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యోగ విరమణ అనేది కేవలం సర్వీసుకు మాత్రమేనని, క్రీడారంగం నుంచి విద్యాసాగర్ రెడ్డికి ఎప్పటికీ విరమణ ఉండదని ఎమ్మెల్యే అన్నారు. తన సర్వీస్ కాలమంతా క్రీడల అభివృద్ధి, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడాకారులకు సరైన మార్గదర్శకత్వం అందించడానికే ఆయన అంకితమయ్యారని ప్రశంసించారు. ఎంతకాలం ఉద్యోగం చేశామన్నది మాత్రమే కాకుండా, పనిచేసిన కాలంలో వ్యవస్థకు, సమాజానికి ఎలాంటి మంచి గుర్తింపును అందించామన్నదే అసలైన విజయమని అన్నారు. విద్యాసాగర్ రెడ్డి ఉద్యోగ విరమణ సభకు ఇంతమంది అభిమానులు, సహచరులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు హాజరై ఆత్మీయంగా సన్మానించడం ఆయన నిస్వార్థ సేవలకు నిదర్శనమన్నారు. సాధారణ ఉద్యోగ సమయాలకే పరిమితం కాకుండా, క్రీడా పోటీలు, శిక్షణ కార్యక్రమాలు, క్రీడాకారుల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేశారని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన సతీమణి అందించిన సహకారం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి పీఈటీలు, పీడీలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పరంగా పరిమితమైన ప్రోత్సాహకాలు ఉన్నప్పటికీ, అనేక సందర్భాల్లో సొంత వనరులతో క్రీడా పోటీలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తున్నారని కొనియాడారు. క్రీడా పోటీల నిర్వహణలో పీఈటీలు ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ, సమన్వయం, ఐక్యత ఆదర్శప్రాయమన్నారు. కొత్తపల్లి, జక్రాన్‌పల్లి, డొంకేశ్వర్, గంగాధర్ పల్లి, ముప్కాల్ తదితర గ్రామీణ ప్రాంతాలు క్రీడలకు కేంద్రాలుగా ఎదగడంలో వ్యాయామ ఉపాధ్యాయుల కృషి కీలకమని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీతో పాటు ఇతర క్రీడా టోర్నమెంట్ల నిర్వహణకు పీఈటీ అసోసియేషన్ ఏ ప్రణాళికతో ముందుకు వచ్చినా తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. బాల్కొండ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లాలో క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. విద్యాసాగర్ రెడ్డి ఉద్యోగ విరమణ అనంతరం కూడా క్రీడారంగంతో తన అనుబంధాన్ని కొనసాగించాలని, తన సుదీర్ఘ అనుభవాన్ని భావితరాల క్రీడాకారులకు మార్గదర్శకంగా అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భవిష్యత్తులో ప్రాంతంలో క్రీడారంగ అభివృద్ధికి ఆయన అనుభవం, సేవలను గౌరవప్రదంగా వినియోగించుకుంటామని తెలిపారు. విద్యాసాగర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ సన్మానం ఆయనకు మరపురాని జ్ఞాపకంగా నిలవాలని, ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలు, ఆనందోత్సాహాలతో సాగాలని వేముల ప్రశాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ తుమ్మల మనోహర్ రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గంగారాం, పీఈటీ నాయకులు రాజ్ కుమార్, మల్లేశ్వర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యాసాగర్ రెడ్డి కుటుంబ సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పోలీస్ కమిషనర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు16(లోకల్ గైడ్ న్యూస్): పరకాల పర్యటన సందర్భంగా పరకాల జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం సాయంత్రం హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపిఎస్ మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన చైర్ పర్సన్.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని15వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నూరి వెంకటేష్ తండ్రి కన్నూరి ఓదెలు మొదటి వర్ధంతి కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కౌన్సిలర్ లు బేతి శ్రావణ్ కుమార్,సీనియర్ నాయకులు శంకర్ సింగ్,బండి రాము,లక్ష్మణ్,సబ్బని రాజానర్సు,వాజీద్,గెల్లి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.""""

# నవీన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగస్టు 16 (లోకల్ గైడ్ ) : వేటగాళ్లు అమర్చిన విద్యుత్ ఉచ్చులకు బలై విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుత్తా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సింగరేణి మండలం వెంకిట్యా తండాలోని మాజీ ఎంపీపీ బానోత్ దేవులా నాయక్ నివాసానికి వెళ్లి నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ మృతికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. యువకుడైన నవీన్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని గుత్తా వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణతో పాటు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి వేటగాళ్లు అమర్చిన విద్యుత్ ఉచ్చులకు బలికావడం అత్యంత బాధాకరమన్నారు. నవీన్ మృతికి కారణమైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అటవీ ప్రాంతాల్లో అక్రమ వేట కోసం విద్యుత్ తీగలు అమర్చే వారిపై అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నవీన్ కుటుంబానికి ప్రభుత్వం అందించే పరిహారం, ఇతర సహాయ చర్యల విషయాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్తానని గుత్తా వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారని, ప్రభుత్వం నుంచి సాధ్యమైనంత ఎక్కువ సహాయం అందేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# గోనెల మధుసూదన్ మరణం తీరని లోటు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు గోనెల మధుసూదన్ మరణం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం ఆయన చిత్ర పటానికి సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతు మధుసూదన్ కార్మికుల హక్కుల కోసం ఎన్నో కార్మిక పోరాటాల్లో పాల్గొని హక్కుల సాధనకు కృషి చేశారని అన్నారు. కార్మికుల అభ్యున్నతే ధ్యేయంగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పదవి విరమణ అనంతరం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య,ఉపాధ్యక్షులు ఎలబోయిన గంగయ్య,నాయకులు మామిడాల అంజయ్య,నల్గొండ సదాశివ,పోతరాజుల చంద్రయ్య,బూర్ల జ్ఞాని,కాటం లక్ష్మణ్,అడిచర్ల రాజేశం,ఇందారపు రాజన్న,చొప్పదండి బాపు,గోల్కొండ లక్ష్మి నారాయణ,గజెల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభ

## ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు16(లోకల్ గైడ్ న్యూస్):హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తో పాటు వివిధ మండలా ల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.'

# ట్రస్ట్ పేరుతో మోసం చేస్తున్నాడని జెరషా లేం హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చి ముందు ట్రస్ట్ మెంబర్స్ ఆందోళన



ఖమ్మం, ఆగస్టు 16: లోకల్ గైడ్:ఖమ్మం వెంకటేశ్వర నగర్ జెరషా లేం హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చి ముందు సంగస్తులు మరియు ట్రస్ట్ మెంబర్స్ ఆందోళన చేపట్టారు . గత 30 సంవత్సరాలుగా అదే మందిరంలో సంఘస్తులుగా ఉన్నారని 2005 నుండి 5 గురు ట్రస్ట్ మెంబర్స్ ద్వారా నడిపించడం జరుగుతుందని దీంట్లో పాస్టర్ సత్యవేదం ని చైర్మన్ గా పెట్టుకుంటే మిగతా నలుగురు ట్రస్ట్ మెంబర్స్ గా ఉన్నామని మమ్మల్ని మోసం చేసి , చందా డబ్బులు లెక్కలు చెప్పకుండా , నలుగురు ట్రస్ట్ మెంబర్స్ కి తెలియకుండా 2024 న సెప్టెంబరు 10న దొంగ డాక్యుమెంట్ ను పాస్టర్ సత్యవేదం చేయించుకున్నారని ఆరోపించారు . ఆయన భార్య రుతు , ఆయన కొడుకు జాన్ కలిసి ట్రస్ట్ మెంబర్స్ కి తెలియకుండా దొంగ డాక్యుమెంట్ చేశారు . అప్పటి నుండి మమ్మల్ని మందిరంలోనికి రానివ్వకుండా గొడవలు చేస్తున్నారని ట్రస్ట్ మెంబర్స్ వాసమల్ల మనోహర్ , విజయరాజు , ఏ ఐజయా , బహాటం వీర రాఘవరాజు , ఎంద్రపూడి మధు లు పేర్కొన్నారు . మేము హై కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకొని మందిరం లోకి పోతుంటే మమ్మల్ని అడ్డుకుని గేట్ తాళాలు వేసి మందిరం లో ఉన్న ఆడవారిని మా మీదకు ఉసుగోల్పుతున్నారు . కోట్ల రూపాయలు పాస్టర్ దొంగతనం గా కొడుకు పేర్ల మీద చేసుకున్నారు అవి బయటపడకుండా ఈ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు . అలాగే 2024 సెప్టెంబర్ 10వ తారీఖున అక్రమంగా చేసుకున్న డాక్యుమెంట్ కొడుకు ఆయన కలిసి బ్యాంక్ అకౌంట్ తీసి వాళ్ళిద్దరూ ట్రాన్సేషన్ చేయడం జరుగుతుంది . ఇవన్నీ మాకు తెలిసి మేము అడిగితే ఆరోజు మొదలుకొని మమ్మల్ని చర్చిలోనికి రానికుండా ఆరాధనలు మరియు ప్రార్ధనలు రానీయకుండా అడ్డుకుంటున్నారని అన్నారు . మెంబర్స్ గా తీసేసి వారు మమ్మల్ని కొట్టడానికి చర్చిలో ఉన్న లేడీస్ ని ముందు పెట్టి మమ్మల్ని చర్చిలోనికి రానీయకుండా దగ్గర దగ్గర 18 నెలల నుంచి చర్చికి రానీయకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారు . చర్చిలోకి మమ్మల్ని కూడా ఆరాధనకు రానివ్వాలి సంఘమునకు సంబంధించిన ప్రతి ఒక్క రూపాయిని లెక్క చెప్పాలని పత్రిక ముఖంగా కోరారు

# 34వార్డులలో బ్లీచింగ్ చేయించాలి..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నందున బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34వార్డులలో దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్,క్లోరినేషన్ చేయించాలని ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కోరారు. ప్రజలు దోమల బారిన పడి రోగాలు పడే అవకాశం ఉన్నందున వెంటనే ఫాగింగ్ చేయాలని,అదేవిధంగా తిను బండారాలు అమ్మే బండ్లు నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో తినుబండారాల బండ్లు ఎక్కడపడితే అక్కడ వెలిశాయని తినుబండారాల బండ్ల మీద ఎలాంటి దోమతెరలు లేకుండా ఇష్టం వచ్చినట్లు అమ్ముతున్నారని తినుబండారాలను అమ్మే వారిపై చర్య తీసుకోవాలని,మున్సిపాలిటీలో ఫుడ్ ఇన్ స్పెక్టర్ లేకపోవడం వింతగా ఉందని,ఫుడ్ ఇన్స్పెక్టర్ లేక ఇష్టానుసారంగా కల్తీ నూనెలతో తినుబండారాలను తయారు చేస్తున్నారని దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక


## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ ప్రజా చైతన్య యాత్ర. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల. జంగయ్య.

**జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రజా చైతన్య యాత్ర గోడ పత్రిక విడుదల.**

లోకల్ గైడ్, జిల్లెడు చౌదరిగూడెం.కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చే ముందు దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అధికారం లోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు బుద్దుల జంగయ్య అన్నారు.ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన గోడపత్రికను జిల్లెల వెంకటేష్ సిపిఐ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఏ ఒక్కరి కన్నా ఉద్యోగ అవకాశాలు కల్పించారా అని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు బిఎస్ఎన్ఎల్ రైల్వే ఓడరేవులు అన్నిటిని కూడా ప్రైవేట్ పరం చేస్తూ ఆదాని అంబానీలకు కట్టబెడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లుగా రాముని పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అయోధ్యలో రామ మందిర విరాళాలు పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని స్వామీజీలు ఆరోపిస్తుంటే సమాధానం చెప్పలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందంటే దానికి అర్థమేంటని వారు ప్రశ్నించా రు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని అవగాహితమైతుందని ఆయన ఆరోపించారు.నీట్ పేపర్ లీకేజీ విషయంలో క్రాకోట్ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంలోని యువత పెద్ద ఎత్తున పోరాటం చేస్తే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన పరిస్థితి బీజేపీ పతనానికి నాంది వారన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర వస్తువులను విపరీతంగా పెంచేసి పేదవారు ఏమి కొన్న దానిపై జిఎస్టి వేసి ముక్కు పిండి వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం గురించి మాత్రం అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు అన్నిటిని కూడా తగ్గించాలని పేద ఆహార ధాన్యాలపై జిఎస్టి విధించొద్దని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల 17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లాలో ప్రజా చైతన్య యాత్ర ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నామని ఈ ప్రజా చైతన్య యాత్ర 19వ తేదీన జిల్లేడ్ చౌదరిగూడ కొందుర్గు మండలంలో పర్యటిస్తుందని ఈ చైతన్య యాత్రకు కార్మికులు కర్షకులు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన యావత్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య, సీపీఐ కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎండి షబ్బీర్, మండల నాయకులు చోటు, అన్వర్, పాపయ్య,రామయ్య, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.'

## పారిశ్రామిక రసాయనాలను అక్రమంగా దారి మళ్లించి విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్న చిట్యాల పోలీసులు.

ఐదుగురు నిందితుల అరెస్ట్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులో గల రాజస్థాన్ ధాబా వెనుక భాగంలో పారిశ్రామిక రసాయనాలను (సాల్వెంట్లు, ఐసో ప్రొపైల్ ఆల్కహాల్, మిథనాల్ తదితర కెమికల్స్) అక్రమంగా ట్యాంకర్ల నుండి తీసి డ్రమ్ములలో నిల్వచేసి విక్రయిస్తున్న ముఠాను చిట్యాల పోలీసులు విశ్వసనీయ సమాచారంతో పట్టుకున్నారు.ఈ నెల 15 న వెలిమినేడు గ్రామ శివారులోని రాజస్థాన్ ధాబా వెనుక పార్కింగ్ స్థలంలో అనుమానాస్పదంగా నిలిపిన వాహనాలను తనిఖీ చేయగా, ట్యాంకర్ లారీలలో రవాణా చేయబడుతున్న పారిశ్రామిక రసాయనాలను గమ్యస్థానానికి పూర్తిగా చేర్చకుండా కొంత భాగాన్ని అక్రమంగా బయటకు తీసి ఇతరులకు విక్రయిస్తూ అక్రమ లాభార్జనకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.నేరం జరిగిన విధానం .ప్రధాన నిందితుడు చాపల సత్యనారాయణ ఏ సతీష్ తన సహచరులతో కలిసి జాతీయ రహదారి-65 పై ప్రయాణించే రసాయన ట్యాంకర్ డ్రైవర్లతో కుమ్మక్కై, ట్యాంకర్లలోని సాల్వెంట్లు, ఇతర పారిశ్రామిక రసాయనాలను తక్కువ ధరకు కొనుగోలు చేసేవాడు. అనంతరం వాటిని తన ఆధీనంలోని వాహనాలలో ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వచేసి హైదరాబాద్ , ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

### అరెస్టు చేయబడిన నిందితులు

1. చాపల సత్యనారాయణ ఏ సతీష్, వయస్సు 32 సంవత్సరాలు, నివాసం వెల్లంకి గ్రామం, రామన్నపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా.2. బిపిన్ కుమార్ యాదవ్, వయస్సు 35 సంవత్సరాలు, ట్యాంకర్ డ్రైవర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం.3. నవీన్ కుమార్, వయస్సు 31 సంవత్సరాలు, ట్యాంకర్ డ్రైవర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం.4. రాకేష్ ప్రసాద్, వయస్సు 45 సంవత్సరాలు, కూలీ, ఖాల్సా ధాబా, చిట్యాల మండలం.5. అమిత్ కుమార్, వయస్సు 36 సంవత్సరాలు, కూలీ, ఖాల్సా ధాబా, చిట్యాల మండలం.స్వాధీనం చేసుకున్న వాహనాలు.- బొలెరో వాహనం నెం. -07--1565- బొలెరో వాహనం నెం. -07--0626- మినీ ఐజవీ వాహనం నెం. -10--4845- కెమికల్ ట్యాంకర్ నెం.-42--6795- కెమికల్ ట్యాంకర్ నెం. -04-ఈ-8397స్వాధీనం చేసుకున్న సామాగ్రి- పారిశ్రామిక రసాయనాలతో నింపబడిన పలు ప్లాస్టిక్ డ్రమ్ములు.- రసాయనాలను తరలించడానికి ఉపయోగించిన పైపులు, ఇతర పరికరాలు.- ట్యాంకర్లకు సంబంధించిన ఇన్వాయిసులు, రవాణా పత్రాలు మరియు ఇతర సంబంధిత రికార్డులు.నిందితులు రవాణా కోసం అప్పగించబడిన పారిశ్రామిక రసాయనాలను అక్రమంగా దారి మళ్లించి విక్రయించడం ద్వారా సంబంధిత పరిశ్రమలకు ఆర్థిక నష్టం కలిగించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది.ఈ అక్రమ రవాణా విక్రయాల వెనుక మరికొంత మంది వ్యక్తుల ప్రమేయం ఉన్నదా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

## వన దేవతలు సమ్మక్క -- సారలమ్మ సన్నిధిలో వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని . ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి



ములుగు జిల్లా లోకల్ గైడ్ న్యూస్ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సమ్మక్క -- సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు.ప్రత్యేక పూజా కార్యక్రమం మొక్కులో భాగంగా సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించారు. ఆలయం ప్రాంగణంలో మొక్కను నాటారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా గిరిజన పూజారులు డోలు వాయిద్యాలు, గిరిజన సంప్రదాయాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్థానికంగా అర్హులైన వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్లను పంపిణీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసే కార్యక్రమానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భక్తులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు.ఆలయ ప్రాంగణంలో



స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు, వారి ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దనసరి అనసూయ సీతక్క పొంగులేటి శ్రీనివాస రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విప్ రామచంద్ర నాయక్ ఎంపీలు వేం నరేందర్ రెడ్డి , పోరిక బలరాం నాయక్ కడియం కావ్య ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి గండ్ర సత్యనారాయణ రావు నాయని రాజేందర్ రెడ్డి , కోరం కనకయ్య పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు జారే ఆదినారాయణ గమురళి నాయక్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అండర్ 14,16,18,20 జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మారయ్య ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 26,27న వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచే క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 200మంది క్రీడాకారులు హాజరయ్యారు.

## ప్రమాదంలో గాయపడిన రాంబాబుకు మిషన్ వాక్ ఫౌండేషన్ అండ

**కాకతీయ రిపోర్టర్‌ను పరామర్శించిన డాక్టర్ బదావత్ రవి**

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే లక్ష్యం**



ఖమ్మం జిల్లా, కారేపల్లి : ఆగష్టు 16 (లోకల్ గైడ్ ) : ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న కాకతీయ రిపోర్టర్ రాంబాబును మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బదావత్ రవి పరామర్శించారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం బొక్కలుతండాకు చెందిన రాంబాబు ఇటీవల తన వ్యవసాయ పొలానికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో చేతికి ఫ్యాక్చర్ అయింది. రోజువారీ వ్యవసాయ పనుల్లో భాగంగా పొలానికి వెళ్లిన రాంబాబు పొలం గట్లపై నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో చేతికి తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స చేయించారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ బదావత్ రవి రాంబాబు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రాంబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రస్తుతం అందుతున్న చికిత్స, వైద్యుల సూచనల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని, రాంబాబుకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ బదావత్ రవి మాట్లాడుతూ.. ప్రమాదం కారణంగా గాయపడిన రాంబాబు త్వరగా కోలుకుని సాధారణ జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, అవసరమైన సమయంలో వారికి ధైర్యం కల్పించడం మిషన్ వాక్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగమని తెలిపారు. సమాజంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా తమ వంతు సహాయం అందించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి, తమ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన డాక్టర్ బదావత్ రవికి రాంబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చూపిన ఆప్యాయత తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

## డల్లాస్‌లో ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డల్లాస్‌లో ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని, అమెరికాలోని భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "భారతదేశం ఇక కేవలం ప్రాచీన వారసత్వానికి నిలయంగా మాత్రమే కాకుండా, సాంకేతికత, ఆర్థిక స్థిరత్వం, ఆవిష్కరణల్లో ప్రపంచ శక్తిగా ఎదిగింది" అని అన్నారు.డిజిటల్ పరివర్తనలో ముందంజ వేయడం నుంచి అంతరిక్ష పరిశోధనలో కొత్త శిఖరాలను అధిరోహించడం వరకు, 21వ శతాబ్దాన్ని తీర్చిదిద్దడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు దేశానికి గర్వకారణమని, ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి నిజమైన బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు."మీరు విదేశాల్లో ప్రతి పండుగను జరుపుకునే విధానం, మీ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అందించే తీరు, మీరు నడిపిస్తున్న ప్రతి వ్యాపార ప్రయాణం ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్ఫూర్తిని సజీవంగా ఉంచుతున్నారు. మీ విజయం భారతదేశ గర్వం" అని ఎంపీ అన్నారు.అమెరికాలో భారతీయ సమాజం ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. భారతదేశంతో తమ బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్న ప్రవాస భారతీయుల పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమానికి డి.సి. మంజునాథ్, భారత కాన్సుల్ జనరల్ ,,మాట్ షాహీన్, టెక్సాస్ స్టేట్ ప్రతినిధి,, మార్క్ హిల్, ఫ్రిస్కో మేయర్,, అమీర్ ఒమర్, రిచర్డ్‌సన్ మేయర్,,జిమ్ రాస్, ఆర్లింగ్టన్ మేయర్ , ఆండ్రూ సోమర్‌మన్, డల్లాస్ కౌంటీ కమిషనర్, డిస్ట్రిక్ట్--2 ,, పలువురు ప్రముఖ ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డల్లాస్‌లోని భారతీయ సమాజానికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)కోట శకుంతల ప్రథమ వర్ధంతి సందర్భంగా తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు,నిరుపేదలు,కూలీలు,ఆటో డ్రైవర్లు,బాటసారులు,చిరు వ్యాపారస్తులు300 మందికి పైగా అల్పాహారం పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ముత్తే వెంకటరాజం,భీముని గంగయ్య గౌడ్,గురు స్వామి,తిప్ప శ్రీనివాస్,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ మహిళా నేత ఇందిరా శోభన్ గారు హజరు .



కుత్బుల్లాపూర్ ఆగస్టు 16 (నవభూమి ప్రతినిధి) హిమాయత్ నగర్ :80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో దేశభక్తి ఉట్టిపడేలా ప్రత్యేక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి ఇందిరా శోభన్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. స్వాతంత్ర్యం యొక్క ప్రాముఖ్యత, సామాజిక బాధ్యతతో పాటు ఆరోగ్యకరమైన, బలమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె తన ప్రసంగంలో వివరించారు.ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ మొయినుద్దీన్, డాక్టర్ సురేష్ కుమార్ ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు "ఆరోగ్య స్వాతంత్ర్యం" ప్రాముఖ్యతను వివరించారు. శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యం కలిగి ఉండటమే ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రజనీకాంత్ గారు, కేంద్ర సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని, బాధితులకు సహానుభూతితో కూడిన నాణ్యమైన పునరావాస సేవలను అందించేందుకు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు.దేశభక్తి, సానుకూల వాతావరణంలో కార్యక్రమం ముగిసింది. వ్యక్తులు, సమాజంలో ఆరోగ్యం, గౌరవం, స్వాతంత్ర్య భావనలను పెంపొందించేందుకు ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ తన కృషిని కొనసాగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## మేడారంలో వనదేవతలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు



ములుగు, లోకల్ గైడ్ :-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలోని ప్రముఖ గిరిజన పుణ్యక్షేత్రం మేడారంలో పర్యటించారు. బిచ్కుంద నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘన



స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రికి గిరిజన పూజారులు సాంప్రదాయ డోలు వాయిద్యాలు, గిరిజన సంప్రదాయాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. మేడారంలోని వనదేవతలు సమ్మక్క--సారలమ్మల గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వనదేవతలను ప్రార్థించారు. తన మొక్కులలో భాగంగా వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు.24 మంది మహిళలకు చేయూత పింఛన్ల పంపిణీగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత సామాజిక భద్రత పింఛన్లను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున అందించే పింఛన్లకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.వాటర్ ప్లాంట్ ప్రారంభంమేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భక్తులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు.మహిళా సంఘాల సభ్యులతో సీఎం ముచ్చటఅనంతరం ఆలయ ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముచ్చటించారు. మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు, వారి ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.అనంతరం ముఖ్యమంత్రి మేడారం నుంచి ములుగుకు తిరుగుపయనమయ్యారు.ఈ పర్యటనలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మురళి నాయక్,దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, సెర్ఫ్ సీఈఓ దివ్య, మేడారం ఈఓ వీరస్వామి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.

లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 16జడ్చర్ల నియోజకవర్గం రాజాపుర్ మండల పరిధిలోని బీబీ నగర్ గ్రామ పంచాయతీలో సేవ్యా నాయక్ తండాకు చెందిన పాత్ లావత్ సక్రు అనారోగ్యం తో మరణించారు.ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాబీ రాథోడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, గోవిందు నాయక్, పాండు నాయక్, భాస్కర్ నాయక్, మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా 'కళాక్షి' సాంస్కృతిక వేడుకలు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్)లి:హనుమకొండ, తెలంగాణ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'కళాక్షి' తెలంగాణ ఎడిషన్ సాంస్కృతిక వేడుకలు ఆగస్టు 15న హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు 10,000 మందికి పైగా ప్రేక్షకులు హాజరై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా వీక్షించారు.కళాక్షి అధినేత పరకాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.తెలంగాణ సంస్కృతి, జానపద కళలను ప్రతిబింబించేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పేరిని శివతాండవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మయూరి నుంచి తెలంగాణకు చెందిన వివిధ జానపద నృత్యాల ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం శివం బ్యాండ్ సంగీత ప్రదర్శనతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.కళాక్షి వేడుకల్లో భాగంగా అధిక సంఖ్యలో స్టాల్స్, ఆర్ట్ గ్యాలరీలను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. వివిధ కళాకృతులు, హస్తకళలు, సృజనాత్మక ఉత్పత్తులు, ఇతర ప్రత్యేక ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులు, సృజనకారులు తమ ప్రతిభను ప్రజలకు పరిచయం చేసుకునేందుకు ఈ ప్రదర్శనలు మంచి వేదికగా నిలిచాయి.తెలంగాణ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ వాటిని భావితరాలకు అందించడంతో పాటు కళాకారులను ప్రోత్సహించడమే 'కళాక్షి' లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరుకావడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది అని తెలిపారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 16 అనంతపురం పట్టణానికి చెందిన పోట్ల రవి ఆహ్వానం మేరకు కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ రెడ్డి తదితరులు..

## ఆత్మకూరు ఎంపీపీ హేమలత వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యణదుర్గం గోవిందు ఆగస్టు 16ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) హేమలత వివాహ వేడుక ఆత్మకూరులో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు.వివాహ వేడుకలో నూతన వధూవరులు హేమలత, మారుతి కుమార్ దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు మరియు ఎంపీపీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 16అనంతపురంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో జరిగిన పెద్దరికం సాయి, శశికళల వివాహ మహోత్సవానికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ బంధంతో ఒకటైన సాయి, శశికళలు జీవితాంతం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో వధూవరుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## గణపతి, ఆంజనేయస్వామి, మారెమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 16అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం



మండలం యనకల్లు గ్రామంలో జరుగుతున్న గణపతి, శ్రీ ఆంజనేయ స్వామి, మారెమ్మ, నాగసహిత బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ నాయకులు, పెరవలి పారా విశ్వనాథ్ కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకగా అనంతరం ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని ఆంజనేయుడికి, గణపతి, మారెమ్మలకు, ధ్వజస్థంభం, కళషాలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు..గ్రామస్థులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి, నాయకులకు సన్మానం చేయడం జరిగింది.

## రాంపురం కొట్టాలలో మూగబోయిన కొళాయి



తుగ్గలి ఆగస్టు 16. తుగ్గలి మండల పరిధిలోని రాంపురం కొట్టాల గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీటి కరువు తాండవిస్తోంది. కుళాయిల్లో చుక్క నీరు రాక గ్రామ ప్రజలు దాహంతో అల్లాడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు . ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి విషయంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. సమస్యను పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదు. అధికారుల నిర్వాకం వల్ల మహిళలు, చిన్నారులు వేరే ప్రాంతం నుండి నీళ్లు తెచ్చుకునే దుస్థితి నెలకొంది. ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.కాబట్టి సంబంధిత మండల అధికారులు వెంటనే స్పందించి తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని, ఈ నిర్లక్ష్యానికి కారణమైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## రాంపురం కొట్టాల లో తెదేపా ఇంటింటికి సంక్షేమ పథకాల ప్రచారం



తుగ్గలి: ఆగస్ట16కూటమి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకం అమలు పరుస్తున్నామని తెదేపా మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రామ్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ ఎద్దుల దొడ్డి శ్రీను వాసు గౌడ్, పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల కార్యక్రమంలో ఆదివారం స్థానిక తెదేపా నాయకులు తో ఇంటింటికి సంక్షేమ పథకాల ప్రచారం నిర్వహించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్



కుమార్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని నాయకులు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబద్ధతతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళు తున్నారని కొనియాడారు. యువతకు ఉపాధి, రైతులకు అండ, మహిళలకు భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని తెలిపారు.సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు తెదేపా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు కూటమికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భీమ లింగప్ప చౌదరి, తెదేపా నాయకులు ఇస్మాయిల్, మల్లయ్య, బీసీఎల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, మాజీ సర్పంచ్ చంద్రన్న,జయరాముడు, మై రాముడు, చక్రపాణి, సుభాష్ చంద్రబోస్, వీరేంద్ర,రాజోలి, అన్నం పల్లి వల్లి, మోదిన్ సాబ్, మస్తాన్, చిన్న కమల్ సాబ్, మాబు,తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని పంచాయతీ అధికారులు పలుమార్లు విన్నవించుకున్న స్పందించలేదని గ్రామ ప్రజలు నాయకులకు తెలిపారు. వెంటనే స్పందించిన స్థానిక నాయకులు తెదేపా ఉపాధ్యక్షులు వెంకట్రామ్ చౌదరి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ సంబంధిత అధికారులకు ఫోన్లో విషయం తెలపగా అధికారులు సానుకూలంగా స్పందించి తాత్కాలికంగా,నీటి ట్యాంకుల ద్వారా నీటినందిస్తామని తెలిపారు. శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపినట్లు వారు తెలిపారు.

## బోరంపల్లిలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరికి గాయాలు



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 16కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఎనుము దూడ ద్విచక్ర వాహనానికి అడ్డుగా రావడంతో వాహనదారులు అదుపుతప్పి కిందపడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికీ గాయాలయ్యాయి.ఒకరికి రెండు కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు, మరొకరికి కూడా తీవ్రంగా గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన ఇద్దరూ గోళ్ళ గ్రామానికి చెందిన వారిగా సమాచారం.స్థానికుల సమాచారంతో గాయపడిన ఇద్దరినీ అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 16అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కట్టా రాజు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన వారి కుమారుడు జయంత్ వెడ్స్ మేఘనల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ,టీడీపీ నాయకులు..

## మొగల్తూరు డిప్యూటీఎమ్మార్వో సంతకంపోర్జి రి కేసులో నలుగురు అరెస్ట్.



మొగల్తూరు ఆగస్టు 16ప్రతినిధి. మొగల్తూరు మండలం డిప్యూటీ ఎమ్మార్వో సంధకాన్ని పోర్జి రీ చేసి ఆ సంతకంతో భూమి రిజిస్ట్రేషన్ ఉపయోగించిన ఆరోపణలపై నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నరసాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం నాగరాజు తెలిపారు శనివారం మొగల్తూరు పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు సీఐ కథనం ప్రకారం మొగల్తూరు మండలం ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారిగా పనిచేస్తున్న దువ్వాని సుగుణ సంధ్య సంతకాన్ని పోర్జి రీ ఆ పత్రాలను ఉపయోగించి మొగల్తూరు రిజిస్ట్రేషన్ కార్యాలయం భూమి రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఫిర్యాదు అనింది ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఈ కేసుతో సంబంధం ఉన్న మొగల్తూరు గ్రామానికి చెందిన జంపా వెంకట నాగ శివ ఆంజనేయులు జంప శ్రీనివాస్ కడల నాగేంద్ర కుమార్ అలియ స్ చైనా నాగేంద్ర ముత్యాలపల్లి గ్రామానికి చెందిన సచివాలయంలో పనిచేస్తున్న బస్వాన్ని రాజ్ కుమార్ ను అరెస్టు చేసినట్లు తెలిపారు ఈ ఈ కేసులో ఉపయోగించినట్లు భావిస్తున్న ఒక కంప్యూటర్ సిపియు మని టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు అరెస్టు చేసిన నిందితులను తదుపరి న్యాయపరమైన చర్య ల నిమిత్తం కోర్టు ముందు హాజరపరిచినట్లు తెలిపారు తప్పుడు పద్ధతిలో ప్రభుత్వ ధ్రువపత్రాలను పొందడం వాటిని ఈ లావాదేవులకు వినియోగించడం తీవ్రమైన నేరమని సీఐ నాగరాజు హెచ్చరించారు ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ఈ సమావేశంలో మొగల్తూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి వాసు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తుగ్గలి మండలంలో 46 అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టుల భర్తీ



తుగ్గలి: ఆగస్టు 16)తుగ్గలి మండల పాఠశాల విద్యాశాఖలో 2026-27 విద్యా సంవత్సరానికి 46 అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ ప్రవీణ, ఎంఈఓ -2 రామ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో ఎస్ జి టి 35, స్కూల్ అసిస్టెంట్ 11 పోస్టులు ఉన్నాయి. ఎస్ జి టి పోస్టులు 23 స్కూళ్లలో ఉన్నాయి. బొండిమడుగుల, మరెల్ల, రాంపల్లి, ఆర్ఎస్ పెండేకల్, కొతికొండ, గిరిగెట్ల తదితర జడ్.పి.హెచ్.ఎస్ , ఎంపీపీ ఎస్ లలో పోస్టులు ఉన్నాయి. ఎస్ ఏపోస్టులు 11. హిందీ 6, తెలుగు సోషల్ 3, ఇంగ్లీష్ 1, బయో సైన్స్ 1 పోస్టులు జొన్నగిరి, బొండిమడుగుల, రాంపల్లి, పెండేకల్, రామలింగాయపల్లి జడ్పీహెచ్ఎస్ లలో ఉన్నాయి.నెలసరి గౌరవ వేతనం ఎస్జీటీలకు ?10,000, ఎస్ఏలకు ?12,500. నియామకం 01.09.2026 నుండి 30.04.2027 వరకు 8 నెలలు తాత్కాలికం. రాత పరీక్ష లేదు. మెరిట్ ఆధారంగా ఎంపిక. అకడమిక్ 75%, ప్రొఫెషనల్ 25% వెయిటేజీ.టి ఈ టి,కు ప్రాధాన్యం.ఎస్ జి టి,కి డి ఈ ఐ ఈ డి , ఎస్ఏకి బీఈడీ అర్హత. స్థానికులకు ప్రాధాన్యం.దరఖాస్తులు 16.08.2026 నుండి 21.08.2026 వరకు ఎం ఈ ఓ కార్యాలయం తుగ్గలిలో ఆఫ్‌లైన్‌లో స్వీకరిస్తారు. అర్హులైన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేయాలని ఎంఈఓ లు కోరారు.

## ప్రతిభకు ప్రోత్సాహం.. కొవ్వాసు ముక్కయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో..

### విద్యార్థులకు రూ.18 వేల నగదు బహుమతులు....



)2026 ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచిన ముగ్గురు గిరిజన విద్యార్థులను శ్రీ కొవ్వాసు ముక్కయ్య (సూరయ్య) మెమోరియల్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందించారు. బూసరాజుపల్లి పాఠశాలలో 10వ తరగతి చదివిన ఉహలక్ష్మి 534 మార్కులతో ప్రథమ స్థానం, సాహిత్య 532 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా, దొరమామిడి పాఠశాలకు చెందిన సరియం అనిల్ కుమార్ 531 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.విద్యార్థుల కృషిని అభినందిస్తూ, వారి ఉన్నత విద్యకు ప్రోత్సాహంగా శ్రీ కొవ్వాసు ముక్కయ్య మెమోరియల్ తరఫున ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.15,000 నగదు బహుమతులు అందజేశారు. అలాగే జైనవారిగూడెం గ్రామానికి చెందిన తాటి హరిణి 500పై బడి మార్కులు సాధించినందుకు ప్రోత్సహిస్తూ రూ.3,000 నగదును అందించినట్లు తెలియపరిచారు. ఈ సందర్భంగా మెమోరియల్ ప్రతినిధులు కొవ్వాసు వెంకటలక్ష్మి, కొవ్వాసు రాము గార్లు కొవ్వాసు సూర్య ప్రకాష్ గారి మెసేజ్ ను చదివి వినిపించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం వారి కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ గుర్తింపు విద్యార్థులకు మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.విద్యార్థులు ఉన్నత విద్యలోనూ ఇదే పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగి, తమ కుటుంబాలకు, ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి, తమ గ్రామాల అభివృద్ధికి, పేద విద్యార్థుల విద్యకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.అలాగే విద్యార్థులందరూ మంచి అలవాట్లను అలవరచుకొని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉహలక్ష్మి, సాహిత్య, సరియం అనిల్ కుమార్‌లకు కొవ్వాసు ముక్కయ్య (తండ్రి సూరయ్య) మెమోరియల్ తరఫున హృదయపూర్వక అభినందనలు, ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

## వృద్ధాశ్రమలో ఘనంగా స్నేహితురాలు పుట్టినరోజు వేడుకలు

### నిర్వహించిన తోలేటి రఘుబాబు



పోలవరం ఆగస్టు 16()ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డా. తోలేటి రఘుబాబు స్నేహితురాలు రాజమండ్రి మూవీ మరియు ఆర్టిస్ట్ కావేరి పుట్టినరోజు వేడుకలు తోలేటి రఘుబాబు ఆధ్వర్యంలో పోలవరం మండలం స్థానిక గోదావరి నిలయం వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.కావేరి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో తోలేటి రఘుబాబు బర్త్ డే కేక్ ను కట్ చేసారు. అనంతరం వృద్ధులకు కేక్, స్వీట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో సీతారామ్ హాస్పిటల్ డా. ప్రసాద్,పోలవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ బండి విజయ భాస్కర్, హెల్త్ అసిస్టెంట్ బుర్ర చిన్నయ్య, ఉండ్రాజవరపు వెంకట రమణ మూర్తి, తదితరులు పాల్గొని రాజమండ్రి మూవీ మరియు ఆర్టిస్ట్ కావేరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మూవీస్ లో సీరియల్స్ లో తమ స్నేహితురాలు కావేరి ఎన్నో విజయాలను సాధించాలని, మరింత ఉన్నత ఆర్టిస్టుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ తోలేటి రఘుబాబు తమ స్నేహితురాలు కావేరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గురువు ఆశయాలతో ప్రజాసేవకు అంకితం జైతి. ప్రభాకర్ రావు

### ప్రజాసేవకు అంకితం

### రాజకీయంగా తనకు మార్గనిర్దేశం లోకుల గాంధీ



16:-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు.. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాచింతపల్లి: అల్లూరి సీతారామరాజు జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఉపాధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించడంపై కిన్నెర్ల గ్రామానికి చెందిన జైతి ప్రభాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ జిల్లా ఇంచార్జి పుట్టా గంగయ్య, జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.తన రాజకీయ గురువైన కీర్తిశేషులు స్వర్గీయ లోకుల గాంధీ గారి ప్రియ శిష్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న తాను, పార్టీ అప్పగించిన కొత్త బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని ప్రభాకర్ రావు తెలిపారు.గురువు ఆశయాలతో ప్రజాసేవకు అంకితంరాజకీయంగా తనకు మార్గనిర్దేశం చేసిన లోకుల గాంధీ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం పార్టీ వేదికగా తన వంతు కృషి చేస్తానన్నారు.పార్టీ సిద్ధాంతాలే మార్గదర్శకంబీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ప్రభాకర్ రావు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిఅల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, ఉపాధి వంటి అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపై ప్రజల తరఫున నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించిన జిల్లా ఇంచార్జి పుట్టా గంగయ్య, జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారికి జైతి ప్రభాకర్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందిస్తున్న సహకారంతో అల్లూరి జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# జొన్నగిరి హైస్కూల్ విద్యార్థులకు మాజీ పాఠశాల విద్య కమిటీ చైర్మన్ గుంత రఘు ప్రోత్సాహం




తుగ్గలి ఆగస్టు 16. )తుగ్గలి.జొన్నగిరి హైస్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ పాఠశాల విద్య కమిటీ చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకులు గుంత రఘు,నగదు బహుమతులు అందజేశారు.1వ బహుమతి: =. మమత 2500రూపాయలు2వ బహుమతినా.సాహితి 1500రూపాయలు 3వ బహుమతి +. అనిల్ 1000 రూపాయలువిద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతులను అందజేసిన గుంత రఘు, తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.చదువులో వెనుకబడకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అందుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# ఉప్పర్లపల్లి సహకార కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



తుగ్గలి, ఆగస్టు 1): తుగ్గలి మండలం జొన్నగిరిలోని ఉప్పర్లపల్లి సహకార సంఘం కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంఘం చైర్మన్ అప్ప వేణు అధ్యక్షతన, సీఈఓ గిడ్డయ్య నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలమే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని, వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశభక్తి, ఐక్యతను పెంపొందించుకుందామని అన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్లు భీమ చౌదరి, చిన్న పెద్దయ్య, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాజంగి రిజర్వాయర్ ఉన్నా.. వంతమామిడి పొలాలకు చుక్కనీరు కరువు

**పంట నష్టపరిహారం ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలి:**

**బోనంగి చిన్నయ్య పడాల్.**



తాజంగి రిజర్వాయర్ ఉన్నప్పటికీ వంతమామిడి, బాసిం, కొత్తూరు గ్రామాల చివరి ఆయకట్టు గిరిజన రైతులకు ఈ ఏడాది సాగునీరు అందక వరి పొలాలు ఎండిపోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం వంతమామిడి గ్రామంలో నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా



రైతులతో మాట్లాడిన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ.. తాజంగి రిజర్వాయర్ ఉన్నా చివరి ఆయకట్టు రైతులకు చుక్కనీరు అందక వరి నాట్లు వేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నామని, అక్కడి నుంచి కూడా ఆశించిన స్థాయిలో వర్షం కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.తాజంగి రిజర్వాయర్‌కు ప్రభుత్వం గతంలో లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికీ ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో మరమ్మతులకు నోచుకోకుండా నీటి వినియోగానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన విమర్శించారు. రిజర్వాయర్‌లో నీరు లేకపోవడం, మరోవైపు వర్షాలు కురవకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కొంతమంది రైతులు దూర ప్రాంతాల నుంచి మోటార్ల ద్వారా నీటిని పొలాలకు తరలించి వరి నాట్లు వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వాతావరణ పరిస్థితులు రైతులకు ఏమాత్రం సహకరించడం లేదన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి సమగ్ర సర్వే నిర్వహించాలని చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పంట నష్టపరిహారం తక్షణమే అందించాలని, తాజంగి రిజర్వాయర్ సమస్యలను పరిష్కరించి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మధుర జ్ఞాపకాలకు వీడ్కోలు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సరికొత్త శుభారంభం

నెల్లిమర్ల నియోజకవర్గం ఆగస్ట్ 1)విశాఖపట్నం విమానాశ్రయంతో నాకు ఎంతో మధురమైన,




భావోద్వేగభరితమైన అనుబంధం ఉంది. నా కెరీర్ మరియు భవిష్యత్తు కోసం తొలిసారిగా 1989లో అమెరికాకు వెళ్లేందుకు ఇదే విమానాశ్రయం నుంచి నా ప్రయాణాన్ని ప్రారంభించాను. అలాగే, నా ఆప్తులను చివరిసారిగా ఇక్కడి నుంచే పంపిస్తున్న ఈ తరుణంలో ఆ నాటి జ్ఞాపకాలు మళ్లీ కళ్లముందుకు వచ్చాయి.విశాఖపట్నం విమానాశ్రయంలో అనేక సందర్భాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికిన సందర్భాలు కూడా నాకు




ప్రత్యేకమైన జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి.ఇప్పుడు విశాఖపట్నం విమానాశ్రయంలో వాణిజ్య విమాన సేవలు ముగియడం కొంత బాధ కలిగిస్తున్నప్పటికీ, ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి సరికొత్త మైలురాయిగా భోగాపురం మండలంలో రూపుదిద్దుకున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం సేవలను ప్రారంభించనుండటం ఎంతో సంతోషకరమైన విషయం.గతంలో ఇదే విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికిన మధురమైన సందర్భాలను గుర్తుచేసుకుంటూ, భోగాపురం విమానాశ్రయ కార్యకలాపాలు ప్రారంభమవుతున్న ఈ శుభతరుణంలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది పలుకుతున్న ఈ బృహత్ ప్రాజెక్టును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను.అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక మరియు ఉపాధి రంగాల్లో మరింత అభివృద్ధిని తీసుకురావాలని, ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తుకు కొత్త అవకాశాలకు వేదికగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.లోకం మాధవి నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే

# విజయవంతమైన మెగా ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరం



కుప్పం,/ ఆగస్టు 16 సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఆదివారం ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల పరీక్షా శిబిరము నిర్వహించబడినది. ఈ శిబిరానికి దాదాపు 160 మంది కంటి రోగులను పరీక్షించి వీరిలో 49 మందికి కంటి ఆపరేషన్ గాను ఎంపిక చేయడం జరిగింది.. వీరికి సోమవారం బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించబడును అని సాయి మాత సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది శివప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# 2018 గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవతవకల పై సీబీఐ విచారణ చేయాలి

**ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త చైర్మన్, సభ్యులను నియమించాలి**

**మహంకాళి సుబ్బారావు ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షుడు**




నరసరావుపేట: ఆగస్టు-16( కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐవైయఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 19 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసనలలో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయల వద్ద నిరసనలు సంబంధించిన ఆదివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో వాల్ పోస్టర్స్ ను యువతతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరాలు అయిన కనీసం కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని వారు దయబట్టారు. ప్రభుత్వం యువతకు సబ్సిడీ రుణాలు ఇచ్చి పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతకు గత రెండేళ్లుగా సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా మోసం చేశారని వారున్నారు. విద్యార్థులకు నిర్వహించే పోటీ పరీక్షలు సంబంధించిన నీట్ పేపర్ లీకేజ్ కావడం వలన విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ నిర్వహించిన 2018 గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష, ఇంటర్వ్యూ ఫలితాలలో అవతవకలు జరిగాయని ఏపీ హైకోర్టు కు సిట్ రిపోర్ట్ ఇచ్చారు అని మెరిట్ అభ్యర్థులు కాకుండా అడ్డదారులో వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన ఏపీపీఎస్సీ చైర్మన్, సభ్యులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏపీపీఎస్సీని పక్షాన చేసి కొత్త చైర్మన్, సభ్యులను నియమించాలని, 2019 నుండి 2024 వరకు ఏపీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల పైన సిబిఐ చేత విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19 న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో యువత భాగ్యస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్యఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు,ఏఐవైయఫ్ నాయకులు రొడ్డా అంజిరెడ్డి,యు.రాజు,సూర్య, హేమంత్, చక్రి పాల్గొన్నారూ.

# టీవీఎస్ ఎక్సెల్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



కరీంనగర్ జిల్లా, ఆగస్టు 16 శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన జక్కని వెంకటస్వామి (55) టీవీఎస్ ఎక్సెల్‌పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. స్నేహితుడిని కలిసేందుకు తాడికల్‌లోని పెద్దమ్మ గుడి వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా, రాజీవ్ రహదారిపై నూతన బ్రిడ్జి సమీపంలో బండి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వెంకటస్వామి రోడ్డుపై పడిపోవడంతో తలకు, ముక్కుకు, పెదవులకు బలమైన గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు.ఈఎంటీ గూడూరి సతీష్‌రెడ్డి, పైలట్ ఎల్లా గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు.అనంతరం క్షతగాత్రుడిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులపై మోదీ ఫోటో పెట్టాల్సిందే

**కాంగ్రెస్ సర్కార్ అనవసర రాజకీయాలు చేస్తే మూల్యం చెల్లించుకోవాల్సిందే: బీజేపీ**



కరీంనగర్ జిల్లా ఆగస్టు 16:కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను తప్పనిసరిగా ముద్రించాలని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు డిమాండ్ చేశారు. శంకరపట్నంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పేదలకు అందిస్తున్న 5 కిలోల ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వమే ప్రధాన భాగాన్ని అందిస్తోందని తెలిపారు. కేంద్రం అందిస్తున్న సాయాన్ని పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వం తమదే అన్నట్లుగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. రేషన్, సంక్షేమ పథకాల విషయంలో రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు దండు కొమురయ్య, దొంగల రాములు,దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు రాజ్యాంగబద్ధ హక్కు కల్పించాలి - సిఐటియు




:కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రాష్ట్రంలో నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఈ పథకాలను కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా హక్కు కల్పించి అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్‌అన్నారు.ఆదివారం సిఐటియు మండల కమిటీ సమావేశం బత్తుల శ్రీను అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కళ్యాణ్ లక్ష్మి పథకం విషయంలో హైకోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఇప్పటికే నిలిచిపోవడం వలన పెట్టుకున్న దరఖాస్తులకు పేమెంట్ విడుదల కాక లబ్ధిదారులు అయిన ఆర్థికంగా వెనకబడిన పేద కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేద ప్రజలకు అమలు జరుగుతున్న ఈ పథకాలకు ఆర్థిక భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాజ్యాంగబద్ధ హక్కు కల్పించి కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు ఈ పథకాలకు డబ్బులు పెంచి తులం బంగారం ఇవ్వాలని, పేదలకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, మండల నాయకులు కవులూరి రామకృష్ణ, సత్యవతి, విక్రమ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జాబితాలోని 139 కులాల ప్రతినిధులు సర్పంచ్ అయ్యే రిజర్వేషన్లు కావాలి

## రాజ్యాంగ సవరణ లేకుండా 34 శాతం రిజర్వేషన్లు ఇస్తామనటం బూటకం



అమరావతి: ఆగస్టు-16 జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీ ఏర్పాటు చేయడం, మసిపూసి మారేడును నేరేడు చేయడమే. రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ ఎస్టీల జనాభా 23.41 శాతంగా ఉండటం వల్ల, బీసీలకు 26.59 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇచ్చే అవకాశం ఉంది. 26.59 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అవకాశం ఉంటే 34 శాతం ఇస్తామని చెప్పడం బీసీలను మోసగించడమే. రాజ్యాంగ సవరణ లేకుండా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారో కూటమి పెద్దలు సమాధానం చెప్పాలి. డెడికేషన్ కమిటీ ప్రజల సూచనల్ని పరిగణలోకి తీసుకోలేదు. ప్రభుత్వం కోరుకున్నట్టుగా నివేదిక ఇచ్చింది.గతంలో జరిగిన అన్ని పంచాయతీ ఎన్నికల్లోనూ రిజర్వేషన్ల అమలుకు మండలాన్ని యూనిట్ గా తీసుకున్నారు. ప్రస్తుతం రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీ కూడా రిజర్వేషన్ల అమలుకు మండలాన్నే యూనిట్ గా తీసుకోవాలని ప్రతిపాదించింది.2021 లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాలకు గాను 22 మండలాల్లో షెడ్యూల్డ్ తెగలకు ఒక్క పంచాయతీ కూడా రిజర్వు కాలేదు. బెస్తవారిపేట, కంభం, దొనకొండ, హనుమంతునిపాడు, ఇంకొల్లు, కొనకనమిట్ల, కొమరోలు, కొండపి, కొరిసపాడు, మార్కాపురం, మద్రిపూడి, ఒంగోలు, పెదచెర్లోపల్లి, పొదిలి, రాచర్ల, సంతనూతలపాడు, టంగుటూరు, తర్లుపాడులి తాళ్లూరు, వెలిగండ్ల, వలేటివారిపాలెం, యద్దనపూడి మండలాల్లో షెడ్యూల్డ్ తెగలకు సున్నా పంచాయతీలు వచ్చాయి. ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని 48 మండలాలకు గాను 7 మండలాల్లో బీసీలకు సున్నా (0) పంచాయతీలు వచ్చాయి. ఒక మండలంలో షెడ్యూలు తెగలకు సున్నా (0) పంచాయతీ వచ్చింది. దుత్తలూరు మండలంలో షెడ్యూల్ తెగల జనాభా 2.40 శాతంగా ఉండడంతో, ఈ మండలంలో షెడ్యూలు తెగలకు ఒక్క పంచాయతీ కూడా రాలేదు. గూడూరు, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు, నాయుడుపేట, పెళ్ళకూరు, దొరవారిసత్రం మండలాల్లో బీసీలకు ఒక్క పంచాయతీ కూడా రిజర్వు కాలేదు. 2021 లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఇలాంటి పరిస్థితి తలెత్తింది. రాజీవ్ రంజన్ మిశ్రా కమీషన్ రిజర్వేషన్ల అమలుకు మండలాన్నే యూనిట్ గా తీసుకోవాలని సిఫారసు చేయడం వల్ల, ఎస్సీ ఎస్టీ బీసీలకు 2021 లో జరిగిన నష్టమే 2026 లో కూడా పునరావృతం అవుతుందని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) భావిస్తున్నది.

**రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ కులాల జనాభా ఓ జిల్లాలో ఒక్కో తీరుగా ఉన్నది.**

1. శ్రీకాకుళం (9.46%), 2. విజయనగరం (10.57%), 3. విశాఖపట్నం (7.68%), 4. వైయస్సార్ కడప (16.16%), 5. అనంతపురం (14.29%) జిల్లాలో షెడ్యూల్డ్ కులాల జనాభా రాష్ట్ర జనాభా సగటు కంటే తక్కువగా ఉండటం వల్ల, ఈ జిల్లాల్లో షెడ్యూల్డ్ కులాలకు పంచాయతీలు తగ్గుతున్నాయి. తదనగుణంగా బీసీలకు ఈ 5 జిల్లాల్లో పంచాయతీలు పెరుగుతున్నాయి. 1. తూర్పుగోదావరి (18.34%), 2. పశ్చిమగోదావరి (29.62%), 3. కృష్ణ (19.28%), 4. గుంటూరు (19.59%), 5. ప్రకాశం (23.19%), 6. నెల్లూరు (22.49%), 7. కర్నూలు (18.21%), 8. చిత్తూరు (18.82%)జిల్లాల్లో షెడ్యూల్డ్ కులాల జనాభా రాష్ట్ర జనాభా సగటు కంటే ఎక్కువగా ఉండటం వల్ల, ఈ 8 జిల్లాలో షెడ్యూల్డ్ కులాలకు ఎక్కువ పంచాయతీలు వస్తున్నాయి. తదనుగుణంగా బీసీల కు పంచాయతీలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. కొన్ని మండలాల్లో సున్నా (0) పంచాయతీలు వస్తున్నాయి.ఇక షెడ్యూల్డ్ తెగల విషయానికి వస్తే, 1. విజయనగరం (10.05%), 2. విశాఖపట్నం (14.42%), 3. నెల్లూరు (9.65%) జిల్లాల్లో షెడ్యూల్డ్ తెగల జనాభా శాతం రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల జనాభా సగటు కంటే ఎక్కువగా ఉండటంవల్ల, ఈ 3 జిల్లాల్లో షెడ్యూల్డ్ తెగలకు ఎక్కువ పంచాయతీలు వస్తున్నాయి. మిగిలిన 10 జిల్లాల్లో (తూర్పుగోదావరి:4.14%, పశ్చిమగోదావరి: 2.77%, కృష్ణ: 2.83%, గుంటూరు: 5.96%, ప్రకాశం: 4.45%, కడప: 2.94%, కర్నూలు: 3.78%, అనంతపురం: 3.81%, చిత్తూరు: 5.53%) షెడ్యూల్డ్ కులాలకు పంచాయితీలు గణనీయంగా తగ్గిపోతున్నాయి.ఎస్సీ ఎస్టీల జనాభా శాతం ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా ఉండటం వల్ల, ఆ జిల్లాల్లోని మండలాల్లో రిజర్వేషన్ అమలులో సమ న్యాయం అమలు కావటం లేదు. రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీ ఈ అంశాన్ని పరిగణలో తీసుకోలేదు. మండలంలో పంచాయతీల సంఖ్య బేసి సంఖ్యగా ఉంటే, రౌండింగ్ బెనిఫిట్ ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇవ్వటం లేదు. జనరల్ పూల్ కు ఇస్తున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 48 మండలాలకు గాను 20 మండలాల్లో బేసి సంఖ్య పంచాయతీలు ఉన్నాయి. ఈ 20 మండలాల్లో రౌండింగ్ బెనిఫిట్ జనరల్ పూల్ కు ఇవ్వటం వల్ల బీసీలకు నష్టం జరిగింది. మిగిలిన అన్ని జిల్లాల్లోనూ ఇలాంటి పరిస్థితి కొనసాగుతున్నది. ఈ అంశాన్ని రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీ గుర్తించలేదు. మండలాన్ని యూనిట్గా తీసుకోవడం వల్ల, ఉత్తరాంధ్రలో ఎస్సీలకు పంచాయతీలు తగ్గుతున్నాయి. కోస్తా ఆంధ్రలో బీసీలకు ఎస్టీలకు పంచాయతీలు తగ్గుతున్నాయి. రాయలసీమలో ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు పంచాయతీలు తగ్గుతున్నాయి. ఈ అంశాన్ని కూడా రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీ పరిగణలోకి తీసుకోలేదు. అలాగే 2011 సెన్సెస్ లో గుర్తించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభాను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జనాభాను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల జనాభాను రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీ పరిగణలోకి తీసుకొని, రిజర్వేషన్ శాతాన్ని లెక్కించినందువల్ల, షెడ్యూల్డ్ కులాలకు 0.5 నుండి 1 శాతం రిజర్వేషన్ కోల్పోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్ల అమలుకు రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవడం వల్ల రాష్ట్ర సగటు 16.41 శాతంగా ఉన్న షెడ్యూల్డ్ కులాలకు ప్రతి 10 పంచాయతీలలో 2 పంచాయతీలు రిజర్వ్ అవుతాయి. రాష్ట్ర సగటు 7 శాతంగా ఉన్న షెడ్యూల్డ్ తెగలకు ప్రతి 10 పంచాయతీలలో 1 పంచాయితీ రిజర్వ్ అవుతుంది. అలాగే బీసీలకు ప్రతి 10 పంచాయతీలలో 2 పంచాయతీలు రిజర్వ్ అవుతాయి. ఈ రకమైన విధానం వల్ల ప్రాంతీయ అసమానతలు తొలగుతాయి, ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లలో సమన్యాయం పాటించినట్టు అవుతుంది.రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించినప్పుడు, రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల ప్రజల్లో అత్యంత వెనుకబడిన కులాల ప్రజలు, అత్యంత వెనుకబడిన కులాల ప్రజలు కూడా పంచాయితీ సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నికయ్యే రిజర్వేషన్ విధానాన్ని తీసుకురావాలని, గౌరవ వేతనంతో విధులు నిర్వహించే అంగనవాడి ఆయా, అంగనవాడి టీచర్ పోస్టుల భర్తీకి రోస్టర్ కేటాయించినట్టుగానే, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ పదవులకు కూడా క్యాస్ట్ రోస్టర్ పాయింట్ ఇవ్వాలని రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలు రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేషన్ కమిటీని కోరారు. అయితే రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ అత్యంత వెనుకబడిన బీసీ కులాల ప్రజలు పంచాయతీ సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎంపికయ్యే రిజర్వేషన్ విధానాన్ని సిఫారసు చేయలేదు.1. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) డిమాండ్ చేస్తున్నది.2. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల జాబితాలోని ఉన్న 139 కులాల ప్రతినిధులకు సర్పంచ్ అవకాశం వచ్చేలా క్యాస్ట్ సీరియల్ నెంబర్ను రోస్టర్ పాయింట్ గా తీసుకొని రిజర్వేషన్ అమలు చేయాలని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) డిమాండ్ చేస్తున్నది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# వరంగల్ గడ్డకు గొప్ప చరిత్ర, పోరాట స్ఫూర్తి ప్రజా చైతన్యానికి ప్రతీక: సీఎం రేవంత్‌రెడ్డి

నిరుపేదల సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తోంది.

అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు16(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ గడ్డకు గొప్ప చరిత్ర, పోరాట స్ఫూర్తి, ప్రజా చైతన్యం ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన మహనీయులు, తమ జీవితాలను సర్వం త్యాగం చేసిన ఎందరో ఉద్యమకారులు ఈ ప్రాంతం నుంచి వచ్చారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే, పోరాడే చైతన్యం వరంగల్ ప్రజల సొంతమని అన్నారు.హనుమకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి బాట విజయోత్సవ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకుముందు ముఖ్యమంత్రి దాదాపు రూ.484 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.పరకాలలో నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి బాట సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కాకతీయుల ఘన చరిత్రకు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి, ప్రజా పోరాటాలకు వరంగల్ ప్రాంతం నిదర్శనంగా నిలిచిందన్నారు.వరంగల్ గడ్డ చైతన్యానికి ప్రతీకకాకతీయుల పాలన, వారి నిర్మాణాలు, చారిత్రక వారసత్వం వరంగల్ ప్రాంత గొప్పతనానికి ప్రతీకలని అవకాశాలు కల్పిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలునిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం అన్నారు. వివిధ శాఖల్లో ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేశామని, మిగిలిన ఖాళీలను కూడా దశలవారీగా భర్తీ చేస్తామని తెలిపారు.యువత ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పోటీ పరీక్షలకు సమర్థంగా సిద్ధం కావాలని సూచించారు. యువత ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని భరోసా ఇచ్చారు.సామాజిక న్యాయమే ప్రజాపాలన లక్ష్యంఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమన్నారు.కుటుంబ ప్రయోజనాలకు కాకుండా సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ఫలాలను సమానంగా అందుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యంవరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.వరంగల్ ప్రాంతంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమ్మక్క--సారలమ్మ దేవతల చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ప్రాంతాల అభివృద్ధికి కూడా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ ముందుకుప్రజాపాలనలో ఒక్కో సమస్యను గుర్తిస్తూ, ఒక్కో సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి




సీఎం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, దాశరథి వంటి మహనీయులు ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు.ప్రజల నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవకులుగా పనిచేయాలని, ప్రజలపై ఆధిపత్యం చెలాయించే భావన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సీఎం స్పష్టం చేశారు. ప్రజల చైతన్యమే ప్రజాస్వామ్యానికి బలమని అన్నారు.భారీగా అప్పుల భారం ఉన్నా సంక్షేమానికి పెద్దపీటగత ప్రభుత్వం రాష్ట్రంపై భారీగా అప్పుల భారాన్ని మిగిల్చినప్పటికీ, ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకెళ్తోందని ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను క్రమబద్ధీకరిస్తూనే రైతులు, మహిళలు, నిరుపేదలు, యువత, అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.నిరుపేదల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయంఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని సీఎం అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తున్నామని తెలిపారు.పేదల జీవితాల్లో ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యంరైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన అంశమని సీఎం అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్లు, వరి పంటకు బోనస్ వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.వ్యవసాయాన్ని దండగ నుంచి పండుగగా మార్చి రైతును రాజుగా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.లిమహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలులిమహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు ప్రజాప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెంచేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.మహిళలు స్వయంగా వ్యాపారాలు నిర్వహించేందుకు పెట్రోల్ బంకులు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళల చేతుల్లో ఆర్థిక వనరులు ఉంటే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు పిల్లల విద్య, వైద్యం, గృహ అవసరాల్లో వారు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలరని అన్నారు.రాష్ట్రంలోని 8 వేల గ్రామాల్లో ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజల సహకారం, ఆశీర్వాదంతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని సీఎం పేర్కొన్నారు. రైతు, మహిళ, యువత, నిరుపేదలు, అన్ని వర్గాల సంక్షేమం--అభివృద్ధే ప్రజాప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. పరకాలలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి బాట విజయోత్సవ సభలో మంత్రి ప్రసంగించారు.ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను వేగంగా చేపడుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని ఎక్కడా విస్మరించకుండా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం ప్రభుత్వ అభివృద్ధి సంకల్పానికి నిదర్శనమన్నారు.దశాబ్దాలుగా వరంగల్ ప్రజలు కోరుకుంటున్న మామునూరు విమానాశ్రయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో సాకారం చేస్తున్నామని మంత్రి తెలిపారు. భూసేకరణ కోసం రూ.300 కోట్లకు పైగా ఖర్చు చేసి చర్యలు చేపట్టామని, రాబోయే రెండేళ్లలో మామునూరు విమానాశ్రయాన్ని పూర్తి చేసి విమాన సర్వీసులు ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.వరంగల్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.5,700 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నామని మంత్రి చెప్పారు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగానికి కీలకమైన దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సుమారు రూ.6,000 కోట్లకు పైగా వ్యయంతో కొనసాగుతున్న దేవాదుల ప్రాజెక్టును ప్రజా ప్రభుత్వ హయాంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో భారీగా అప్పులు చేసినప్పటికీ పేదల కోసం తగిన సంఖ్యలో ఇళ్లు నిర్మించలేదని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌తో కలిపి రెండు విడతల్లో 8 లక్షల ఇళ్లు మంజూరు చేసి, ఇప్పటికే 2 లక్షలకు పైగా ఇళ్లను పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన ఇళ్లను కూడా వేగంగా పూర్తి చేసి పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడతామని చెప్పారు.తెలంగాణ ఉద్యమానికి వరంగల్ గడ్డ ప్రధాన కేంద్రంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేశామని, ఆ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేస్తున్న కృషికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధుల అభ్యర్థనలకు సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని మంత్రి తెలిపారు.వరంగల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. పరకాలలో నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి బాట విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు.ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సమర్థవంతంగా అందించేందుకు 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సమగ్ర సామాజిక, కుల సర్వే ద్వారా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి, సామాజిక న్యాయం దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 43 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు తదితర వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గత రెండున్నరేళ్లలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు సన్నబియ్యం, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్థిక సవాళ్లు, గత ప్రభుత్వాల అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, మిగిలిన హామీలను కూడా నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వరంగల్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోందని అన్నారు. పరకాల నియోజకవర్గంలో దాదాపు రూ.400 కోట్లతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులకు ఆమె హృదయపూర్వక స్వాగతం పలికారు.గత పదేళ్లుగా వరంగల్ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైన పరిస్థితుల్లో, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి తో సంప్రదింపులు జరిపి వరంగల్‌కు అవసరమైన కీలక ప్రాజెక్టులను సాధించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.మామునూరు విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులు ఇందుకు నిదర్శనమన్నారు. వరంగల్‌ను అభివృద్ధి పరంగా రాష్ట్రంలో కీలక నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు రూ.6,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.విద్య, వైద్యం, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు వంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదేనన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ, సంక్షేమం--అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేదలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులు, పేదలు, మహిళలు, యువత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజలందరూ అండగా నిలిచి ఆశీర్వదించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల ప్రాంతానికి గొప్ప చరిత్ర, పోరాట స్ఫూర్తి ఉందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో భూమికి ,భుక్తికి పరకాల ప్రాంత ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.1947 సెప్టెంబర్ 2న స్వాతంత్ర్య ఉద్యమకారులపై జరిపిన దాడిలో 25 మంది స్వాతంత్ర్య సమరయోధులు అమరులయ్యారని, వారి త్యాగాలను పరకాల ప్రజలు ఎన్నటికీ మరువలేరని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రకు ప్రతీకగా నిలిచేలా మాజీ గవర్నర్, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జయన్మనేని విజయసంఘరావు ప్రత్యేక కృషితో, ఆయన సతీమణి జయన్మనేని చంద్రమ్మ పేరుతో 2003లో అమరధామం నిర్మించారని గుర్తు చేశారు.పరకాల అమరధామాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటక ప్యాకేజీలో భాగంగా చేర్చి ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అమరుల త్యాగాలు, పరకాల చారిత్రక పోరాటాలను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా అమరధామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.పరకాల గతంలో తాలూకా కేంద్రంగా ఉన్నప్పటికీ, కాలక్రమంలో పరిపాలనా హోదాల్లో వచ్చిన మార్పుల కారణంగా ప్రాంత అభివృద్ధిపై ప్రభావం పడిందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. పరకాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రతిసారీ సానుకూలంగా స్పందిస్తున్నారని, ఈరోజు ప్రకటించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలే అందుకు నిదర్శనమన్నారు.పరకాల ప్రాంతానికి సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యా, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.పరకాలలో 100 పడకల ఆసుపత్రికి గతంలో శంకుస్థాపన జరిగినప్పటికీ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రూ.11.60 కోట్లు విడుదల చేయడంతో పనులు తిరిగి ప్రారంభమయ్యాయని తెలిపారు.నేడు అదే 100 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం పరకాల ప్రజలకు గర్వకారణమని అన్నారు.మహిళల ఆర్థిక సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యానికి అనుగుణంగా పరకాల నియోజకవర్గంలో హింద్రా డెయిరీ ఏర్పాటు ఆలోచనను 2024 డిసెంబర్ నుంచే ముందుకు తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా హింద్రా డెయిరీకి శంకుస్థాపన జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రస్తుతం సుమారు 2,000 మంది సభ్యులతో ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో విస్తరించి 40,000 కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేలా కృషి చేస్తానని తెలిపారు. పరకాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని, ముఖ్యమంత్రి నిర్దేశించిన మహిళా ఆర్థిక సాధికారత లక్ష్యాన్ని పరకాల నియోజకవర్గంలో విజయవంతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు.పరకాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పది కోట్ల రూపాయల చెక్కును పరకాల ఇందిరా మహిళా డెయిరీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ భద్రకాళి అమ్మవారి ఆలయం, కాకతీయ కళాతోరణం ప్రతిరూపాలతో కూడిన ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర సాంఘిక, గిరిజన, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, యశస్విని రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, డాక్టర్ మురళి నాయక్,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా, రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ కురపాటి వెంకయనారాయన, పరకాల ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, కళాశాల, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద,మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవోలు డిఎస్

వెంకన్న, వెంకటేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో ప్రజావాణి.....



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ

మండల ప్రజలు తమ సమస్యలు, దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి

**ఖమ్మం, ఆగస్టు-16: లోకల్ గైడ్:గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు సమర్పించే ప్రజల సౌకర్యార్థం ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించే ఉద్దేశ్యంతో నేటి నుండి (ఆగస్టు 17వ తేదీ నుంచి) ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణితో పాటు, ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం**

**1 గంట వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాల ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను మండల స్థాయిలోని ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలు, దరఖాస్తుల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే ప్రజావాణి ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.**

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\